www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక...
దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 15   సంచిక : 03   మంగళవారం, సెప్టెంబర్ 23, 2025 , పేజీలు - 12   వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# వీధి వ్యాపారుల కోసం
# ప్రత్యేక వెండింగ్ జోన్స్

● వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం ● చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు

అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ రెడ్డి సూచన



**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్‌ను ఏర్పాటు- చేయాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు. మల్టీ స్టోరేజ్ బిల్డింగ్స్, ఫైర్ సేఫ్టీ అంశాలపై పలు సూచనలు చేశారు ముఖ్యమంత్రి. వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం, కొత్తగా పునరుద్ధరిస్తున్న చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు- అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ ఏరియా అభివృద్ధిపై సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రతిపాదనలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి అధికారులు తీసుకువచ్చారు . ఐదు ప్రధాన అంశాల ప్రాతిపదికన అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు- సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. కోర్ అర్బన్ రీజియన్‌లో వీధుల మిగతా2లో...

# దేశవ్యాప్తంగా జీఎస్టీ
# సేవింగ్ ఫెస్టివల్

**- దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ లేఖ..!**




# పేదల ఇళ్లపై
# బుల్డోజర్లు

**కాంగ్రెస్‌ను నమ్మినందుకు నిండా మునిగారు**

**బిఆర్ఎస్ అధ్యక్షుడు కెటిఆర్**



**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** కాంగ్రెస్ పేదల ఇళ్లను కూల్చివేస్తోందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. పేదలు కట్టుకున్న గూళ్లను కూల్చేస్తే వారు ఎక్కడికి పోతారని ప్రశ్నించారు. తాజా కూల్చివేతలపై ఆయన మండిపడ్డారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సెలవు రోజుల్లో కూల్చివేతలు వద్దని హైకోర్టు స్పష్టంగా చెప్పిందన్నారు. కానీ ఆదివారం సెలవురోజునే గాజులరామారంలో పేదల ఇళ్లు కూల్చారని మిగతా2లో...



**నేడు మేడారం సందర్శనకు**
# సిఎం రాక


**- ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి సీతక్క**

**ములుగు,సెప్టెంబర్22:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం మేడారం సందర్శించనున్నారు. సిఎం పర్యటన నేపథ్యంలో పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క మేడారంలో అభివృద్ధి పనులను పరిశీలించారు. తాడ్వాయి మండలంలోని మేడారం సమ్మక్క సారలమ్మ తల్లులను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పి షబరిష్ లతో కలిసి దర్శించు కున్నారు. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమ్మక్క సారలమ్మ దేవాలయాన్ని సందర్శించనున్న మిగతా2లో...

# ప్రభుత్వ పాఠశాలల
# అభివృద్ధికి కృషి

**స్కూళ్లలో నో అడ్మిషన్ బోర్డులు రావాలి**

**శాసనసభలో మంత్రి లోకేశ్ వెల్లడి**




**అమరావతి, సెప్టెంబర్ 22:** ప్రభుత్వ పాఠశాలలకు ఆదరణ పెరగాలని, ప్రజలు తమ పిల్లలను ప్రభు÷-తవ బడుల్లోనే చేర్చాలని కోరుకుంటున్నట్లు మంత్రి నారా లోకేశ్ అన్నారు. అన్ని ప్రభుత్వ బడుల్లో సీట్లు నిండి 'నో అడ్మిషన్' బోర్డులు పెట్టాలనేదే నా లక్ష్యం అని మంత్రి లోకేష్ అన్నారు. ప్రాథమిక పాఠశాలలను ప్రాథమికోన్నత పాఠశాలల్లో విలీనం అంశంపై సోమవారం శాసనసభలో ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. 'మన బడి-మన భవిష్యత్తు' కార్యక్రమం కింద మిగతా2లో...




**విజయవాడ ఉత్సవ్‌కు**
# తొలగిన అడ్డంకి

**దేవాలయ భూముల వినియోగంపై పిటిషన్ డిస్మిస్**

# హైదరాబాద్‌లో కుండపోత వాన..




# సింగరేణి కార్మికులకు
# దసరా బొనాంజా

**34శాతం బోనస్ ప్రకటించిన ప్రభుత్వం**

**ఒక్కో కార్మికుడికి రూ.1,95,610 చెల్లింపు**



**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** దసరా సందర్భంగా సింగరేణి కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. ముందుగానే బోనస్ ప్రకటించింది. లాభాల్లో 34 శాతం కార్మికులకు పంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ-సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఒక్కో కార్మికుడికి బోనస్‌గా రూ. 1,95,610 ఇవ్వనున్నట్లు- తెలిపారు. హైదరాబాద్‌లో పలువురు మంత్రులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ మేరకు వెల్లడించారు. కాంట్రాక్ట్ కార్మికులకూ బోనస్ చెల్లిస్తామని భట్టి తెలిపారు. కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ ఇవ్వడం దేశ చరిత్రలోనే తొలిసారని చెప్పారు. సింగరేణి సంస్థలోని 41వేల మంది శాశ్వత ఉద్యోగులకు మొత్తంగా రూ. 819 కోట్లు- బోనస్‌గా పంపిణీ చేస్తాం. 30వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకూ రూ. 5,500 చొప్పున అందజేస్తాం. కోల్ ఇండియా నుంచి వచ్చే బోనస్‌ను దీపావళికి పంపిణీ చేస్తాం. భవిష్యత్‌లోనూ

మిగతా2లో...

# జీఎస్టీ సంస్కరణలతో
# అనూహ్య పరిణామం

**అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరణ**

**భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు**



**భువనగిరి,సెప్టెంబర్ 22:** జీఎస్టీలో తీసుకువచ్చిన సంస్కరణలతో ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించబోతోందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. మోడీ సాహసోపేత నిర్ణయానికి ఇది నిదర్శనమన్నారు. దీంతో పేదలకు గణనీయంగా భారం తగ్గగలదని అన్నారు. జీఎస్టీ సంస్కరణలను అమలు చేసినందుకు కృతజ్ఞతగా భువనగిరి పట్టణంలోని వర్తకులు స్థానిక గంజి మార్కెట్ యార్డులో ప్రధాని మోదీకి కృతజ్ఞతగా ఏర్పాటు- చేసిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆర్థిక సంస్కరణలు చేపట్టిన ఏ దేశంలోనూ ఆ ప్రభుత్వం రెండోసారి అధికారంలో మిగతా2లో...



# ఓటుకు నోటు కేసులో
# ముగిసిన విచారణ

**- తీర్పును రిజర్వ్ చేసిన సుప్రీం కోర్టు**

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22:** ఓటుకు నోటు కేసు కేసుపై సుప్రీంకోర్టు సోమవారం విచార జరిపి, తీర్పును రిజర్వు చేసింది. రాజకీయ వర్గాల్లో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసులో నాలుగో నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై నమోదైన ఎఫ్ఐఆర్ ను కొట్టివేస్తూ కొన్ని రోజుల క్రితం హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిన విషయం విదితమే. దీనిని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఎఫ్ఐఆర్‌లో, ఛార్జిషీట్ లో నాలుగో నిందితునిగా ఉన్న జెరూ సలెం మత్తయ్యపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని రాష్ట్ర ప్రభుత్వ తరపు న్యాయవాది మేనకా గురుస్వామి కోర్టుకు వెల్లడించారు. కేసు మిగతా2లో...

# ఎన్‌కౌంటర్‌లో మరో ఇద్దరు అగ్రనేతల హతం



# జిఎస్టీ సంస్కరణలతో అనూహ్య పరిణామం

(మొదటి పేజీ తరువాయి)

లేదని, ప్రజా ఆమోదయోగ్యంగా జీఎస్టీని అమలు చేసిన మోదీ రెండోసారి అధికారంలోకి వచ్చిన విషయాన్ని రామచందర్‌రావు గుర్తు చేశారు. పన్నులు తగ్గించడం ద్వారా ఉత్పత్తులు పెరగడంతోపాటు– సామాన్య ప్రజలకు భారం తగ్గుతుందని తద్వారా కొనుగోలు శక్తి పెరిగి ఎక్కువ స్థాయిలో పన్నులు వసూలు అవుతాయని ఆయన అన్నారు. ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తాము కొనుగోలు చేసిన వస్తువులకు రసీదు తీసుకోవాలని అప్పుడే బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించిన వారమవుతామన్నారు. స్వదేశీ వస్తువులను వినియోగించి దేశ ఆర్థిక వ్యవస్థను మెరుగుపరిచేందుకు కృషి చేయాలన్నారు. భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి చంద మహేందర్ గుప్తా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, కాసం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్, స్థానిక వ్యాపారులు పాల్గొన్నారు. ఇదిలావుంటే అనారోగ్యంతో బాధపడుతూ 'మరణ వాంగ్మూలం' పేరుతో బహిరంగ లేఖ రాసిన మాజీ డీఎస్పీ దొనకొండ నళినిని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు సోమవారం సాయంత్రం పరామర్శించారు. భువనగిరిలోని ఆమె నివాసానికి వెళ్లారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పార్టీ రాష్ట్ర నాయకులు వేముల అశోక్, డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, డాక్టర్ బూర నరసయ్య గౌడ్, పీఎస్

# వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్

(మొదటి పేజీ తరువాయి)

ఆధునీకరణ, సుందరీకరణ చేపట్టాలని మార్గనిర్దేశర చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు– చేయాలని సూచించారు ముఖ్యమంత్రి. విద్యుత్ సబ్ స్టేషన్ల అప్ గ్రేడేషన్‌తో పాటు–, విచ్చలవిడిగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్లను స్ట్రీమ్ లైన్ చేసి రీ–లొకేట్ చేయాలని దిశానిర్దేశర చేశారు సీఎం. మంచినీటి, మురుగునీటి వ్యవస్థపై నిర్వహణ వేర్వేరుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతుల విషయంలో వివిధ విభాగాల మధ్య సమన్వయం ఉండేలా చూసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# పేదల ఇళ్లపై బుల్డోజర్లు

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. కాంగ్రెస్‌కు ఓటు– వేస్తే.. బుల్డోజర్ రాజ్యానికి లైసెన్స్ ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. హైడ్రా బుల్డోజర్ పేదల ఇళ్లపైకే వెళ్తుందని.. పెద్దల ఇళ్లకు వెళ్లదన్నారు. భారత రాష్ట్ర సమితి కార్యకర్త సర్దార్ ఇంటిని ప్రభుత్వం కూల్చివేసింది. ఆయనకు మళ్లీ ఇల్లు నిర్మించి ఇచ్చే బాధ్యత నాది. నిన్న మోదీ హెచ్1 బీ వీసా గురించి మాట్లాడతారని ఆశించాం. దాని గురించి మాట్లాడకుండా జీఎస్టీ పండగ అని చెప్పారు. నిన్నటి వరకు రక్తం తాగి.. ఇప్పుడు పండగ చేసుకో అంటు–న్నారు. జీఎస్టీ పేరు మీద 8 ఏళ్ల పాటు– ప్రజల నుంచి ఎంతో భారం వేశారు. మోదీ గతంలో చెప్పినట్లు– ప్రజలందరికీ రూ.15 లక్షలు ఇస్తే పండగ చేసుకుంటామని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు మరో ముగ్గురు సభ్యులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు కొత్తగా మరో ముగ్గురు సభ్యులు నియమితులయ్యారు. సి.చంద్రకాంత్ రెడ్డి, ఐపీఎస్ అధికారి విశ్వప్రసాద్, ప్రొఫెసర్ ఎల్.బి లక్ష్మీకాంత్ రాథోడ్‌లను టీజీపీఎస్సీ నూతన సభ్యులుగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వీరి నియామకానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపినట్లు– సీఎస్ రామకృష్ణారావు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ముగ్గురు సభ్యులు ఆరేళ్ల పాటు– ఈ పదవిలో కొనసాగుతారని తెలిపారు.

# హైదరాబాద్‌లో కుండపోత వాన..

● వాహనదారులకు ఇబ్బందులు..!

**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తున్నది. ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం పడుతున్నది. ఎల్బీనగర్, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఫిల్మ్‌నగర్, పంజాగుట్ట, ఖైరతాబాద్, ఎస్‌ఆర్‌నగర్, అమీర్‌పేట, ఎర్రగడ్డ, బోరబండ, సనత్‌నగర్, యూసఫ్‌గూడ ప్రాంతాల్లో భారీ వర్షం కురుస్తున్నది. బీఎన్‌రెడ్డినగర్, నానక్‌రామ్‌గూడతో పాటు పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. భారీగా కురిసిన వర్షాలతో వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులుపడ్డారు. రోడ్లపై భారీగా భారీగా నిలువడంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. పలుచోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది.అయితే, ఖైరతాబాద్, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి, ఓయూ, ఎల్‌బీనగర్‌తో పాటు సహా ఉత్తర, పశ్చిమ, సెంట్రల్ హైదరాబాద్ పరిధిలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌తో పాటు జనగాం, కరీంనగర్, కామారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, రంగారెడ్డి, సంగారెడ్డి, యాదాద్రి జిల్లాల్లో రాబోయే రెండుగంటల్లో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ తెలిపింది. గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఉపరితల గాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. మరికొన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

# సింగరేణి ఓ ఉద్యోగాల గని

● మీడియా సమావేశంలో భట్టి



**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** సింగరేణి సంస్థ బొగ్గు గని మాత్రమే కాదని, అది ఒక ఉద్యోగ గని అని డిప్యూటీ సిఎం భట్టివిక్రమార్క తెలిపారు. సింగరేణి సంస్థ రాష్ట్రప్రభుత్వానికి ఆత్మవంటిదని అన్నారు. సింగరేణి కార్మికులకు బోనస్ ప్రకటించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సింగరేణి సంస్థను జాగ్రత్తగా నడుపుతున్న కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్న సింగరేణి యాజమాన్యానికి అభినందనలు తెలియజేశారు. సింగరేణి సంస్థలో అన్ని రకాల ఉద్యోగులు కలిసి 71 వేల మంది ఉన్నారని, రాష్ట్రప్రభుత్వం, సింగరేణి సంస్థ కలిసి గొప్ప నిర్ణయం తీసుకున్నాయని అన్నారు. సింగరేణి లాభాల్లో కొంత మొత్తాన్ని ఉద్యోగులకు పంపిణీ చేయాలని నిర్ణయించామని, గత పదేళ్లుగా సింగరేణి సంస్థ కొత్త బ్లాక్ లకు వేలంలో పాల్గొనలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి లాభాల్లో 34 శాతాన్ని కార్మికులకు పంచాలని నిర్ణయం తీసుకున్నామని, ఒక్కో కార్మికుడికి బోనస్ రూ. 1,95,610 పంపిణీ జరుగుతుందని అన్నారు. మొత్తంగా రూ. 819 కోట్లను సింగరేణి కార్మికులకు పంపిణీ చేస్తామని, సింగరేణి సంస్థ మొత్తంగా రూ.6,394 కోట్లు– ఆర్జించిందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

# ఓటుకు నోటు కేసులో ముగిసిన విచారణ

(మొదటి పేజీ తరువాయి)

ప్రాథమిక దశలోనే నిందితునిపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేసిందని చెప్పారు. కేసులో కీలక నిందితునిగా ఉన్న జెరూసలెం మత్తయ్యపై ఎఫ్ఐఆర్ కొట్టి వేయటం మొత్తం దర్యాప్తుపై ప్రభావం చూపుతుందన్నారు. కోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేసి దర్యాప్తు కొనసాగించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. కాగా, జెరూసలెం మత్తయ్య తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ హైకోర్టు అన్ని అంశాలను పరిశీలించిన తరువాతే ఉత్తర్వులు ఇచ్చిందని వెల్లడించారు. ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్.గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం దీనిపై తీర్పును రిజర్వ్ చేసింది. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేసులో సిఎం ఉన్నా నిందితునిపై నమోదైన ఎఫ్ఐఆర్ కొట్టి వేయటాన్ని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేయటం అభినందనీయ మన్నారు

# మనవాళలకు ఆటంకంగా మారిన అమెరికా విధానాలు

● కేంద్రం రిమ్మకె నీరెత్తినట్లుగా ఉంది: పొన్నం

**సిద్దిపేట, సెప్టెంబర్ 22:** హుస్నాబాద్ శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో కుటు–ంబ సమేతంగా అమ్మవారిని మంత్రి పొన్నం ప్రభాకర్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు కట్ట సుందరీకరణ, సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమెరికాతో దౌత్య సంబంధాల్లో కేంద్ర ప్రభుత్వం విఫలమైంది అని ఆరోపించారు. ప్రస్తుత పరిస్థితుల్లో అమెరికా దేశానికి సంబంధించిన నియమ నిబంధనలు మనవాళ్లు చదువుకోవడానికి ఉద్యోగాలు చేయడానికి ఆటంకంగా ఉన్నాయని పేర్కొన్నారు. ఇక, మన దేశానికి సంబంధించి 100 మంది సీఈఓలు ఇతర దేశాల్లో ఉన్నారు అని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## ఆక్రమనల తొలగింపులో

# వెనక్కి తగ్గం

**ఆక్రమణల నుంచి మొత్తం 923 ఎకరాల రక్షణ**

**హైడ్రాకమిషనర్ రంగనాథ్ వెల్లడి**

**హైదరాబాద్, సెప్టెంబర్ 22:** ఆక్రమణలను తొలగించడంలో వెనక్కి తగ్గేది లేదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ మరోమారు స్పష్టం చేశారు. ఇప్పటివరకు మొత్తం 923 ఎకరాలను ఆక్రమణల నుంచి రక్షించామని హైడ్రా (ఐ÷ూసశ) కమిషనర్ రంగనాథ్ తెలిపారు. హైదరాబాద్‌లో ఏర్పాటు– చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు రూ.50 వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూములు రక్షించినట్లు– తెలిపారు. హైదరాబాద్ నగరంలో దాదాపు 60 చెరువులు కనుమరుగయ్యాయని చెప్పారు. ఆరు చెరువులకు పూర్తిగా పునరుజ్జీవం కల్పించినట్లు– వివరించారు. గాజుల రామారంలో కొందరు రౌడీషీటర్లు ప్రభుత్వ భూమిని ఆక్రమిం చారు. ఆదివారం అక్కడి ప్రభుత్వ భూమిలోని ఆక్రమణలనే తొలగించాం. ఇందులో నకిలీ పట్టాలు తీసుకుని నిర్మాణాలు చేపట్టారు. ప్రభుత్వ భూమిలోని 260 నిర్మాణాలను తొలగించాం. ప్రస్తుతం 51 డీఆర్ఎఫ్ బృందాలు ఉన్నాయి. త్వరలోనే 72కు పెంచుతాం. నగరంలో 150 మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీ–మ్స్ ఉన్నాయి. నాలాల వద్ద ఆక్రమణలు గుర్తించి తొలగిస్తున్నాం. వాటిలో పూడిక తొలగింపును ముమ్మరం చేశాం. వర్షం నీరు చెరువుల్లోకి వెళ్లే పరిస్థితి, నీరు నిల్వ చేసే పరిస్థితి లేదు. కాంక్రీ–టైజేషన్ వల్ల వర్షపు నీరు భూమిలోకి ఇంకడం లేదు.

# దేశవ్యాప్తంగా జీఎస్టీ సేవింగ్ ఫెస్టివల్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22:** జీఎస్టీ సేవింగ్ ఫెస్టివల్‌పై ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు బహిరంగ లేఖ రాశారు. జీఎస్టీ సంస్కరణలు ప్రస్తుతం వాటి ప్రభావాన్ని చూపిస్తున్నాయని.. దేశవ్యాప్తంగా 'జీఎస్టీ సేవింగ్ ఫెస్టివల్' ప్రారంభమైందని ప్రధానమంత్రి లేఖలో పేర్కొన్నారు. ఈ సంస్కరణలు ప్రజల పొదుపును పెంచుతాయని.. సమాజంలోని ప్రతి విభాగానికి ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తాయని తెలిపారు. జీఎస్టీ సంస్కరణలు వృద్ధి, పెట్టుబడులను పెంచుతాయని.. ప్రతి రాష్ట్రం, పురోగతిని వేగవంతం చేస్తాయన్నారు.జీఎస్టీ సంస్కరణలు వ్యవస్థను సరళీకృతం చేశాయని, పన్ను రేట్లను తగ్గించాయని.. పొదుపుకు దారితీస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. స్వావలంబన భారతదేశం లక్ష్యం వైపు పురోగతిని నొక్కి చెప్పారు. జీఎస్టీ సంస్కరణలు స్థానిక తయారీని బలోపేతం చేస్తాయని తెలిపారు. దుకాణదారులు 'మేడ్ ఇన్ ఇండియా' ఉత్పత్తులను విక్రయించాలని.. 'మీరు ఏది కొన్నా స్వదేశీ.. మీరు ఏది అమ్మినా స్వదేశీ' అని గర్వంగా చెప్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పరిశ్రమ, తయారీని ప్రోత్సహించాలని.. పెట్టుబడి వాతావరణాన్ని మెరుగుపరచాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి

(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయుల నియామకం, గదుల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. యువగళం పాదయాత్ర సందర్భంగా ఉపాధ్యాయులు పలు సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలనేది తమ లక్ష్యం అని చెప్పారు. పాఠశాల భవనాల నిర్మాణం కోసం దాతల సహకారం కోరుతున్నామన్నారు. భవనాలపై దాతల పేర్లు ఉండేలా చూస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు రావాలనేది తమ ఉద్దేశం అని అన్నారు. అన్ని ప్రభుత్వ బడుల్లో సీట్లు– నిండి 'నో అడ్మిషన్' బోర్డులు పెట్టాలనేదే తన లక్ష్యం అని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు వంద బడుల్లో అలాంటి పరిస్థితి ఉంది అని మంత్రి లోకేష్ వివరించారు.

# విజయవాడ ఉత్సవ్‌కు తొలగిన అడ్డంకి

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22:** విజయవాడ ఉత్సవ్‌కు ఆటంకం తొలగింది. ఉత్సవ్ నిర్వహణకు ఆలయ భూములు వినియోగిస్తున్నారంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. వ్యవసాయ భూములైతే రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత ఆలయ అధికారులు చూసుకుంటారని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. మూడో వ్యక్తికి అభ్యంతరాలు ఏంటని అసహనం వ్యక్తం చేసింది. ఆలయ భూములను కమర్షియల్‌గా వినియోగిస్తున్నారంటూ పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. వ్యవసాయ భూములను ఎగ్జిబిషన్ పేరుతో వాడటం నిబంధనలకు విరుద్ధమన్నారు. దీనిపై ప్రభుత్వం తరఫు న్యాయవాది ఆదినారాయణ వాదనలు వినిపిస్తూ ఆ భూములను చాలా కాలం క్రితమే ప్రైవేటు– వ్యక్తి లీజుకు తీసుకున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఆ భూములతో పిటిషనర్‌కు నేరుగా ఏదైనా సంబంధం ఉందా? అని జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం ప్రశ్నించింది. ఎవరికీ సమస్యలు లేవని.. కలెక్టర్ నేతృత్వంలో ఏర్పాటైన సొసైటీ ఆ భూముల నిర్వహణ చూస్తోందని ఆదినారాయణ తెలిపారు. కార్యక్రమ నిర్వహణకు 56 రోజులకు రూ.45లక్షలు దేవాదాయశాఖకు చెల్లించారని పేర్కొంది. భక్తుల పేరుతో అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ పిటిషన్ దాఖలు చేశారన్నారు. విజయవాడ ఉత్సవ్‌ను నిలిపేందుకు రాజకీయ కారణాలతోనే పిటిషన్ వేశారని చెప్పారు. వ్యవసాయ భూములైతే రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత ఆలయ అధికారులు చూసుకుంటారని.. మూడో వ్యక్తికి అభ్యంతరాలు ఏంటని ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. ఇంకా ఏమైనా ఉంటే హైకోర్టు చూసుకుంటుందని జస్టిస్ విక్రమ్‌నాథ్ అన్నారు. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులపై జోక్యానికి విషయమేమీ కనిపించడం లేదని పేర్కొంటూ పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేసింది.

# ఎన్‌కౌంటర్‌లో మరో ఇద్దరు అగ్రనేతల హతం

**రాయపూర్, సెప్టెంబర్ 22:** ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో ఇద్దరు అగ్రనేతలు హతమయ్యారు. ఎదురు కాల్పుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ– సభ్యులు ఇద్దరు మృతిచెందారు. మృతులను మావోయిస్టు కేంద్ర కమిటీ– సభ్యులు కట్టా రామచంద్రారెడ్డి అలియాస్ రాజు, కడారి సత్యానారాయణ రెడ్డి అలియాస్ కోసాగా గుర్తించారు. ఘటనా స్థలిలో ఏకే 47, ఆయుధాలు, పేలుడు పదార్థాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌ను బస్తర్ ఐజీ సుందర్ రాజ్ ధ్రువీకరించారు.

# సింగరేణి కార్మికులకు దసరా బొనాంజా

(మొదటి పేజీ తరువాయి)

సింగరేణి కార్మికులకు అండగా ఉంటాం. జీఎస్టీ మార్పుల వల్ల రాష్ట్రాలు ఆదాయం కోల్పోతున్నాయి. కోల్పోతున్న ఆదాయాన్ని కేంద్రం భర్తీ చేయాలి. ఏకపక్షంగా నిర్ణయం తీసుకుని రాష్ట్రాలపై భారం వేయడం సరికాదు. వచ్చే ఐదేళ్లపాటు– కేంద్రం వయబులిటీ గ్యాప్ ఫండ్ ఇవ్వాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

# నేడు మేడారం సందర్శనకు సిఎం రాక

(మొదటి పేజీ తరువాయి)



నేపథ్యంలో పర్యాటక పనులను మంత్రి సీతక్క పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు, దిశా నిర్దేశర చేశారు. ఈ సమావేశంలో ఎ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ– చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్ డిఒ వెంకటేష్, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఇఒ వీరస్వామి, ఎ పి ఓ వసంత రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. సిఎం రేవంత్ పర్యటనను విజయవంతం చేసేందుకు అధికారులు భారీ ఏర్పాట్లు– చేస్తున్నారు. మేడారం మహాజాతరకు సంబంధించిన పనులకు శంకుస్థాపన, గద్దెల మార్పుపై ఫైనల్ డిజైన్ విడుదల వంటి కీలక కార్యక్రమాలు ఈ సందర్శనలో భాగంగా ఉన్నాయి. మంత్రి సీతక్క ఈ సందర్భంగా పలు శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సీఎం పర్యటనలో ఎలాంటి లోటు–పాట్లు– లేకుండా చూడాలని, ప్రతి విషయాన్ని జాగ్రత్తగా పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పర్యటన సజావుగా సాగేలా భద్రత, రవాణా, ఇతర ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.సీఎం రేవంత్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా మేడారం చేరుకోనున్నారు. ఆయన తొలుత సమ్మక్క–సారలమ్మ తల్లులను దర్శించుకుని, ఆ తర్వాత మేడారం మహాజాతరకు సంబంధించిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. అదే సమయంలో, గద్దెల మార్పుకు సంబంధించిన ఫైనల్ డిజైన్‌ను కూడా విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమం మేడారం జాతరకు కొత్త ఒరవడిని అందించనుంది. మేడారం జాతర తెలంగాణ సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుంది. సీఎం పర్యటన ఈ ప్రాంతంలో అభివృద్ధి, సాంస్కృతిక వారసత్వ సంరక్షణకు ఊతమిస్తుందని స్థానికులు ఆశిస్తున్నారు. ఈ సందర్భంగా జరిగే కార్యక్రమాలు రాష్ట్రంలో ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటకాన్ని మరింత ప్రోత్సహించే అవకాశం ఉంది.

# బతుకమ్మ పండుగకు ప్రభుత్వం తక్షణమే నిధులు కేటాయించాలి

**బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న**




**ములుగు, జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (పీపుల్స్ న్యూస్) :**బతుకమ్మ పండుగ సమీపిస్తున్నప్పటికీ, ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న తీవ్రంగా విమర్శించారు. ఈ సందర్భంగా జంపన్న మాట్లాడుతూ "గ్రామ పంచాయతీ కార్యదర్శులు అప్పులు తెచ్చి పంచాయతీలను నడిపిస్తున్న తరుణంలో, పండుగ ఏర్పాట్ల కోసం మరోసారి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. గత పది సంవత్సరాలుగా ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతోంది. తెలంగాణ సాంస్కృతిక గౌరవానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగకు నిధులు కేటాయించకపోవడం దారుణం. జిల్లాలోని చాలా గ్రామాలలో వీధి దీపాలు వెలగక, అంధకారంలో బతుకమ్మ పండుగను జరుపుకోవాల్సి వచ్చిన పరిస్థితి నెలకొన్నట్లు ఆయన తెలిపారు. అందువల్ల, తక్షణమే పండుగ ఏర్పాట్లకు అవసరమైన నిధులు విడుదల చేసి, గ్రామాల ప్రజలకు బతుకమ్మ పండుగకు విద్యుత్ వెలుగులు అందించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# శ్వేతావరాహ లక్ష్మీ మాత ఆలయంలో చండీ హెూమం..



**రేగొండ, ప్రతినిధి సెప్టెంబరు 22(పీపుల్స్ న్యూస్):** రేగొండ మండల కేంద్రంలోని శ్వేత వరాహ లక్ష్మీ మాత ఆలయంలో ఉపాసకులు దాసరి వేణు ఆధ్వర్యంలో చండీ హెూమం నిర్వహించారు. సోమవారం ఆలయంలోని అమ్మవారిని వైభవంగా పులతో అలంకరించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు చుట్టూ ప్రక్కల గ్రామాల భక్తులు భవాని మాత దీక్షను చేపట్టారు. అనంతరం హెూమ గుండాన్ని ప్రత్యేకంగా ముగ్గులతో పూలతో అలంకరించారు. అమ్మవారి మంత్రోచ్చరనాలతో , సుగంధ ద్రవ్యాలను హెూమ గుండాలను హెూమంలో వేస్తూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నిషిదర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పున్నం రవి, మైస భిక్షపతి, గండి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్ ఘడ్ భీకర పోరులో ఇద్దరు మావోయిస్ట్ అగ్ర నేతలు మృతి



**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22(పీపుల్స్ న్యూస్ ) :**ఛత్తీస్ గఢ్ లో సోమవారం జరిగిన భారీ ఎన్కౌంటర్ ఘటనలో మావోయిస్ట్ పార్టీకి చెందిన ఇద్దరు కీలక అగ్ర నేతలు మృతి చెందారు. ఛత్తీస్ గఢ్ – మహారాష్ట్ర సరిహద్దుల్లోని నారాయణ్ పూర్ జిల్లా అబూజ్ మడ్ రీజియన్ లో భద్రతా బలగాలకు, నక్సలైట్లకు మధ్య జరిగిన భీకరపోరులో మావోయిస్ట్ పార్టీకి చెందిన ఇద్దరు కేంద్ర కమిటీ సభ్యులు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో తెలంగాణాలోని సిరిసిల్ల జిల్లాకు చెందిన కడారి సత్యనారాయణరెడ్డి అలియస్ కోసా, సిద్ధిపేట జిల్లాకు చెందిన కట్టా రామచంద్రారెడ్డి అలియాస్ వికల్ప్ ఉన్నారు. ఎన్కౌంటర్ లో ప్రాణాలు కోల్పోయిన ఈ ఇద్దరు అగ్రనేతలకు సంబంధించిన పూర్తి వివరాలను పోలీసులు ధ్రువీకరించాల్సి ఉంది.

# సమ్మక్క సారలమ్మ తల్లుల దర్శనం.

**రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన ఏర్పాట్ల పరిశీలన రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క**







**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22(పీపుల్స్ న్యూస్):**సోమవారం ఎస్ ఎస్ తాడ్వాయి మండలం లోని మేడారం సమ్మక్క సారలమ్మ తల్లుల ను రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్, ఎస్పి షభరిష్ లతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమ్మక్క సారలమ్మ దేవాలయంను సందర్శించనున్న నేపద్యం లో చేపట్టుతున్న పనులను మంత్రి సీతక్క పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు, దిశా నిర్దేశించారు. ఈ సమావేశంలో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, ఆర్డీఓ వెంకటేష్, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఈ ఓ వీరస్వామి, ఏ పి ఓ వసంత రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరతపై పెద్ద సంఖ్యలో రోడ్డు ఎక్కిన రైతులు..

**అర్ధరాత్రి నుంచి క్యూ కట్టిన నిరాశతో రైతులు రోడ్డుపై బైఠాయింపు.**
**రైతులతో కలిసి మద్దతుగా నిలిచిన బిఆర్ఎస్**
**రేగొండ మండల కేంద్రంలో తీవ్ర ఉద్రిక్తత**









**రేగొండ ప్రతినిధి,సెప్టెంబర్ 22 (పీపుల్స్ న్యూస్):**రైతులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా అందించడంలో విఫలమైందంటూ రైతులు ప్రభుత్వ వ్యతిరేక నిర్ణయాలపై మండిపడ్డారు. ఉమ్మడి రేగొండ మండల కేంద్రంలో సోమవారం రెండు మండలాల రైతులు వివిధ గ్రామాల నుండి తెల్లవారుజాము నుంచే రైతు వేదిక,పిఎసిఎస్ దగ్గరకు రైతులు చేరుకోగా ఆ సమయానికి విచ్చేసిన యూరియా రాకపోవడంతో పెద్ద సంఖ్యలో ఆందోళన చేపట్టారు. అర్ధరాత్రి నుంచి రైతులు ముఖాలను కడగకుండ రైతు కుటుంబాలు మహిళలు పిల్లలు యువకులు భారీ ఎత్తున తరలివచ్చి వేరువేరుగా క్యూ లైన్ లో నిలబడ్డారు. అప్పటికే క్యూలైన్లో నిలబడిన రైతులకు టోకెన్లు అందచేయగా, రైతు వేదిక భవనం వద్ద రైతులకు హెూటల్లో అందిస్తారని ఎదురు చేసిన రైతులకు నిరాశ ఎదురు కావడంతో ఒక్కసారిగా రైతులు స్థానిక ప్రధాన రహదారి పోలీస్ స్టేషన్ ముందు మండల సంఖ్యలో ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు నిరసనగా రోడ్డుపై బైఠాయించారు. వారికి మద్దతుగా బీఆర్ఎస్ మండల నాయకులు మద్దతు కలవడంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం ఏర్పడడంతో, అప్పటికే అధికారులు, ఏ ఈ ఓ లు, స్థానిక ఎస్ఐలు రాజేష్, సాయి త్రిలోకనాథ్ రెడ్డి, పోలీసులు అప్రమత్తమై వారిని శాంతింప చేశారు. అర్ధరాత్రి నుంచే యూరియా కోసం లైన్లు కట్టిన రైతులు అధికారుల, ప్రభుత్వం అసమర్థతతోనే యూరియా అందించడం లేదని, చేతగాని ప్రభుత్వం గద్దె దిగాలంటూ రైతులు నినాదాలు చేశారు. యూరియా కోసం రోజుల తరబడి తిరిగిన అందకపోవడంతో వేసిన పంటలు నష్టల కూరుకపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ, అందాల భామలకు కోట్లాది రూపాయలను ప్రజా ధనం దుర్వినియోగం చేసి, రైతులకు యూరియా అందించలేని అసమర్ధ పాలన పెద్ద దిగాలంటూ రైతు కనిగిరి, రైతులు మహిళలు టిఆర్ఎస్ శ్రేణులు నినాదాలు చేస్తూ సుమారు గంట పాటు రైతు లు ధర్నా నిర్వహించారు. రైతులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు పరకాల భూపాలపల్లి ప్రధాన రహదారిపై బైఠాయించడంతో ట్రాఫిక్ జామ్ అ య్యింది. ఈసందర్భంగా టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు అంకం రాజేందర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రైతులు రోడ్డెక్కిన పరిస్థితులు లేవన్నారు. రైతులకు యూరియా కూడా ఇవ్వలేకపోతున్న ప్రభుత్వం రేవంత్ ప్రభుత్వం అంటూ విమర్శించారు. సుమారు గంట పాటు రోడ్డుపై బైఠాయించడంతో స్థానిక ఏవో వాసుదేవ రెడ్డి, ఏఈఒలు, ఎస్ ఐ రాజేష్, సెకండ్ ఎస్ఐ సాయి త్రిలోక్ నాథ్ రెడ్డి రైతులను శాంతింప చేసి యూరియా టోకెన్లు దొరకని రైతులకు రానున్న యూరియా అందించే ఏర్పాట్లు చేస్తా మని హామీ ఇవ్వడంతో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు అంకం రాజేందర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామల పాపిరెడ్డి, మాజీ సర్పంచ్ బిక్యా నాయక్, బండి రమేష్ గౌడ్, రైతు నాయకులు గోగుల చంద్రాకర్ రెడ్డి తదితరులు మహిళా రైతులను యువ రైతులను రైతుల శాంతింప చేసి ధర్నా కార్యక్రమాన్ని విరమించారు. అదేవిధంగా ఏవో ఎస్ఐలు రాజేష్, సాయి త్రీలోక్ నాథ్ రెడ్డి టోకెన్లు అందేవిధంగా సిబ్బందితో వచ్చి ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ నాయకులకు, రైతులకు నచ్చజెప్పి పంపారు.

# భూసేకరణ ప్రక్రియను నెలాఖరు లోపు పూర్తి చేయాలి

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.**





**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22( పీపుల్స్ న్యూస్):**జాతీయ రహదారుల నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రక్రియను ఈ నెలాఖరు లోపు పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ఆదేశించారు. జాతీయ రహదారుల నిర్మాణం, విస్తరణ పనులకు అవసరమైన స్థల సేకరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం డా. బిఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి సూచనలు జారీ చేశారు. దసరా పండుగకు ముందే అన్ని పనులు పూర్తి కావాలని సీ.ఎం స్పష్టం చేశారు. కోర్టు కేసులు ఉన్న భూములకు సంబంధించిన పూర్తి వివరాలను వెంటనే ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్లను ఆదేశించారు టైటిల్ సమస్యలు ఉన్న భూముల విషయంలో పరిహారం మొత్తాన్ని డిపాజిట్ చేసి, భూములను సేకరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రహదారి నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా ప్రతి కేసును అత్యంత ప్రాధాన్యంగా పరిగణించాలని అధికారులకు ఆదేశించారు. భూసేకరణలో ఎలాంటి ఆలస్యం జరుగకూడదని, జిల్లాల వారీగా సమీక్ష చేపట్టి పురోగతిని పరిశీలిస్తానని జాప్యం జరిగితే చర్యలు తీసుకుంటా మని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణం రాష్ట్ర అభివృద్ధి, రవాణా సౌకర్యాల మెరుగుదలకు కీలకమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. డీఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నవదుర్గమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం





**రేగొండ ప్రతినిధి సెప్టెంబర్ 22(పీపుల్స్ న్యూస్):**గోరి కొత్తపల్లి మండల కేంద్రంలో సోమవారం నుండి నవదుర్గమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. కాగా ఈ ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రానికి చెందిన స్నేహ యూత్ అసోసియేషన్ సభ్యులు దుర్గమ్మ ఆలయం ముందు భక్తులు, ప్రజలు సేద తీరడం కొరకు..తమ వంతుగా బెంచీలను బహుకరించారు. ఈ సందర్భంగా వారు నవరాతి ఉత్సవాల మొదటి రోజు గుడిలో బెంచీలను వేసి, అమ్మవారి ఉత్సవాలకు వెయ్యి రూపాయల నగదు అందించారు. యూత్ అధ్యక్షుడు ఆవుల రాజు మాట్లాడుతూ...జిల్లాలోనే నెలకొన్న ఏకైక దుర్గమ్మ గుడిలో భక్తుల సౌకర్యార్థం తమ వంతు సహకారం అందిస్తున్నట్లు పేరొన్నారు. అలాగే గోరి కొత్తపల్లి దుర్గమ్మ గుడిని మండల నాయకులు, అధికారులు అన్నివిధాల అభివృద్ధి చేయాలని కోరారు. యూత్ తరుపున ఎల్లవేళల గ్రామ శ్రేయస్సు కొరకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఆలయ అర్చకుడు యూత్ పేరు మీద అర్చన చేసి, యూత్ సభ్యులకు తీర్థ ప్రసాదాలు అందించి, ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ భక్త కమిటీ గౌరవ అధ్యక్షుడు రఘుసాల తిరుపతి, ఆలయ భక్త కమిటీ అధ్యక్షుడు కరెట్లపల్లి రాజేందర్, నిమ్మల రాజు, గ్రామ పెద్దలు పేర్వల వెంకటేష్, ఆవుల దేవేందర్, మానూరి రాజేందర్, దుమాల కిషన్, యూత్ సభ్యులు పకిడే నవీన్, ఆవుల రాజు, లింగంపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు దసరా బోనస్ ప్రకటించిన ప్రజా ప్రభుత్వం..

**సీఎం, డిప్యూటీ సీఎం కు ధన్యవాదాలు తెలిపిన భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్..**



**రేగొండ ప్రతినిధి,సెప్టెంబర్22(పీపుల్స్ న్యూస్):**సింగరేణి కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దసరా బోనస్ గా ప్రజా ప్రభుత్వం ప్రకటించడం పట్ల సీఎం సహా, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క లకు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ధన్యవాదాలు తెలిపారు. ప్రజా పాలనలో సంక్షేమమే ధ్యేయంగా సోమవారం హైదరాబాద్ లోని రాష్ట్ర సచివాలయంలో సింగరేణి 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను దసరా పండుగ సందర్భంగా కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ను ప్రకటించింది. ఈ లాభాల్లో 34 శాతం కార్మికులకు పంచింది. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క విలేకరుల సమావేశంలో తెలిపారు. కాగా, సింగరేణి లాభం మొత్తం రూ. 2360 కోట్లు. అందులో కార్మికుల వాటా మొత్తం రూ. 819 కోట్లు. ఒక్కో కార్మికునికి రూ. 1,95,610 ఇవ్వనున్నారని, అలాగే ఈసారి కాంట్రాక్టు కార్మికులకూ రూ. 5,500 చొప్పున బోనస్ను చెల్లించనున్నారని ఎమ్మెల్యే గండ్ర పేర్కొన్నారు. దీంతో భూపాలపల్లిలో సింగరేణిలో 5,500 కార్మికులకు ప్రయోజనం కలుగుతుందని, కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ ఇవ్వడం దేశ చరిత్రలోనే ఇదే తొలిసారిగా సీఎం రేవంత్ సహెూపేతమైన నిర్ణయమని ఎమ్మెల్యే గండ్ర కొరియాడారు. హైదరాబాదులో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న భూపాలపల్లి ఎమ్మెల్యే సత్యనారాయణ రావు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క లను వేరువేరుగా కలిసి పుష్పగుచ్ఛం అందించి ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ చైర్మన్ గా మరోసారి మోడెం ఉమేష్ గౌడ్

**గౌడ సంఘం అధ్యక్షునిగా తడక మల్లేష్ గౌడ్.**



**రేగొండ, ప్రతినిధి సెప్టెంబర్ 22(పీపుల్స్ న్యూస్):**గీత కార్మికుల ఐకమత్యం, అభివృద్ధికి నిదర్శనంగా ప్రతి గీత కార్మికుడు కృషి చేయాలని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ చైర్మన్ గా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన మోడెం ఉమేష్ గౌడ్ పేర్కొన్నారు. గీతా కార్మికులు ప్రతి ఏటా మాదిరిగానే తాటి చెట్లు ఎక్కే కార్మికులు అక్టోబర్ మాసంలో కొత్త తాళ్లను ఎంపిక చేసుకునే సందర్భంగా సోమవారం శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో చైర్మన్ ఉమేష్ గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన ఆలయ కమిటీ చైర్మన్ తో సహా సభ్యులను ఎన్నుకోగా, గౌడ సంఘం అధ్యక్షులుగా తడక మల్లేష్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ చైర్మన్ గా మరోసారి ఉమేష్ గౌడ్ ఎంపిక కాగా, సభ్యులుగా పాలకుర్తి శ్రీను గౌడ్,కొండ మల్లయ్య గౌడ్, గుండెబోయిన రాజు గౌడ్, మాడగాని సారయ్య గౌడ్, గండి వెంకన్న గౌడ్, మాడగాని శంకర్ గౌడ్, మోటపోతుల సంతోష్ గౌడ్, భైరగాలి రాజేందర్ గౌడ్, ఓరుగంటి తిరుపతి గౌడ్ ఆలయ సభ్యులుగా ఎన్నికగా, గౌడ సంఘం అధ్యక్షులుగా మల్లేష్ గౌడ్ తో పాటు కొండ తిరుపతి గౌడ్, బండి కొమురయ్య గౌడ్, మాడగాని సమ్మయ్య గౌడ్, మచ్చిక కుమారస్వామి గౌడ్, కోడేటి మొగిలి గౌడ్, గండి తిరుపతి గౌడ్, తడక సతీష్ గౌడ్, కత్తి శంకర్ గౌడ్, తాళ్ల పెల్లి సుధాకర్ గౌడ్ లను గీత కార్మిక నాయ కుల సూచన మేరకు ఎన్నుకోవడం జరిగిందని ఆలయ చైర్మన్ ఉమేష్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఉమేష్ గౌడ్ మాట్లాడుతూ.. గీతా కార్మికులు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని, కార్మికుల కుటుంబంలో ఇలాంటి ఆపదలు వచ్చిన మందుండాలని, అభివృద్ధిలో మన వంతు సహకారాన్ని ఎప్పటికీ అందిస్తూ ముందుకు సాగాలని ఉమేష్ గౌడ్ పిలుపునిచ్చారు.

## ఫార్మసిస్ట్ ఆఫీసర్లే ఔషధాలు అందించాలి

**బేసిక్ శాలరీ 30000 వేల నుండి 40000 వేలు ఇవ్వాలి**
**పార్మసిస్ట్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుర్రపు నరేష్**



**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (పీపుల్స్ న్యూస్):**తెలంగాణ రాష్ట్రం లో ఉన్న ప్రతి పల్లె దవాఖాన లో ఫార్మసిస్ట్ ఆఫీసర్స్ ను నియమించాలని, ఫార్మసిస్ట్ ఆఫీసర్స్ తో మాత్రమే మెడిసిన్స్ అందించాలనీ తెలంగాణ రాష్ట్ర పార్మసిస్ట్ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుర్రపు నరేష్ డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రములో ఉన్న గురుకుల పాఠశాలలో, ఆశ్రమ పాఠశాల లో ఒక ఫార్మసిస్ట్ ఆఫీసర్స్ ని నియమించాలని, ప్రైవేట్ హాస్పిటల్స్, అపోలో ఫార్మసీ, మెడ్ ప్లస్, లాంటి ప్రతి మెడికల్ షాప్ లో పని చేస్తున్న ఫార్మసిస్ట్ ఆఫీసర్స్ కి బేసిక్ శాలరీ 30000-40000 వరకు శాలరీ ఇవ్వాలని అన్నారు.ప్రతి మెడికల్ స్టోర్స్ లో ఫార్మసిస్ట్ ఉండాలని ,ఫార్మసిస్ట్ ఆఫీసర్స్ తో మాత్రమే మెడిసిన్స్ ప్రజలకి అందించబడాలని ,అలాగే తెలంగాణ రాష్ట్రం లో ఉన్న గవర్నమెంట్ సోషల్ వెల్ఫేర్ హాస్టల్స్, గురుకులాల హాస్టల్స్ లో ఫార్మసిస్ట్ నియమించాలి తెలిపారు.తెలంగాణ రాష్ట్రము లో ప్రజలకోసం పల్లె పెట్టి ప్రజలకి సేవాలం దిస్తున్న ప్రభుత్వం ప్రతి పల్లె ధవాఖానా లో ఒక మెడికల్ ఆఫీసర్, ఏ ఎన్ ఎం, నర్స్ మాత్రమే ఉన్నారని తెలిపారు.అందువల్ల ప్రతి పల్లె ధవాఖానా లో వారితో పాటు ఫార్మసిస్ట్ ఆఫీసర్స్ ని కూడా నియమించాలని ఫార్మసిస్ట్ సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుర్రపు నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు.

## మానవత్వం చాటుకున్న మంత్రి సీతక్క

**బైక్ ను బస్ ఢీకొట్టడం తో గాయాలపాలైన వ్యక్తిని దగ్గర ఉండి హాస్పటల్ కు పంపించిన మంత్రి సీతక్క**





**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (పీపుల్స్ న్యూస్)** :సూర్యాపేట నుండి ఏటూరు నాగారం కు వెళ్తున్న బస్ చిన్నబోయిన పల్లి కి వస్తున్న బైకు ను ఢీకొట్టడం తో బైకు పైన ప్రయాణిస్తున్న వ్యక్తికి తీవ్ర గాయాలు కాగా తాడ్వాయి మండలం శ్రీ మేడారం సమ్మక్క సారలమ్మ సన్నిధికి విచ్చేస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి రేపటి పర్యటన ఏర్పాట్లను పరిశీలించి అనంతరం మంగపేట మండల పర్యటనకు వెళ్తున్న క్రమములో గాయాలతో ఉన్న వ్యక్తిని హాస్పటల్ కు పంపించి మానవత్వం చాటుకున్న మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు

## డి ఎస్ పి నళిని ని ప్రభుత్వం ఆదుకోవాలి



**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (పీపుల్స్ న్యూస్):** తెలంగాణ ఉద్యమకారులు , ఎక్స్ డి ఎస్ పి నళినిని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తెలంగాన ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు మురహరి. భిక్షపతి .ప్రధాన కార్యదర్శి చంటి భద్రయ్య లు సోమవారం విలేకరులతో మాట్లాడుతూ కోరారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయం లో తన ఉద్యోగానికి రాజీనామా చేసి ఉద్యమానికి ఊపిరి పోసిన నళినిఆరోగ్యం పట్ల ప్రభుత్వం, ప్రతిపక్షం నిర్లక్ష్యం వహించడం విచారకరమని అన్నారు. వెంటనే ఆమెఆరోగ్య సమస్యను పరిష్కరించి ఆదుకోవాలని అన్నారు.ఈ రాష్ట్రంలో ఉద్యమకారుల దయనీయ పరిస్థితి కి కారణం ఎవరని ప్రశ్నించారు. తెలంగాణ తెచ్చామని ఒకరు, ఇచ్చామని ఒకరు చెప్పుకోవడమే తప్ప ఉద్యమకారులకు ఒరగబెట్టింది ఏమి లేదని ఇప్పటికైనా రెండు పార్టీ లు తమకు పదవులు తెచ్చి పెట్టిన ఉద్యమకారుల పై దృష్టి పెట్టి వారికి సమున్నతమైన గౌరవం ఇవ్వాలని అన్నారు. నళిని లాంటి వాళ్లే ఇంతటి క్షోభ అనుభవిస్తుంటే ప్రభుత్వం ఎలా పరిపాలన కొనసాగిస్తారని, మానవత్వం అనేదే లేకుండా ప్రవర్తిస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్ష నాయకుడు కేటిఆర్ కూడా వెంటనే నళినిని కలిసి ఆమె బాగోగులు చూడాలని ఉద్యమ పార్టీగా బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ముఖ్యమంత్రి-రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయలి

**మేడారంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం కోసం విచ్చేస్తున్న ముఖ్యమంత్రి కి ఘనంగా స్వాగతం పలకాలి**
**యువజన కాంగ్రెస్ నాయకులు అధికసంఖ్యలో పాల్గొనాలి**
**యువజన కాంగ్రెస్ వెంకటాపూర్(రామప్ప)మండల అధ్యక్షులు-కట్టెకోళ్ల.వెంకటేష్ యాదవ్**



**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (పీపుల్స్ న్యూస్):**తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీ-శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ఆదేశాల మేరకు,జిల్లా అధ్యక్షులు-పైడాకుల.అశోకు జిల్లా యూత్ అధ్యక్షులు-ఇస్సార్ ఖాన్ సూచనలమేరకు నేడు తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల. రేవంత్ రెడ్డి ములుగు జిల్లాలోని అత్యంత ప్రసిద్ధిగాంచిన,రెండవ కుంభమేళాగా పిలువబడే అతిపెద్ద గిరిజన జాతర అయినటువంటి మేడారం సమ్మక్క-సారలమ్మ వనదేవతల జాతర 2026 జాతర నిమిత్తమై పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి కి ఘనంగా స్వాగతం పలికి,ములుగు జిల్లాలోని యువజన నాయకుల ఆదరాభిమానాలు రుచిచూపాలని కోరుతూ, వెంకటాపూర్ (రామప్ప)మండలంలోని అన్ని గ్రామాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు యువజన నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాము

## గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి


**ఎక్సైజ్ మినిస్టర్ జూపల్లి కృష్ణారావు ను కలిసిన కల్లుగీత కార్మిక సంఘం**



**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 22 (పీపుల్స్ న్యూస్):**కల్లుగీత కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ రవీంద్ర భారతిలో ఎక్సైజ్ శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు ని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ ఉపాధ్యక్షులు వి. వెంకట నరసయ్య, కార్యదర్శి ఎస్. రమేష్ గౌడ్, రాష్ట్ర కమిటీ సభ్యులు నడిమింటి ఆశన్న గౌడ్, గడ్డమీది జంగన్న గౌడ్ తదితరులు.వృత్తిలో ప్రమాదాలు విపరీతంగా జరుగుతున్నందువలన గీత కార్మికులందరికీ కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని. ప్రమాదానికి గురైన వారికి గత మూడు సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న ఎక్స్‌గ్రేషియా డబ్బులు 12 కోట్ల 60 లక్షల రూపాయలు వెంటనే విడుదల చేయాలని కోరడం జరిగింది. యాదాద్రి భువనగిరి జిల్లా నందనం లో నీరా తాటి ఉత్పత్తుల పరిశ్రమను ప్రారంభిం చాలని,50 సంవత్సరాలు పైబడిన గీత కార్మికులందరికీ పెన్షన్ అమలు చేయాలని,చెట్ల పెంపకానికి సొసైటీకి 5 ఎకరాల చొప్పున భూమి ఇవ్వాలని , నూతన గ్రామపంచాయతీలలో కొత్త కల్లు షాపులు మంజూరు చేయాలని అర్హులైన వారికి కొత్త లైసెన్సులు ఇవ్వాలని, మద్యం షాపు టెండర్ల లో 25 శాతం సొసైటీలకే ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని కోరడం జరిగింది.సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని మంత్రి జూపల్లి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గౌడ్ యాద గౌడ్ పాల్గొన్నారు. అభివందనములతో..మేకపోతుల వెంకటరమణ కె జి కె ఎస్ రాష్ట్ర అధ్యక్షులు

## అక్రమ నిర్మాణం పై చర్యలు లేవంటే...
# ముడుపులు అందినట్టే !

## ఒకవైపు నిర్లక్ష్యం... మరోవైపు లంచాలు.!



OFFICE OF THE GREATER HYDERABAD MUNICIPAL CORPORATION TS-bPASS

TS-bPASS - BUILDING PERMIT ORDER

To,
Smt. KAMALUR AFSA
W/o SHABBER SAHEB
HOUSE NO. 1-184, FATHENAGAR,
SANATHNAGAR, HYDERABAD

| | |
|---|---|
| Application No / Permit No | 310703/GHMC/13189/2023 |
| Permit No. | 310703/7348/GHMC/2023 |
| Date | 19-07-2023 |

Sir/Madam,

Sub: Greater Hyderabad Municipal Corporation - Construction of Individual Residential Building consisting of Stilt for Parking + 2 Upper Floor to an extent of 199.0 Sq.Meters (238.0 Sq.Yds)situated at Plot No: 128, Street/Road: GAJULARAMARAM, Locality: GAJULARAMARAM, Survey No: 241, 242, 243, 245 & 246, Gajularamaram(V), Gajularamaram Circle 26, Kukatpally Zone, Quthbullapur(M), GHMC, Medchal - Malkajgiri(Dist) - Building Permission-Instant Approval issued - Reg

Ref:
1. Your Application dated: 19-07-2023
2. G.O.Ms.No.168, MA&UD, dt.07-04-2012 and its time to time amendments.

Your application for individual Residential building permission submitted in the reference cited has been sanctioned based on the Self Certification given by you as detailed below and subject to conditions mentioned therein:

| | | | | |
|---|---|---|---|---|
| A | APPLICANT DETAILS | | | |
| 1 | Name | Smt KAMALUR AFSA | | |
| B | SITE DETAILS | | | |
| 1 | Survey No | 241, 242, 243, 245 & 246 | Plot No | 128 |
| 2 | Unapproved Layout | N/A | | |
| 3 | Street/Road | GAJULARAMARAM | Locality | GAJULARAMARAM |
| 4 | Village Name | Gajularamaram | | |
| 5 | Circle Name | Gajularamaram Circle 26 | | |
| 6 | Mandal Name | Quthbullapur | | |
| 7 | Zone Name | Kukatpally Zone | | |




**కుత్బుల్లాపూర్ : సెప్టెంబర్ 22 (పీపుల్స్ న్యూస్)**
"కంచె చేను మేస్తే కాచేది ఎవరు" అనే నానుడి గాజు ల రామారం సర్కిల్ 26 కార్యాలయానికి పర్ఫెక్ట్ గా సరిపోతుందని ప్రజలు పేర్కొంటున్నారు. సెక్షన్ 26 కార్యాలయానికి తలగా ఉన్న డిప్యూటీ కమిషనర్ , పట్టణ ప్రణాళిక విభాగపు ఏ సి పి పై పలు విమర్శ లు వినిపిస్తున్నాయి. సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలకు కర్త కర్మ క్రియ గా మొత్తం వేరే వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. సర్కిల్ పరిధిలోని ప్రతి కాలనీలో పదుల సంఖ్యలో నిర్మా ణాలు వెలుస్తున్నప్పటికీ వాటికి నామమాత్రపు అను మతులు ఇచ్చి, ఆపై అక్రమ నిర్మాణాలకు ప్రోత్స హిస్తున్నట్లు స్పష్టంగా అర్థమవుతుంది. ఎన్నడూ లేని విధంగా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడంలో వీరు ముందుంటున్నారని విమర్శ వినిపిస్తోంది.

**ముడుపులు ముట్టబట్టే .. చర్యలు లేవు.?**
గాజులరామారం ప్లాట్ నెంబర్ 128 లో నిర్మాణ దారుడు స్టిల్ట్ ప్లస్ టు నిర్మాణానికి అనుమతి తీసు కొని అనంతరం సదరునిర్మాణదారుడు ఎలాంటి అనుమతులు లేకుండానే ఒక భారీ సెల్లార్ నిర్మించి ఆపై అదనంగా ఒక అంతస్తు నిర్మించడమే కాకుండా పూర్తిగా భవనాన్ని కమర్షియల్ గా మార్చాడు. ఇంత తతంగం జరుగుతున్నప్పటికీ అధికారులు మాత్రం చూస్తూ ఊరుకున్నారే తప్ప, అక్రమ నిర్మాణం పై చర్యలు చర్యలు తీసుకునేందుకు ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేకపోయారు. వాస్తవానికి అక్రమ నిర్మాణాలను గుర్తించి వాటిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు తమకేం పట్టదు అన్నట్లు వ్యవహరిం చడం వలన అధికారులపై ఇలాంటి ఆరోపణలు వస్తు న్నట్లు అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.

**గతంలో అక్రమ నిర్మాణాలు సీజ్..!**
ఓ ఏడాది క్రితం అక్రమ నిర్మాణాలు గుర్తించి అధికారులు సీజ్ చేసిన సంఘటనలు అక్కడక్కడ కనిపించేవవి. వాస్తవానికి అప్పుడు కూడా ఎవరైతే టౌన్ ప్లానింగ్, డిప్యూటీ కమిషనర్ కు సహకరి ంచకుండా నిర్మాణాలు కొనసాగించుకుంటున్నారో అలాంటి వారిపై అధికారులు చర్యల పేరుతో వారి నివాసాలను సీజ్ చేసేవారు. ప్రస్తుత పరిస్థితులు అవే సంఘటనలు పునరావృతం అవుతున్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. కాకపోతే అధికారులు అక్రమ నిర్మా ణాలు దగ్గర.. ఎలాంటి టార్గెట్స్ లేకుండానే దొరికి నంత తీసుకొని సైడ్ అయిపోతున్నట్లు సమాచారం ఉంది. ఈ నేపథ్యంలోనే సదరు నిర్మాణదారుల దగ్గర పెద్ద ఎత్తున అధికారులు అడ్డగోలుగా దోచుకుం టున్నారనే విమర్శ చక్కర్లు కొడుతున్నాయి. 128 ఫ్లాట్ నెంబర్ విషయానికొస్తే... సదరు నిర్మాణదా రుడు అధికారులను మేనేజ్ చేసినట్లు గతంలో వారే ప్రచారం చేసుకున్నారు. " తాము ఆల్రెడీ అధికారు లతో మాట్లాడుకున్నామని" ఇకపై మాకు ఎలాంటి భయం లేదన్నట్లు సమీప స్నేహితుల వద్ద వారు మాట్లాడినట్లు తెలుస్తోంది. ఈ రకంగా చూస్తే 128 లో సదరు సర్కిల్ 26 డిప్యూటీ కమిషనర్ కు, టౌన్ ప్లానింగ్ ఏసిపికి ముడుపులు గట్టిగానే అందే అనే ప్రచారం జరుగుతుంది. ఈ కారణం చేతనే అధికారులు ఆక్రమ నిర్మాణం పై తొంగి చూడాలంటే.. భయమేస్తుందట.





# కృష్ణమ్మ పరవళ్లు



**నంద్యాల:** మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. ఎగువన తుంగభద్ర ఆల్మట్టి డ్యామ్‌లో నుంచి వరద నీరు శ్రీశైలం జలాశయం లోకి వస్తోంది. శ్రీశైలం జలాశయంలోకి 2,44,017 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. సోమవారం పది రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా 10గేట్లు ఎత్తి 2,69,426 క్యూసెక్కుల నీటిని సాగం కు విడుదల చేస్తున్నారు. ఇలా పది గేట్లు ఎత్తడం ఈ సీజన్‌లో ఆరోసారి.జూరాల నుంచి 28 ,825 క్యూసెక్కుల నీరు, స్పీల్ వే నుంచి 1,97,026 క్యూసెక్కుల నీరు వస్తుంది. సుంకేశుల బ్యారేజ్‌ల నుంచి శ్రీశైలం ప్రాజెక్టులోకి 17916 క్యూసెక్కల నీరు, హంద్రీ నుంచి 250 క్యూసెక్కుల నీరు చేరుతుంది. విద్యుదుత్పత్తి ద్వారా ఏపీ, తెలంగాణ రాష్ట్రాలు 65, 556 క్యూసెక్కులను దిగువన సాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైల జలాశయంలో పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం జలాశయంలో 883.40 అడుగులు ఉన్నాయి. జలాశయంలో నీటి సామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా ప్రస్తుతం జలాశయంలో నీటి సామర్థ్యం 206.9734 టీఎంసీలుగా నమోదైంది. విద్యుత్ ఉత్పత్తికి కుడి ఎడమల నుంచి 65,556 క్యూసెక్కుల నీటిని సాగరకు విడుదల చేస్తున్నారు.ఏపీ జల విద్యుత్ కోసం 30,241 క్యూసెక్కుల నీటితో 14.432 మిలియన్ యూనిట్ల విద్యుత్తును జనరేట్ చేస్తున్నారు. తెలంగాణ ప్రాంతం నుంచి 35,315 క్యూసెక్కుల నీటిని జల విద్యుత్ కోసం వినియోగిస్తున్నారు. ఈ ప్రాంతం 16.732 మిలియన్ల యూనిట్ ను ఉత్పత్తి చేస్తున్నారు. గత జూలై నెల 4వ తేదీన ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు శ్రీశైలం జలాశయం నుంచి గంగ హారతి చేపట్టి కిందకి నీరు విడుదల చేశారు. తిరిగి రెండవసారి జూలై 20వ తేదీన 8 గేట్ల ఎత్తి కిందికి నీరు వదిలారు. ముచ్చటగా మూడోసారి ఆగస్టు నెలలో 12 వ తేదీన 10 రేడియల్ క్రస్ట్ గేట్లను 18 అడుగుల మేర ఎత్తి సాగరకు నీరు వదిలారు.నాలుగో సారి ఆగస్టు 29వ తేదీన 10 క్రస్ట్ గేట్లు 18 అడుగులు ఎత్తారు. ఐదో సారి తిరిగి ఈనెల 13వ తేదీన ఏడు గేట్ల ద్వారా సాగర్‌కు నీరు విడుదల చేశారు. తిరిగి ఆరోసారి ఆదివారం పది రేడియల్ క్రస్ట్ గేట్ల ద్వారా పది అడుగుల మేర 2,73,410 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్ కు వదులుతున్నారు. పది రేడియల్ క్రస్ట్ గేట్లెత్తడంతో పర్యాటకుల సందడి నెలకొంది. వివిధ వచ్చిన పర్యాటకులు శ్రీశైలం జల విద్యుత్ ప్రాజెక్టును తిలకిస్తూ సందడి చేశారు.

# ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో మంత్రి లోకేష్ భేటీ ఎందుకంటే



**అమరావతి, సెప్టెంబర్ 22:** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తో మంత్రి నారా లోకేష్ (సోమవారం) అసెంబ్లీలో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈనెల 25వ తేదీన జరుగనున్న మెగా డీఎస్సీ కార్యక్రమానికి పవన్‌ని ఆహ్వానించారు లోకేష్. ఈ కార్యక్రమంలో డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నామని తెలిపారు. గత అయిదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయకపోగా, మెగా డీఎస్సీని అడ్డుకునేందుకు ప్రత్యర్థులు దాదాపు 106 కేసులు వేశారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని లోకేష్ తెలిపారు. మెగా డీఎస్సీ వల్ల ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న నిరుద్యోగ టీచర్ల కలలు సాకారం అయ్యాయని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.మంత్రివర్గ ఉపసంఘం భేటీఅలాగే, అసెంబ్లీలోని లోకేష్ ఛాంబర్‌లో జీఎస్టీ సంస్కరణలపై మంత్రివర్గ ఉపసంఘం భేటీ అయింది. లోకేష్ నేతృత్వంలో మంత్రులు పయ్యావుల కేశవ్, వంగలపూడి అనిత, కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్ సమావేశమయ్యారు. అమల్లోకి వచ్చిన జీఎస్టీ సంస్కరణలతో ఏపీకి కలిగే లబ్ధి, తదితర అంశాలపై మంత్రులు చర్చించారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గి సామాన్యులకు కలుగుతున్న లబ్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే కార్యాచరణ చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకూ అవగాహన కార్యక్రమాలు చేపడదామని లోకేష్ దిశానిర్దేశం చేశారు.

# లేడీస్ హాస్టల్‌లో అర్ధరాత్రి ఘోరం




**గుంటూరు జిల్లా :**అశోక్‌నగర్‌లో విద్యార్థిని అనుమానాస్పద రీతిలో మృతి చెందడం కలకలం రేపుతోంది.. ఏలూరుకు చెందిన కావ్య ముక్కుకి క్లిప్ పెట్టి.., నోటికి ప్లాస్టర్ వేసుకుని సూసైడ్ చేసుకుంది. అశోక్‌నగర్‌లోని లేడీస్ హాస్టల్‌లో ఆదివారం అర్ధరాత్రి ఈ ఘటన జరిగింది. కావ్య నిన్న రాత్రి చివరిసారిగా తల్లిదండ్రులకు ఫోన్ చేసి మాట్లాడింది. అయితే, తన కుమార్తె ఆత్మహత్య చేసుకుందనే విషయంపై తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే.. శ్రావ్య కాలేజ్ లో ఇంజనీరింగ్ నాలుగో సంవత్సరం చదువుతోంది. ఈ క్రమంలోనే.. ఆమె బలవన్మరణానికి పాల్పడటం చర్చనీయాంశంగా మారింది..ఇదిలాఉంటే.. కావ్యది ఆత్మహత్యేనని పోలీసులు ప్రాథమికంగా గుర్తించారు. కావ్య ఆత్మహత్యకు కారణం ఏంటన్న దానిపై దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.. ఇంజినీరింగ్ విద్యార్థిని శ్రావ్య ఆత్మహత్య ఘటనపై విచారణ చేస్తున్నామని.. పట్టాభిపురం సీఐ గంగా వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. రూమ్మేట్‌తో తనకు ఆత్మహత్య చేసుకోవాలని ఉందని శ్రావ్య చెప్పినట్లు విచారణలో తేలిందన్నారు. నోటికి ప్లాస్టర్, ముక్కుకు క్లిప్ పెట్టుకుని ఆత్మహత్యకు పాల్పడిందని తెలిపారు. సాధారణంగా ఇలా ఆత్మహత్య చేసుకోవడం కష్టం.. కానీ శ్రావ్య అలాగే ఆత్మహత్య చేసుకుందని.. సీసీ ఫుటేజ్ పరిశీలిస్తున్నామని పోలీసులు తెలిపారు. కాగా.. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

# విజయవాడ ఉత్సవ్ నిర్వహణకు తొలగిన అడ్డంకులు.



**విజయవాడ :**దసరా శరన్నవరాత్రుల సందర్భంగా నిర్వహించనున్న విజయవాడ ఉత్సవ్‌కు ఆలయ భూములు వినియోగించుకుండా చూడాలని దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు డిస్మిస్ చేసింది. అవి వ్యవసాయ భూములైతే రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత ఆలయ అధికారులు చూసుకుంటారని జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇందులో మూడో వ్యక్తి అభ్యంతరాలు ఏంటని ప్రశ్నించింది.విజయవాడ సమీపంలోని గొల్లపూడిలో గొడుగుపేట శ్రీవేంకటేశ్వర స్వామి భూములను దేవాదాయ శాఖ ఇప్పటికే 56 రోజులకు గానూ విజయవాడ ఉత్సవన్ నిర్వాహకులైన సొసైటీ ఫర్ వైబ్రెంట్‌కు ఏపీ ప్రభుత్వం లీజుకు ఇచ్చింది. దీనికి సంబంధించిన మొత్తాన్ని దేవస్థానానికి ఉత్సవ్ నిర్వాహకులు చెల్లించారు. అయితే దేవాదాయ భూములను వ్యవసాయేతర అవసరాలకు ఉపయోగించడంపై ఇటీవల ఏపీ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై విచారించిన సింగిల్ బెంచ్.. విజయవాడ ఉత్సవ్‌పై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. దీనిపై నిర్వాహకులు మళ్లీ న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో సింగిల్ జడ్జి ఇచ్చిన ఉత్తర్వులపై సీజే ధర్మాసనం స్టే విధించింది. దీంతో హైకోర్టు ఉత్తర్వులపై జోక్యం చేసుకోవాలని పిటిషనర్ హైకోర్టును ఆశ్రయించాడు. ఆ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో సోమవారం విచారణకు వచ్చింది.ఆలయ భూములను కమర్షియల్‌గా వినియోగిస్తున్నారని విచారణ సందర్భంగా పిటిషనర్ న్యాయవాది తెలిపారు. వ్యవసాయ భూములను ఎగ్జిబిషన్ పేరుతో వాడటం నిబంధనలకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. ఎవరికీ సమస్యలు లేవని, కలెక్టర్‌ఏర్పాటైన సొసైటీ ఆ భూముల నిర్వహణ చూస్తోందని ప్రభుత్వం తరఫు న్యాయవాది ఆదినారాయణ తెలిపారు.

# గ్రంథాలయాల అభివృద్ధిపై స్పందించిన మంత్రి లోకేశ్



**అమరావతి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు మూడో రోజు కొనసాగుతున్నాయి. వ్యవసాయ రంగంతో పాటు పలు కీలక అంశాలపై చర్చ జరుగుతోంది. ఈ సందర్భంగా రాష్ట్రంలో గ్రంథాలయాల అభివృద్ధిపై శాసనసభ సభ్యులు మండలి బుద్ధ ప్రసాద్ ప్రశ్నించారు. ఈ విషయంపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. సెంట్రల్ లైబ్రరీ గురించి కూడా ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడిన విషయాన్ని పేర్కొన్నారు. స్పీకర్ కోరినట్టు వరల్డ్ క్లాస్ లైబ్రరీ ఉండాలని అన్నారు. కేవలం మౌలిక వసతులు మాత్రమే కాకుండా మ్యానుస్క్రిప్ట్స్‌ను కూడా డెవలప్ చేయాలని అన్నారు. ఏపిలో లైబ్రరీల కోసం శోభా డెవలపర్స్ 100 కోట్లు ఇచ్చారన్నారు. అనేక గ్రేడ్, జిల్లా లైబ్రరీలు ఉన్నాయని అన్నారు. అయితే, నేటి నుండి 24 నెలలు టార్గెట్ పెట్టుకుని సెంట్రల్ లైబ్రరీని ప్రారంభిద్దామని తెలిపారు. ఆయా లైబ్రరీల్లో మినిమమ్ బుక్స్ అన్నీ ఉండేలా చూస్తామని హామీ ఇచ్చారు. అన్ని లైబ్రరీలు ఇంటిగ్రేడ్ చేసి ఒక యాప్ ద్వారా వివరాలు ఇంట్లోనే కుర్చోని తెలుసుకునేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. 100 రోజుల్లో ఈ యాప్‌ను కూడా ప్రారంభిస్తామని మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారుజిల్లా గ్రంథాలయాలు 13 ఉన్నాయని, మరో 26 జిల్లా గ్రంథాలయాలను కూడా ఏర్పాటు చేస్తామని మంత్రి లోకేశ్ తెలిపారు. సెస్‌ను నేరుగా గ్రంథాలయాల అకౌంట్‌లో వేసేలా డిప్యూటీ సీఎం, మంత్రి నారాయణతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని అన్నారు. లైబ్రరీలకు స్టార్ రేటింగ్ ఇచ్చే విధానన్ని కూడా తీసుకొస్తామని తెలిపారు. కులం, మతం, ప్రాంతాలకు అతీతంగా అందరూ కలసి ఒక చోట చేరే ప్రాంతం లైబ్రరీ అని వ్యాఖ్యానించారు. పిల్లల్లో పుస్తకాలు చదవాలి అనే అలవాటు వస్తే ఫోన్లుకు దూరంగా ఉండే అవకాశం ఉంటుందని అన్నారు. పుస్తక పఠనం వల్ల ఎంత మార్పు వస్తుందో దేవాన్ష్‌లో తాను చూశానని అన్నారు. చిన్నప్పుడు తాను లైబ్రరీకి వెళ్లే వాడినని గుర్తు చేసుకున్నారు. తన తనయుడు దేవాన్ష్ ఎప్పుడూ పుస్తకాలు చదువుతాడని తెలిపారు. బ్రాహ్మణి లండన్‌లో అయిదు పుస్తకాలు కొంటే వాటిని అయిదు రోజుల్లో దేవాన్ష్ చదివేశాడని అన్నారు.ఇక 175 నియోజకవర్గాల్లో మోడల్ లైబ్రరీలు ఉండాలని మంత్రి లోకేశ్ అన్నారు. మోడల్ లైబ్రరీ మంగళగిరిలో పెడుతున్నామని చెప్పారు. స్పీకర్‌ను లైబ్రరీ ప్రారంభోత్సవానికి పిలుస్తామని చెప్పారు. ఎండాకాలం సెలవుల్లో ఎలాంటి యాక్టివిటీస్ పెట్టాలనే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నా మని అన్నారు. పిల్లలతో కార్టూన్ మేకింగ్ యాక్టివిటీ చేయించాల నుకుంటున్నట్టు తెలిపారు. గతంలో గ్రంథాలయాలను నిర్లక్ష్యం చేశారని విమర్శలు చేశారు. అయితే, సభికుల సూచనలతో లైబ్రరీలను దేశానికి మోడల్‌గా చేయాలంటున్నట్టు తెలిపారు.

# ఏపీ మెట్రో రైలు టెండర్లపై కీలక నిర్ణయం



**అమరావతి:** విజయవాడ, విశాఖ మెట్రో రైల్ టెండర్లలో పాల్గొనేందుకు జాయింట్ వెంచర్స్‌కు అవకాశం ఇస్తున్నట్లు ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ ఎన్పీ రామకృష్ణా రెడ్డి తెలిపారు. గరిష్టంగా 3 కంపెనీలు కలిసి జేవీగా టెండర్లు వేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రీ-బిడ్ మీటింగ్‌కు హాజరైన కాంట్రాక్ట్ సంస్థల నుంచి వచ్చిన వినతిపై ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పారు. ఈ మేరకు ఆయన (సోమవారం) మీడియాతో మాట్లాడారు..ఈ నిర్ణయం వల్ల ఎక్కువ కంపెనీలు టెండర్లలో పాల్గొనే అవకాశం ఉంటుందని ఎండీ ఎన్పీ రామకృష్ణా రెడ్డి స్పష్టం చేశారు. పనులను చిన్న చిన్న ప్యాకేజీలుగా విభజించడం వల్ల ప్రాజెక్ట్ ఆలస్యం కావడంతో పాటు నిర్మాణ వ్యయం భారీగా పెరిగిపోతుందని తెలిపారు. ఇతర మెట్రో ప్రాజెక్ట్‌ల అధ్యయనం తర్వాత పనులను చిన్న ప్యాకేజిలుగా విభజించకూడదని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన చెప్పుకొచ్చారు.రెండు ప్రాజెక్టులు రికార్డ్ టైమ్‌లో పూర్తి చేసి నిర్మాణ వ్యయం తగ్గించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. ఫేజ్ -1 విశాఖలో 46.23 కి.మి, విజయవాడలో 38 కి.మిల మెట్రో సివిల్ పనులకు అంతర్జాతీయ టెండర్లు పిలిచామని చెప్పారు. విశాఖ మెట్రో టెండర్లకు అక్టోబర్ 10, విజయవాడ మెట్రో టెండర్లకు అక్టోబర్ 14వ తేదీల వరకు గడువు పొడిగించినట్లు రామకృష్ణా రెడ్డి వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో భాగంగా మెట్రో రైలు మంజూరైన సంగతి తెలిసిందే. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వలేదు కాబట్టి విశాఖ మెట్రో రైలుకు వంద శాతం నిధులు ఇవ్వాలని సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నారు. దీనిపై కేంద్ర పెద్దలు తర్జనభర్జన పడుతున్నారు. ఈ నేపథ్యంలో కేంద్రం నుంచి గ్రీన్‌సిగ్నల్ లభించేంత వరకూ ప్రాజెక్టును పెండింగ్‌లో ఉంచకుండా ముందుకు నడిపించాలని రాష్ట్ర ప్రభుత్వం అమరావతి మెట్రో రైలు కార్పొరేషన్ లిమిటెడ్ ద్వారా మొదటి దశ పనులకు టెండర్లను ఆహ్వానించింది.

# దుర్గమ్మను దర్శించుకున్న హోంమంత్రి.



**విజయవాడ, సెప్టెంబర్ 22:** ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నారు. తొలిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్శనమిస్తున్న అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. హోంమంత్రి వంగలపూడి అనిత దుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా హెంమంత్రికి ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికారు. దసరా ఉత్సవ ఏర్పాట్లపై క్యూ లైన్లో భక్తులను అడిగి తెలుసుకున్నారు మంత్రి. దర్శనానంతరం హోంమంత్రి అని మీడియాతో మాట్లాడుతూ.. శ్రీ బాలాత్రిపుర సుందరీ దేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు.దుర్గమ్మ దయ అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఉత్సవాల ఏర్పాట్లు చాలా బాగున్నాయన్నారు. సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు ఉన్నాయని తెలిపారు. పాలనలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌కు శక్తి, మంచి ఆరోగ్యం ఇవ్వాలని దుర్గమ్మను కోరుకున్నట్లు చెప్పారు. ప్రజలకు మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వం మరో 20 ఏళ్ల పాటు ఉండాలని దుర్గమ్మను కోరుకున్నాట్లు తెలిపారు. రాష్ట్రంపై సైకోల కళ్ళు పడకూడదని దుర్గమ్మను వేడుకున్నానని హోంమంత్రిర వంగలపూడి అనిత పేర్కొన్నారు.సామాన్య భక్తులకే పెద్దపేట: మంత్రి ఆనం%మరోవైపు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి కూడా దుర్గమ్మను దర్శించుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. దుర్గమ్మ వారి దర్శనం ఘనంగా జరిగిందన్నారు. అమ్మవారి దర్శనాలు ప్రారంభం అయ్యాయని తెలిపారు. ప్రభుత్వం ఆదేశాల అనుసరం ఉత్సవాలకు ఏర్పాట్లు మంచిగా చేశారని చెప్పుకొచ్చారు. వర్షాలు పడటం శుభ పరిణామన్నారు. 11 రోజుల పాటు ఉత్సవాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని.. అన్ని శాఖల సమన్వయంతో దసరా ఉత్సవాలు జరుగుతున్నాయని చెప్పారు. తొలి రోజు కాస్త ఒత్తిడి ఉంటుందని.. భక్తులు అందరికీ బంగారు వాకిలి వరకే దర్శనం ఏర్పాటు చేశారన్నారు. వీఐపీలకు టైమ్ స్లాట్ ఏర్పాటు చేశామన్నారు.సామాన్య భక్తులకు పెద్ద పీట వేస్తున్నామని మంత్రి వెల్లడించారు. ఉత్సవాలో పాల్గొనే అధికారులు అందరూ సంప్రదాయ దుస్తులోనే విధులు నిర్వహించాలని చెప్పారు. అన్నప్రసాదం, లడ్డు కౌంటర్ లో ఎటువంటి ఇబ్బంది లేదని తెలియజేశారు. భక్తుల అభిప్రాయం తీసుకున్నామని.. అందరూ సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. 29వ తేదీ రాష్ట్ర ప్రభుత్వం తరుపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పిస్తారన్నారు. అందుకు తగిన ఏర్పాట్లు కూడా పరిశీలించటం జరిగిందని అన్నారు. విజయవాడ ఉత్సవ్‌కు ఇంద్రకీలాద్రిపై జరిగే ఉత్సవాలకు ఎటువంటి ఇబ్బంది లేదని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.

# టిడ్కో ఇళ్ల పరిస్థితిపై అసెంబ్లీలో మంత్రి నారాయణ



అమరావతి, సెప్టెంబర్ 22: ఏపీ అసెంబ్లీల్లో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్రంలో టిడ్కో ఇళ్ల పరిస్థితిపై పలువురు ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నకు మంత్రి నారాయణ సమాధానం ఇచ్చారు. వచ్చే జూన్ నెలాఖరులోపు 2,61,640 టిడ్కో ఇళ్లను పూర్తి చేసేలా ముందుకెళ్తున్నామని తెలిపారు. ఎక్కడైనా పూర్తయిన ఇళ్లను ప్రతి శనివారం లబ్దిదారులకు అప్పగించాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశాలిచ్చామని అన్నారు. మొత్తం ఇళ్ల నిర్మాణంతో పాటు మౌళిక వసతులకు, కాంట్రాక్టర్ల పెండింగ్ బకాయిలకు కలిపి రూ.7280 కోట్లు అవసరమన్నారు.ఈ నిధులను హడ్కో ద్వారా, వివిధ బ్యాంకుల నుంచి లోన్‌లు సేకరిస్తున్నట్లు వెల్లడించారు. 2014-19లో కేంద్ర ప్రభుత్వం 7,01,481 టిడ్కో ఇళ్లను ఏపీకి కేటాయించిందని గుర్తుచేశారు. వీటిలో 5 లక్షల ఇళ్ల నిర్మాణానికి పాలనా అనుమతులు తీసుకుని టెండర్లు పిలిచామన్నారు. గత ప్రభుత్వం వీటిని 2,61,640 కు తగ్గించడమే కాకుండా...ఇళ్లను కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. అంటే మొత్తంగా 4,39,841 ఇళ్లను రద్దు చేసేసిందని మండిపడ్డారు. గత ప్రభుత్వం టిడ్కో ఇళ్లలో అనేక అవకతవకలకు పాల్పడిందని మంత్రి ఆరోపించారు.39,520 మంది లబ్దిదారులకు అర్హత లేదని పక్కన పెట్టేసిందన్నారు. ఇళ్లకు పార్టీ రంగులు వేసి కాంట్రాక్టర్లకు బిల్లులు కూడా ఇవ్వలేదని సభలో తెలిపారు. ఇళ్లు ఇవ్వకుండానే లబ్దిదారుల పేరు మీద బ్యాంకు లోన్‌లు తీసుకుందని మండిపడ్డారు. ఈ లోన్‌లు చెల్లించేందుకు ఈ ప్రభుత్వం రూ.140 కోట్లు బ్యాంకు లకు చెల్లించిందని మంత్రి నారాయణ సభలో వెల్లడించారు.

# రైతులను ఐదేళ్లు పట్టించుకోలేదు



**అమరావతి, సెప్టెంబర్ 22 :** అసెంబ్లీలో వ్యవసాయ రంగంపై స్వల్పకాలిక చర్చ జరిగింది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సమాధానం ఇచ్చారు. ఎరువులు, యూరియా సమస్యలను అధిగమించామని తెలిపారు. యూరియాపై రైతులకు ఎలాంటి ఆందోళన అవసరం లేదని చెప్పుకొచ్చారు. 7.86 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంచామని తెలిపారు.ఇప్పటికే 6.90 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేశామని స్పష్టం చేశారు. ఇంకా 97 వేల మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీకి సిద్ధంగా ఉందని వెల్లడించారు. రైతు సేవా కేంద్రాల్లో 70 శాతం యూరియా పంపిణీ చేస్తున్నామని వివరించారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రబీపంటకు పైసా కూడా బీమా ఇవ్వలేదని విమర్శించారు.డ్రిప్, స్ప్రింక్లర్ల వినియోగంలో కేంద్రం మనకు అవార్డు ఇచ్చిందని గుర్తుచేశారు. డ్రిప్, స్ప్రింక్లర్లు కావాలని కోరిన వారికి 24 గంటల్లోగా ఇస్తున్నామని తెలిపారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాలని అన్నదా తలు అనేక ప్రాంతాల్లో నానో యూరియా వాడి అధిక దిగుబడు లు తెస్తున్నారని చెప్పుకొచ్చారు. ఐదేళ్లపాటు జగన్ ప్రభుత్వం వ్యవసాయశాఖకు పట్టించకోలేదని ధ్వజమెత్తారు. గత వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయశాఖకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధుల రూపాయి కూడా వాడలేదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర పథకాలన్నీ వాడుకు ంటున్నామని ఉద్ఘాటించారు. రైతులకు అన్ని రకాలుగా మేలు చేస్తున్నామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# ప్రభాకర్ బెయిల్ రద్దుపై సుప్రీం ఏం తేల్చిందంటే



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22:** తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, తెలంగాణ మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు ముందస్తు బెయిల్ రద్దుపై (సోమవారం) సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. ప్రభాకర్ బెయిల్ రద్దు చేయాలని కోరుతూ సుప్రీంలో తెలంగాణ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై న్యాయస్థానంలో విచారణ జరుగగా.. తదుపరి విచారణను సుప్రీం ధర్మాసనం అక్టోబర్ 8కి వాయిదా వేసింది. తెలంగాణ ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహత్, సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. ప్రభాకర్ రావు మధ్యంతర బెయిల్ రద్దు చేయాలని కోరారు.తెలంగాణ ప్రభుత్వం తరపు న్యాయవాదుల వాదనలు ఇవే..అమెరికాలో ప్రభాకర్ రావు ఉన్నప్పుడు ఆయన నివాసంలో ఉన్న ల్యాప్ టాప్‌లో ఆధారాలు ధ్వంసం చేశారని తెలిపారు. ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్‌లో తేదీలతో సహా ఉందని.. మొత్తం డేటాను రీసెట్ చేశారన్నారు. జడ్జీలు, రాజకీయ నాయకులు, జర్నలిస్ట్ ఫోన్లు ట్యాపింగ్ చేశారని కోర్టుకు తెలియజేశారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ఈ కేసు నమోదు చేయలేదన్నారు. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ జరుగుతుందని తెలంగాణ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు.ప్రభాకర్ రావు తరపు న్యాయవాది వాదనలుప్రభాకర్ తరపున న్యాయవాది వాదనలు వినిపించారు. ఈ కేసులో ఇప్పటికే ప్రభాకర్ రావును 15 సార్లు సిట్ విచారించిందని కోర్టుకు తెలియజేశారు. ఎమ్మెల్యేను, ఎంపీలను ముందు పెట్టి ఫోన్ ట్యాపింగ్ చేసింది ఇతనేనా అని అడుగుతున్నారని న్యాయవాది చెప్పారు. వాదనలు విన్న సుప్రీం కోర్టు.. అక్టోబర్ 8వ తేదీ లోపు రిజెండర్ ఫైల్ చేయాలని ప్రభాకర్ రావు తరపు న్యాయవాదిని ఆదేశించింది.

# సిందూర్ పార్ట్-2 పాక్ తీరుపై ఆధారపడి ఉంటుంది



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22:** : సిందూర్ పార్ట్ 2.. పాక్ తీరుపై ఆధారపడి ఉంటుందని కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని తెలిపారు. కేవలం తాత్కాలికంగానే నిలిపివేశామని చెప్పారు. పాక్ ఉగ్ర కార్యకలాపాలు కొనసాగిస్తే.. ఆ దేశానికి తగిన విధంగా బదులిస్తామని హెచ్చరించారు. మొరాకో పర్యటనలో భాగంగా అక్కడి ప్రవాస భారతీయులతో ముచ్చటించారు. అనంతరం ఆయన (సోమవారం) మీడియాతో మాట్లాడారు. ఉగ్రవాదులకు మద్దతిస్తోన్న పాకిస్థాన్‌కు గట్టిగా బుద్ధి చెప్పామని రాజ్‌నాథ్‌సింగ్ గుర్తు చేశారు. ఉగ్రవాదులు దేశంలోకి చొరబడి మతం అడిగి మరీ పౌరులను చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. మతం చూసి వారిని మట్టుబెట్టలేదు. వారు చేసిన పనులు చూసి చంపేశామని స్పష్టం చేశారు. పహల్గాం ఘటన తర్వాత త్రివిధ దళాల అధిపతులతో సమావేశం జరిగినట్లు చెప్పారు. ఆ సమావేశంలో తను ఒకే ఒక ప్రశ్న అడిగినట్లు చెప్పుకొచ్చారు. ఒకవేళ ప్రభుత్వం ఆమోదం తెలిపితే.. ఆపరేషన్‌కు మీరు సిద్ధమా..? అని ప్రశ్నించానని చెప్పారు. వారు నిమిషం ఆలస్యం చేయకుండా సిద్ధంగా ఉన్నామని చెప్పారని హర్షం వ్యక్తం చేశారు. దీంతో ప్రధాని మోదీ సైన్యానికి పూర్తి స్వేచ్ఛనిచ్చారని రాజ్‌నాథ్ సింగ్ వివరించారు.కేవలం సరిహద్దుల్లోనే కాదు.. భూభాగంలో 100 కిలోమీటర్లు లోపలికి వెళ్లి ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేసినట్లు రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఆ దాడుల్లో మసూద్ అజార్ కుటుంబం చెల్లాచెదురైందని తెలిపారు. ఆ విషయాన్ని తాజాగా.. జైషే ఉగ్ర నాయకులే అంగీకరించి నట్లు చెప్పారు. పాకిస్థాన్ వేడుకోవడం వల్లే కాల్పుల విరమణకు అంగీకరించామని అన్నారు. స్నేహితులు మారొచ్చు గానీ.. పొరుగువారు ఎప్పటికీ మారరు అని వాజ్‌పేయి చెబుతుండేవా రని గుర్తు చేశారు. అందుకే వారిని సరైన మార్గంలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పుకొచ్చారు. ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తుతానికి నిలిపివేసినట్లు ప్రకటించారు. అది ఎప్పుడైనా మళ్లీ మొదలవ్వొచ్చు అని స్పష్టం చేశారు. సిందూర్ పార్ట్ 2, పార్ట్ 3 అనేది పాక్ చర్యలపై ఆధారపడి ఉంటుందన్నారు. పాక్ మళ్లీ ఉగ్ర కార్యకలాపాలు కొనసాగిస్తే.. తగినవిధంగా బుద్ధి చెప్పడానికి భారత్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని రాజ్‌నాథ్ సింగ్ హెచ్చరించారు.

# నవంబర్ 5 నుంచి 15 వరకు
## మూడు విడుతల్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు



**న్యూఢిల్లీ:** బీహార్‌లో అసెంబ్లీ గడువు మరో రెండు నెలల్లో ముగియనుంది. దీంతో ఎన్నికల ఏర్పాట్లను కేంద్ర ఎలక్షన్ కమిషన్ ఏర్పాట్లు ముమ్మరం చేసింది. ఛాత్ పూజా సంబురాలు ముగిన తర్వాత ఎన్నికల ప్రక్రియ చేపట్టాలనే యోచనలో ఉన్న ఈసీ.. నవంబర్ 5 నుంచి 15 వరకు మూడు దశల్లో నిర్వహించనున్నట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. గతంలోలానే ఈ సారి కూడా మూడు దశల్లో ఎలక్షన్లను నిర్వహించనున్నట్లు ఇండియా టుడే వర్గాలు వెల్లడించాయి. వచ్చే వారం సీఈసీ జ్ఞానేశ్ కుమార్ బీహార్‌లో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ఏర్పాట్లను పరిశీలిస్తారు. అనంతరం అక్టోబర్ మొదటి వారంలో ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించే అవకాశం ఉందని పేర్కొంది.బీహార్ అసెంబ్లీ కాలపరిమితి నవంబర్ 22వ తేదీన ముగుస్తుంది. అప్పటిలోగా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. అయితే ఈసీ చేపట్టిన ఓటర్ల జాబితా సంస్కరణలు వివాదాస్పదయ్యాయి. సుమారు 65 లక్ష మందికిపైగా ఓటర్లను జాబితా నుంచి తొలగించింది. సెప్టెంబర్ 30న ఓటర్ల తుది జాబితా ప్రకటించనుంది. అయితే ఈసీ చర్యలపై సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. తుది జాబితా చట్టవ్యతిరేకంగా ఉన్నట్లయితే మొత్తం ఓటరు లిస్టును రద్దు చేస్తామని స్పష్టం చేసింది.కాగా, 2020లో కూడా బీహార్ ఎన్నికలు మూడు దశల్లో జరిగాయి. మొత్తం 243 స్థానాల్లో అక్టోబర్ 28న 71 చోట్ల, నవంబర్ 3న 94 సీట్లలో, నవంబర్ 7న 78 స్థానాల్లో పోలింగ్ నిర్వహించారు. ఫలితాలను నవంబర్ 10న వెల్లడించారు. బీజేపీ నాయకత్వంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి రాగా, ఆర్జేడీ నేతృత్వంలోని ఇండియా కూటమి ప్రతిపక్షానికే పరిమితమైంది.

# ఉత్తర్ ప్రదేశ్‌లో పోలీసు రికార్డులు, పబ్లిక్ స్థలాల్లో కుల ప్రస్తావనల నిషేధం



**లక్నో (ఉత్తరప్రదేశ్), సెప్టెంబర్ 22:** ఉత్తర్ ప్రదేశ్ లోని యోగి ప్రభుత్వం అలహాబాద్ హైకోర్టు ఆదేశాలఅమలు చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కుల వివక్షకు అడ్డుకట్ట వేయడానికి పోలీసు రికార్డులు, పబ్లిక్ స్థలాల్లో కుల ప్రస్తావన పూర్తిగా నిషేధించింది. ఈ మేరకు (సోమవారం) రాష్ట్ర కేంద్ర సచివాలయం ఆదేశాలు జారీ చేసింది. ఇకపై ఎఫ్ఐఆర్‌లు, అరెస్ట్ మెమోలు, ఇతర పోలీసు డాక్యుమెంట్లలో కుల ప్రస్తావనలు ఉండకూడదని, గుర్తింపునకు తల్లిదండ్రుల పేర్లను మాత్రమే ఉపయోగించాలని సూచించారు.పోలీసు స్టేషన్లు, వాహనాలు, సైన్‌బోర్డులపై ఉన్న కుల చిహ్నాలు, స్లోగన్‌లు, ప్రస్తావనలను వెంటనే తొలగించాలని కూడా ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. అంతేకాకుండా, కుల ఆధారిత ర్యాలీలు నిషేధించారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ఉల్లంఘనలను కఠినంగా పరిశీలించాలని పోలీసులకు సూచనలు జారీ చేశారు అయితే, షెడ్యూల్డ్ కులాలు షెడ్యూల్డ్ ట్రైబ్స్ (అత్యాచారాల నివారణ) చట్టం కింద వర్గీకరించబడిన కేసుల్లో కుల గుర్తింపు చట్టపరంగా అవసరం కావున దీనికి మినహాయింపు ఇచ్చారు. ఈ ఆదేశాల అమలుకు స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌లు పోలీసు మాన్యువల్‌లలో సవరణలు చేస్తామని యూపీ ప్రభుత్వం తెలిపింది.ఇలా ఉండగా, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ రోజు గోరఖ్‌పూర్‌లో జనతా దర్శన్ నిర్వహించి, ప్రజల ఫిర్యా దులు విని, వారి అభ్యర్థనలు స్వీకరించారు. అలాగే, శారదీయ నవరాత్రి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి తల్లి జీవితం సంతోషం, ఆరోగ్యం, సమృద్ధితో వర్ధిల్లాలని సీఎం ఆకాంక్షించారు.

# పాక్ దళాల వైమానిక దాడులు సొంత ప్రజలే బలి



**పాక్ :** పాక్ పాలకులు మరో దారుణానికి తెగబడ్డారు. ఉగ్రవాద ఏరివేత చర్యల పేరిట యుద్ధ విమానాలతో బాంబుల వర్షం కురిపించడంతో ఏకంగా 30 మంది సామాన్య ప్రజలు కన్నుమూశారు. మృతుల్లో చిన్నారులు కూడా ఉన్నారుఖైబర్ పాఖ్‌తూన్‌ఖ్వా ప్రావిన్స్‌లో షాఫ్తూన్ తెగ ప్రజలు అత్యధికంగా ఉండే మాట్రే దారా గ్రామంపై ఈ దాడి జరిగింది. సోమవారం తెల్లవారుజామును సుమారు 2 గంటల సమయంలో జేఎఫ్-17 విమానాలు ఎల్ఎస్-6 బాంబులతో దాడులు చేసి అమాయకుల ప్రాణాలు పొట్టనపెట్టుకున్నాయి. దాడుల కారణంగా ఆ గ్రామం ధ్వంసమైపోయింది. ఈ దాడుల్లో అనేక మంది గాయాల పాలయ్యారు. అయితే, పూర్తి వివరాలు ఇంకా అందాల్సి ఉంది గ్రామంలో దాక్కున్న తెహ్రీక్ ఏ పాకిస్థాన్ సంస్థ ఉగ్రవాదులను ఏరివేసేందుకు పాక్ ఈ దాడి చేసిందని స్థానిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అయితే, ఈ దాడి బాధితులందరూ సామాన్యులేనని తెలిపింది. పర్వత ప్రాంతమైన ఖైబర్ పాఖ్‌తూన్‌ఖ్వా ప్రావిన్స్‌లో ఇటీవల పాక్ దళాలు ఉగ్రవాదుల ఏరివేత పేరిట పలు దాడులు చేశాయి . నిఘా వర్గాలు డేరా ఇస్మయిల్ ఖాన్ జిల్లాలో జరిపిన దాడిలో ఆదివారం ఏడుగురు టెర్రరిస్టులు మృతి చెందినట్టు పాక్ ఒక ప్రకటనలో తెలిపింది. ఇక సెప్టెంబర్ 13-14 మధ్య ఇదే ప్రావిన్స్‌లో జరిగిన దాడుల్లో సుమారు 31 టీటీపీ ఉగ్రవాదులు హతమయ్యారు. అఫ్ఘానిస్థాన్ సరిహద్దులోని పాక్ ప్రావిన్స్‌ల్లో ఇటీవల ఉగ్రవాద కార్యకలాపాలు పెరిగాయి

# విజయ్ సభలకు వచ్చే ప్రజలంతా ఓట్లు వేయరు: కమల్ హాసన్




**చెన్నై :**బహిరంగ సభలకు, సమావేశాలకు వచ్చే జనమంతా కచ్చితంగా ఓట్లు వేయరని ఎంఎన్ఎం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు కమల్ హాసన్ అన్నారు. టీవీకే అధ్యక్షుడు విజయ్‌కు మాత్రమే కాదని, అందరికీ వర్తిస్తుందని తెలిపారు. తమిళనాడులోని చెన్నైలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.“విజయ్?ను చూడటానికి సభలకు వచ్చే జనం ఓటే వేయ్యారు. కచ్చితంగా ఆ జనసమూహం ఓటింగ్?గా మారదు. ఇది అందరి నాయకులకు వర్తిస్తుంది. విజయ్?కే కాదు నాతో సహా దేశంలోని నేతలందరికీ వర్తిస్తుంది” అని కమల్ హాసన్ తెలిపారు. అయితే కొత్తగా రాజకీయాల్లోకి ప్రవేశించిన విజయ్?కు ఏం సలహా ఇస్తారని విలేకర్లు ప్రశ్నించారు. అందుకు సరైన మార్గంలో ధైర్యంగా ముందుకు సాగుతూ ప్రజలకు సేవ చేయాలని అన్నారు. ఇదే విషయాన్ని నాయకులందరికీ తను చేసే విజ్ఞప్తి అని చెప్పారు.ఇది కేవలం రాజకీయ నేతలే కాదు, సినిమాల్లో కూడా ఇలాంటి విమర్శలు ఎదురవుతాయని కమల్ హాసన్ అన్నారు. అప్పుడే అడుగుపెట్టిన వారిని కూడా విమర్శలు వదలవని పేర్కొన్నారు సెప్టెంబర్ 20న తిరువారూర్?లో జరిగిన ఓ సభలో విజయ్ మాట్లాడుతూ ఒక అనుమానం వ్యక్తం చేశారు. ‘సభకు వచ్చే జనాలంతా ఓట్లేయరని అంతా అంటున్నారు. అది నిజమా?’ అని అడిగారు. దానికి అక్కడున్న జనమంతా విజయ్ అని నినదించారు. పరోక్షంగా తాము విజయ్‌కు ఓటేస్తామని వారు చెప్పారు. అందుకు టీవీకే చీఫ్ కృతజ్ఞతలు తెలియజేశారు.అయితే వచ్చే ఏడాదిలో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. తమిళిగ వెట్రి కళగం పేరుతో రాజకీయ పార్టీని విజయ్ ఏర్పాటు చేశారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్రవ్యాప్తంగా సమావేశాలు నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల మదురైలో జరిగిన సమావేశంలో విజయ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో టీవీకే, డీఎంకే మధ్య ప్రధాన పోటీ ఉంటుందని అన్నారురాష్ట్రంలో బీజేపీ అడుగుపెట్టలేదని విమర్శించారు. కాగా అసెంబ్లీ ఎన్నికల్లో బరిలోకి దిగుతున్న విజయ్, ప్రజలకు చేరువయ్యేందుకు ర్యాలీలు నిర్వహిస్తున్నారు. తమిళనాడు రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు చేస్తూ, ఓటర్లను కలుస్తున్నారు. తద్వారా తమ పార్టీకి ప్రజల నుంచి బలమైన మద్దతు పొందడానికి ప్రయత్నించనున్నారు.

# మీరు వాడుతున్న విదేశీ వస్తువులను వదిలేస్తారా





**న్యూఢిల్లీ :**ప్రధాని నరేంద్రమోదీ జాతిని ఉద్దేశించి చేసిన ప్రసంగంలో స్వదేశీ వస్తువులనే వినియోగించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. దీనిపై ఆమ్‌ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. స్వదేశీ వస్తువులను వినియోగించాలని ప్రజలకు పిలుపు ఇవ్వడానికి ముందు మీరు దాన్ని ఆచరించి చూపాలని వ్యాఖ్యానించారు. ఇప్పుడు మీరు వాడుతున్న విదేశీ వస్తువులను బహిష్కరిస్తారా..? అని ప్రశ్నించారు.ఈ మేరకు ఆయన తన అధికారిక సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో ఒక పోస్టు పెట్టారు. ‘ప్రధాని గారూ, ప్రజలు స్వదేశీ వస్తువులను వినియోగించాలని మీరు కోరుతున్నారు. మీరు మీకుగా స్వదేశీ వస్తువులను వినియోగించడం మొదలుపెడుతారా..? మీరు రోజూ తిరుగుతున్న విదేశీ విమానాన్ని వదిలేస్తారా..? రోజంతా మీరు వినియోగిస్తున్న విదేశీ వస్తువులను విడిచిపెడుతారా..?’ అని ప్రశ్నించారు.అంతేగాక.. ‘దేశంలో ఉన్న నాలుగు అమెరికా కంపెనీలను మీరు మూసేస్తారా..? డొనాల్డ్ ట్రంప్ భారత్‌ను, భారత ప్రజలను రోజూ అవమానిస్తున్నారు. మీరు ఏమీ చేయలేరా..? ప్రజలు వారి ప్రధాన మంత్రి నుంచి చర్యలు కోరుకుంటున్నారు. ఉపదేశాలు కాదు’ అని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. అంతకుముందు ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ కూడా ప్రధాని స్వదేశీ వ్యాఖ్యలపైచేశారు.ప్రధాని నరేంద్రమోదీ ఇటలీ అద్దాలు, స్విట్జర్లాండ్ గడియారం, అమెరికా ఫోన్, జర్మనీ కార్లు, విదేశీ బ్రాండ్లకు చెందిన దుస్తులు, ఇతర వస్తువులను వాడుతున్నారని.. కానీ ప్రజల ఇప్పటికీ ఆయన స్వదేశీ వస్తువులనే వాడాలని చెబుతున్నారని సంజయ్ సింగ్ విమర్శించారు.

# బాంబులతో పాకిస్థాన్ ఎయిర్ ఫోర్స్ అటాక్



**ఇస్లామాబాద్ :** ఖైబర్ ఫక్తునఖ్వా ప్రావిన్సులో ఓ గ్రామంపై పాకిస్థాన్ వైమానిక దళందాడి చేసింది. ఆ దాడిలో సుమారు 30 మంది గ్రామస్థులు మరణించినట్లు తెలుస్తోంది. సోమవారం తెల్లవారుజామున 2 గంటలకు ఈ అటాక్ జరిగినట్లు అధికార వర్గాలు వెల్లడిస్తున్నాయి. పాకిస్థాన్ యుద్ధ విమానాలు 8 ఎల్ఎస్-6 బాంబులను తిరహ్ లోయలో ఉన్న మాత్రే దారా గ్రామంపై జార విడిచింది. ఆ బాంబుల వల్ల భారీగా ప్రాణ నష్టం జరిగినట్లు తెలుస్తోంది. అనేక మంది గాయపడినట్లు స్థానిక మీడియా పేర్కొన్నారు.బాంబులు జారవిడిచిన ప్రాంతం నుంచి అనేక ఫోటోలు, వీడియోలు వైరల్ అవుతున్నాయి. చాలా హృదయవిదారకర పరిస్థితి అక్కడ ఉన్నది. చిన్నారుల మృతదేహాలను కూడా పడి ఉన్నట్లు గుర్తించారు. శిథిలాల కింద చిక్కుకున్న వారి కోసం గాలింపు ప్రక్రియ కొనసాగుతున్నది. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.గతంలో కూడా ఖైబర్ ప్రావిన్సులో కౌంటర్ టెర్రరిజం కార్యకలాపాలను నిర్వహించారు. అనేక మంది పౌరులు అక్కడ ఆ దాడుల్లో ప్రాణాలు కోల్పోతూనే ఉన్నారు. పాకిస్థాన్‌లో ఇటీవల ఉగ్రవాద కార్యకలాపాలు ఎక్కువయ్యాయి. పాకిస్థాన్ ఇన్‌స్టిటయూట్ ఫర్ కాన్ఫ్లిక్ట్ అండ్ సెక్యూర్టీ స్టడీస్ నివేదిక ప్రకారం ఉగ్ర దాడులు 42 శాతం పెరిగాయి. జనవరి నుంచి ఇప్పటి వరకు 74 సార్లు ఉగ్రదాడి జరిగినట్లు డేటా చెబుతున్నారు. వాటిల్లో 90 మంది మరణించారు. అయితే ఉగ్రవా ద ప్రభావిత ప్రావిన్సుల్లో ఖైబర్ ఫక్తున్‌ఖ్వా మొదటి స్థానంలో, బలోచిస్తాన్ రెండో స్థానంలో ఉన్నాయి.

# అబూజ్‌మడ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్



**ఛత్తీస్‌గఢ్:** నారాయణపూర్ జిల్లాలోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో సోమవారం భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎన్‌కౌంటర్ జరిగింది. సంఘటనా స్థలం నుంచి ఇద్దరు మావోల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే, ఏకే47లతో సహా పెద్ద మొత్తంలో ఆయుధాలు, పేలుడు పదార్థాలను స్వాధీనంచేసుకున్నారు. ఛత్తీస్‌గఢ్ %-% మహారాష్ట్ర సరిహద్దులోని అజూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ జరిగిందని పోలీసులు అధికారులు తెలిపారు. ఉదయం నుంచి కొనసాగుతోందని పేర్కొన్నారు.మావోయిస్టుల సంచారంపై సమాచారం అందడంతో భద్రతా బలగాలు సంఘటనా స్థలానికి చేరుకొని సెర్చ్ ఆపరేషన్ ప్రారంభించాయి. ఈ క్రమంలో భద్రతా బలగాలను గమనించిన మావోయిస్టులు వారిపై కాల్పులు జరిపారు. ఇప్పటి వరకు ఇద్దరు మావోల మృతదేహాలతో పాటు ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఒక %ూఖ%-47 రైఫిల్, ఇతర ఆయుధాలు, పెద్ద మొత్తంలో పేలుడు పదార్థాలు, మావోయిస్టు సాహిత్యం, ప్రచార సామగ్రి, రోజువారీ ఉపయోగించే వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. కాల్పుల్లో చనిపోయిన మావోయిస్టులను గుర్తించే ప్రక్రియ కొనసాగుతోందని.. సెర్చ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని పోలీసు అధికారులు వివరించారు.

# తెలంగాణ పూల జాతర !

తెలంగాణ వ్యాప్తంగా బతుకమ్మ వేడుకులు ప్రారంభం అయ్యాయి. ఇటీవల కురిసిన వర్షాలతో చెరువులన్నీ నిండి కళకళలాడుతున్నాయి. పచ్చటి పంటపొలాలతో అలరారుతున్నాయి. అలాగే తంగేడు, గునుగు, గడ్డిపూలు విరివిగా దొరకవడంతో బతుకమ్మ సంబరాలు ఊరూవాడా ఉత్సాహంగా ప్రారంభం అయ్యాయి. ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున ప్రోత్సాహరకం ఇస్తోంది. 9 రోజుల పాటు ఇక తెలంగాణ పల్లెల్లో సందడి కానరానుంది. తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని వేనోళ్ళ చాటి చెప్పే పండుగ 'బతుకమ్మ'. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా పువ్వులనే పూజించే సంస్కృతి ఒక తెలంగాణలోనే కనబడుతుంది. ముఖ్యం గా స్త్రీలకు అత్యంత ఇష్టమైన పండుగ గా ప్రసిద్ధికెక్కింది. తెలంగాణ అస్తిత్వాన్ని చాటిచెప్పే పండుగ మాత్రమే కాదు, స్త్రీల ఔన్నత్యాన్ని ప్రపంచానికి జోరుగా చాటి చెప్పే పండుగ. ఆడపడుచు లందరికీ అత్యంత విశిష్టమైన పండుగ ఇది. బతుకమ్మ పండుగ పూల జాతరను తలపిస్తుంది. ఈ పండుగ ప్రతి ఏటా సెప్టెంబర్ /అక్టోబర్ నెలల్లో ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నుండి మొదలవుతుంది. దీనిని 9 రోజుల పాటు ఘనంగా జరుపుకుంటారు. ఈ బతుకమ్మను గౌరీ పండుగ అని కూడా అంటారు. ఎంగిలిపూల బతుకమ్మతో మొదలై, సద్దుల బతుకమ్మ వరకు రోజుకో తీరుగా ఆడి పాడే పండుగ. ఆ అనంతరమే దసరా పండుగ వైభవంగా జరుపుకుంటారు. మహాలయ అమావాస్యతో ప్రారంభమై, దుర్గాష్టమితో ముగింపు అవుతుంది. బతుకమ్మ పండుగ వస్తుంది అంటే ఆడబిడ్డల హృదయాలు ఉప్పొంగుతాయి. అన్నా చెల్లెల అనుబంధాలు, తల్లి బిడ్డల ప్రేమానుబంధాలు వెల్లివిరుస్తాయి. ఈ పూల పండుగ కోసం ఎదురు చూస్తూ.. అత్తగారింట్లో ఉన్న ఆడపిల్లలు మెట్టినిల్లు నుండి పుట్టినిల్లుకు అంటే సొంత ఊర్లకి రావడం అనవాయితీగా, సాంప్రదాయ బద్ధంగా మనం చూస్తూ ఉంటాము. బతుకమ్మకు సంబంధించి ఎంతో చారిత్రక నేపథ్యం కలిగిన కథలు మనకు దొరుకుతాయి. తెలంగాణ నేల పై బతుకమ్మ పండుగను శతాబ్దాలుగా జరుపు కుంటున్నారు.ఈ పండుగ సంప్రదాయం ఎలా మొదలైందో చెప్పడానికి ఎన్నో చారిత్రక కథలు ప్రచారంలో ఉన్నాయి. ఒకప్పుడు నవాబులు, భూస్వాములు, పెత్తందార్లతనంతో, బూర్జువా విధానాలతో నలిగిపోయిన తెలంగాణ గ్రామీణ సమాజంలో మహిళల బతుకులు దుర్భరంగా ఉండేవి. వారి ఆకృత్యాలకు నలిగిపోయిన వారు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న వారిని తలుచుకుని తోటి మహిళలు పూజించే వారు. అట్లా వారి ప్రతీకగా పూలను పేర్చి బతుకమ్మ బతుకమ్మ.అంటూ జీవిస్తూ ఉండాలని పాడేవారు. ఇట్లా మొదలైందని కొందరంటారు. అయితే చారిత్రక కథనం పరిశీలిస్తే, చోళ రాజుల కాలంలో వేములవాడ నుండి శివలింగాన్ని పార్వతి నుండి వేరు చేసి తంజావూరు (తమిళనాడు)కు తరలించడం జరిగిందని, దానితో తెలంగాణ ప్రజల మనసు కలచివేసిందని, బృహదమ్మ (పార్వతి) నుంచి శివలింగాన్ని వేరు చేసినందుకుగాను తమ దుఃఖాన్ని ఆనాటి చోళ రాజులకు తెలియజేస్తూ మేరు పర్వతములా పూలను పేర్చి బతుకమ్మను ఆడటం జరిగిందని, అట్లా ఆడపడుచులు అందరూ తమ భావనలను పాటల రూపంలో ఆడిపాడుతూ బతుకమ్మను కొలుస్తూ ఉండేవారని, 'బృహదమ్మ' పేరే చివరకు బతుకమ్మగా ఆవిర్భవిం చిందని, సుమారు వెయ్యి సంవత్సరాల నుండి ఈ బతుకమ్మ పండుగ చేసుకోవడం సాంప్రదాయబద్ధంగా వస్తూ ఉందని అనేక చారిత్రక ఆధారాలు తెలియజేస్తున్నాయి. ఈ సందర్భంగా గౌరమ్మను పసుపుతో తయారు చేసి, పూలతో బతుకమ్మను పేర్చి, చివరకు., మధ్యలో గౌరమ్మను పెట్టడం జరుగుతుంది. శివుడులేని పార్వతి గురించి పాటలాగా పాడుతూ బతుకమ్మను జరుపుకుంటారని ప్రతీతి. ఇంకొక పౌరాణిక కథ కూడా ప్రచారంలో కలదు. ఆనాటి చోళరాజు ధర్మాంగదునికి సంతానం ఉండదు. అనేక నోములు, వ్రతాలు చేసిన తర్వాత ఆయన భార్యకు నూరుగురు పుత్రులు పుడతారు. అయితే, కాలం కలిసి రాక వారంతా యుద్ధాలలో ప్రాణాలు కోల్పోతారు. ఆ రాజదంపతులు తీరని దుఃఖంతో లక్ష్మీ దేవిని ఆరాధిస్తారు. ఆ దేవతనే తమ కడుపున పుట్టమని వేడుకుంటారు. అందుకు కరుణించిన లక్ష్మీదేవి వారికి కుమార్తెగా పుడుతుంది. మునులంతా వచ్చి ఆమెను. 'నిండు నూరేళ్లు బతుకమ్మా' అని దీవిస్తారు. అలా లక్ష్మీదేవే 'బతుకమ్మ' గా పిలువబడుతుందని చెబుతారు. ఇలా ఉండగా, మహావిష్ణువు మరో చోట చక్రాంకుడనే రాజుగా జన్మిస్తాడు. అతనే లక్ష్మీ స్వరూపులైన బతుకమ్మను పెళ్లి చేసుకుంటాడు. నాటి నుండి దేశ ప్రజలంతా లక్ష్మీదేవి అవతారంగా బతుకమ్మను పూలతో అలంకరించి పండుగ జరుపుకోవడం వస్తుందని అంటారు. అలాగే బతుకమ్మ పండుగ జరుపుకోవడానికి మరొక జానపద కథ కూడా ప్రచారంలో ఉంది. ఓ రైతుకు ఏడో సంతానంగా ఆడపిల్ల పుడుతుంది. అంతకు ముందు పుట్టిన ఆరుగురు ఆడపిల్లలు ఏవో కారణాలతో



చనిపోతారు. దానితో ఈమెను బతికిన అమ్మగా భావిస్తారు. అమ్మ నాన్నలే కాదు, ఊరువాడ జనులందరు అప్పటి నుంచి 'బతుకమ్మ' అని పిలుస్తారు. ఆమెతోడ ఒక్కడే అన్న. అతనికి చెల్లెలు అంటే పంచప్రాణాలు. బతుకమ్మకు పెళ్లి కాగానే అత్తగారింటికి పంపుతారు. భర్త ఆమెను బాగా చూసుకుంటాడు. అయితే పుట్టింటికి వచ్చిన సమయంలో వదిన, బతుకమ్మపట్ల అన్న చూపించే ప్రేమని ఒకరు భరించలేక పోతారు. అసూయ పడతది. చివరకు బతుకమ్మను చంపడానికే ప్రయత్నిస్తుంది. అన్న ఊరు వెళ్లిన సమయం చూసుకొని, బతుకమ్మతో వదిన కలిసి చెరువు వద్దకు వెళతారు. అవకాశం కోసం ఎదురు చూసే వదిన, బతుకమ్మను గొంతు పిసికి చంపేస్తుంది. అక్కడే గొయ్యి తీసి పాతి పెడుతుంది. కానీ, అదే రోజు రాత్రి బతుకమ్మ తన అన్నకు కలలో వచ్చి విషయమంతా చెబుతుంది. చెరువు కట్టపై తాను తంగేడు చెట్టుగా పుట్టానని, వెంటనే వచ్చి తీసుకెళ్ళమని ప్రాధేయ పడుతుంది. అన్న వెళ్లి చూడగా అక్కడ తంగేడు చెట్టు బతుకమ్మ రూపంలో దర్శనమిస్తుంది. ఇతర పూలతో కలిపి తంగేడు పూలు జోడించి, బతుకమ్మను పేర్చి నీటిలో నిమజ్జనం చేయమని కోరుతుంది. ఇక అప్పటి నుంచి బతుకమ్మను పూజించే ఆచారం ఏర్పడిందని అనేక మంది విశ్వాసం. ఇట్లా ఇంకా బతుకమ్మ పుట్టుక గురించిన అనేక రకాల కథలు ప్రచారంలో ఉన్నాయి. బతుకమ్మ పండుగ ఎంగిలి పువ్వు బతుకమ్మతో ప్రారంభమవుతు ంది. . బతుకమ్మను పేర్చిన తర్వాత చివరకు మధ్యలో పసుపుతో గౌరమ్మను తయారుచేసి ఆ బతుకమ్మను దేవుని వద్ద పెడతారు. ఆ బతుకమ్మకు పూజలు చేసి. ధూప దీప నైవేద్యాలు సమర్పించి బయటకు తీసే ముందు ఆ ఇంటి ఆడపడుచు బతుకమ్మను తలమీదగానీ, చేతులతో పట్టుకొని ఇంటి ముందు నిలబడ్డప్పుడు కొబ్బరికాయ కొట్టి, కాళ్లకు నీలారా పోసి డప్పు చప్పుళ్ళతో సమీపంలో ఉన్న దేవాలయం ప్రాంగణంలో గాని, వెడల్పుగా ఉండే చావిడి వద్దకు గాని సమూహంగా వెళ్తారు. అట్లా చేరుకున్న మహిళలు రంగురంగుల బతుకమ్మలను ఒక చోట పెట్టి తిరొక్క పాటలతో బతుకమ్మ చుట్టూ వలయాకారంగా తిరుగుతూ పాటలు పాడుకుంటూ ఆడుతారు. బతుకమ్మ పండుగ రోజుల్లో పాడే పాటల్లో గ్రామీణ జీవనం ఉట్టి పడుతుంది. ప్రజల జీవ భాష దర్శన మిస్తుంది. ఈ పాటలన్నీ తెలంగాణ సంస్కృతిని, విశిష్టతను చాటిచెబుతాయి. అసలు బతుకమ్మ అంటేనే ఓ రంగుల కల. పూల పండుగ. ఆడపడుచుల జానపద పాటలు, కోలాటం పాటలు, ఉయ్యాల పాటలు ఇలా ప్రతి ఒక్కటి సాంస్కృతిక వైభవాన్ని తరతరాలకు తెలియజేస్తాయి. పట్టు పీతాంబరాలు, పట్టుపరికిణీలు ధరించి, ఆడబిడ్డలు అందరూ అంగరంగ వైభవంగా ఎనిమిది రోజుల పాటు ఘనంగా ఆడుతారు. ఇది ఒక మురిపాల పండుగ. తమ కష్టాలను సుఖాలనూ పాటల రూపంలో వ్యక్తం చేయడం వల్ల తమ తమ హృదయాంతరాలలో దాక్కున్న బరువు తగ్గడమే కాకుండా, అమితానందం కలిగే అవకాశాలు మెండుగా కనిపిస్తాయి. గ్రామీసౌందర్యాన్ని, కుటుంబ అనుబంధాన్ని తెలుపుతూ అనేక పాటలు తెలంగాణ ప్రాంత విశిష్టతను, సుఖదుఃఖాలను ఆడబిడ్డల ఆర్తిని వల పోస్తాయి. ప్రతి పాటలో ప్రజల సాంప్రదాయాలకు సంబంధించి ఓ నేపథ్యం కనిపిస్తుంది. అన్నాచెల్లెళ్ల ప్రేమను ఒలకబోస్తూ ఉంది. కుటుంబ సభ్యుల ఆనందాన్ని, ప్రేమలను నడిపిస్తుంది. చిన్ననాటి స్నేహితులంతా బతుకమ్మ మాట ముచ్చట్లతో గడుపుతారు. ఆ తొమ్మిది రోజులు ఊరువాడ లన్నీ పువ్వులతో పులకించి, పాటలతో పలకరించి, ప్రకృతి అంతా ఊర్లకు వచ్చినంత సంబురం కనిపిస్తుంది.



# ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి



**తొలిరోజు బాలా త్రిపురసుందరిగా అమ్మవారు**

**భారీగా తరలివచ్చిన భక్తులు**

**విజయవాడ,సెప్టెంబర్22:** వియవాడ ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి వేడుకులు అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి. కనకదుర్గమ్మ తొలిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దర్వనమిచ్చారు. సనాతన ధర్మ సంప్రదాయంలో శక్తి ఆరాధనకు ప్రత్యేక స్థానం ఉంది. ఆ శక్తి రూపాల్లో అత్యంత పవిత్రం.. శ్రీ బాలా త్రిపురసుందరి దేవి. అమ్మవారు శ్రీ విద్యా ఉపాసనలో బాలరూపిణి తల్లి స్వరూపంగా, విశ్వాన్ని కాపాడే కరుణామయి శక్తిగా ఆరాధించబడుతున్నారు. బాలా త్రిపురసుందరి దేవి చిన్న వయసులోనూ సర్వజ్ఞత, సర్వశక్తులను కలిగి ఉన్న దివ్యరూపిణి. అమ్మవారి రూపం బాలిక వలె సుందరంగా ఉండటమే కాక, ఆ రూపంలో అంతులేని దైవ గాంభీర్యం నిక్షిప్తమై ఉంటుంది. త్రిపురసుందరి అనే పదమే మూడు లోకాలను తన సౌందర్యం, శక్తి, కరుణతో ఆకర్షించే తల్లిని సూచిస్తుంది. భక్తుల జీవితంలో సౌఖ్యం, ఐశ్వర్యం, జ్ఞానం ప్రసాదించడమే ఈ అమ్మవారి అవతారం లక్ష్యం. ప్రత్యేకంగా బాలరూపంలో దర్శనమివ్వడం ద్వారా నిర్దోషత్వం, పావిత్ర్యం, సులభ సాంద్రతను మానవాళికి బోధిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. బాలా త్రిపురసుందరి దేవిని ఆరాధించడం ద్వారా.. విద్యా, బుద్ధి, వాక్చాతుర్యం లభిస్తాయని.. జీవితంలో అడ్డంకులు తొలగిపోతాయని.. కుటుంబంలో సౌఖ్యం, శాంతి నెలకొంటుందని.. ఆధ్యాత్మిక సాధనలో ఉన్నవారికి సత్వర సాఫల్యం వస్తుందని భక్తుల విశ్వాసం.బాలా త్రిపురసుందరి రూపం మనకు ఒక శాశ్వత సందేశం ఇస్తుంది. శక్తి వయసుతో కాక, ఆత్మస్వరూపంతో నిర్ణయించబడుతుంది. చిన్నారి రూపంలోనూ మహా శక్తి దాగి ఉంటుందని తల్లి చూపిస్తుంది. ఇది మానవునికి వినయం, పావిత్ర్యం, శక్తి ఈ మూడు ఒకేసారి ఎలా కలిసివుండగలవో బోధిస్తుంది.భక్తుల హృదయాలను ఆకర్షిస్తూ, కరుణాస్వరూపిణిగా కాపాడే బాలా త్రిపురసుందరి దేవి ఆరాధన, నేటికీ విశేషంగా కొనసాగుతోంది. ఆమె అవతారం భక్తులకు ఆధ్యాత్మిక శక్తిని అందించడమే కాక, నిత్యజీవితంలో సౌభాగ్యానికి మార్గదర్శకంగా నిలుస్తోంది. ఇకపోతే అమ్మవారికి పూలతో అర్చన చేయడం ఆనవాయితీ.నవరాత్రి సమయంలో దుర్గాదేవికి ఎర్ర మందార పువ్వులను అర్పిస్తారు. ఎందుకంటే ఎరుపు రంగు ధైర్యం, బలం, శక్తిని సూచిస్తుంది. మందారాన్ని దుర్గాదేవికి ఇష్టమైన పువ్వుగా భావిస్తారు. ఇంకా, ఇది కోరికలను నెరవేరుస్తుందని, విజయం, శ్రేయస్సును తెస్తుందని నమ్ముతారు. ఎరుపు మందార పువ్వు దుర్గాదేవి ఉగ్ర శక్తిని సూచిస్తుంది. ఈ పువ్వును సమర్పించడం వల్ల అమ్మవారు తమకు శక్తిని ప్రసాదిస్తారని భక్తుల నమ్మకం. దుర్గాదేవికి మందార పువ్వును సమర్పించడం ద్వారా, భక్తుల కోరికలు నెరవేరుతాయి. వారు జీవితంలో విజయం పొందుతారు. మందార పువ్వును సమర్పించడం వల్ల కుటు-ంబంలో ఆనందం, శ్రేయస్సు, సంపద, అదృష్టం పెరుగుతాయి. ఈ పువ్వును సమర్పించడం వల్ల ప్రతికూలత తొలగిపోతుంది. ఇంట్లోకి సానుకూల శక్తి వస్తుంది.

## బాసరలో ఘనంగా శరన్నవరాత్రి

**వేడుకగా ఉత్సవాలు ప్రారంభం**

**చిన్నారుల అక్షరాభ్యాసాలకు రద్దీ**

**నిర్మల్,సెప్టెంబర్22:** ప్రముఖ పుణ్యక్షేత్రం బాసరలో దేవీ శరన్నవరాత్రులు సోమవారం వైభవంగా ప్రారంభం అయ్యాయి. తొలిరోజు అమ్మవారు శైలపుత్రిగా దర్శనమిచ్చారు. చదువులతల్లి సరస్వతి దేవీ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం సందర్భంగా అక్షరాభ్యాసాలు కూడా జోరుగా సాగాయి. ఈ సందర్భంగా బాసర ఆలయానికి భక్తజనం పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే గోదావరిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. చిన్నారులకు పెద్దఎత్తున అక్షరాభ్యాసాలు చేయిస్తున్నారు. ఉదయం 5 గంటల నుంచి చిన్నారులకు అక్షరాభ్యాసాలు ప్రారంభమయ్యాయి. వేకువజాము నుంచే అమ్మవారి వేదపారాయణం నిర్వహణ చేపట్టారు. బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో శారదీయ శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతాయి. రాష్ట్రం నుంచే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు ముందుగా పవిత్ర గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. అటు రైల్వే స్టేషన్‌లో భక్తుల సందడి కనిపించింది.



బాసర సరస్వతీ అమ్మవారిని మూల నక్షత్రంలో దర్శించుకుంటే కోరిన కోరికలు తీరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. ఈ నక్షత్రం నవరాత్రుల్లో రావడం విశేషం. ఇందు కోసం ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. భక్తులు తమ చిన్నారులకు పెద్ద సంఖ్యలో అక్షరశ్రీకారాలు జరిపించనున్నారు. ఇకపోతే దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలతో మండపాలు, ఆలయాలు భక్తులతో కి టకి టలా డ ు త ు న్నా ర ు . జిల్లావ్యాప్తంగా మహిళలు ఎంతో భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమార్చన పూజలు చేస్తారు.

# భద్రకాళి ఆలయంలో శరన్నవరాత్రి



**వరంగల్,సెప్టెంబర్22:** వరంగల్ భద్రకాళి అమ్మవారి దేవాలయంలో దేవీ శరన్నవరాత్రులు గనంగా ప్రారంభం అయ్యాయి.తొలిరోజు బాలా త్రిపురసుందరీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి శాస్త్రోక్తంగా పూజలు చేసి దర్శనానికి అనుమతించారు. నవరాత్రులను పురస్కరించుకొని వరంగల్‌లోని శ్రీ భద్రకాళీ అమ్మవారి ఆలయానికి భక్తులు పోటెత్తారు.

మంగళవారం,
సెప్టెంబర్ 23, 2025
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# గౌరెడ్డిపేట గ్రామాన్ని సందర్శించిన డి ఆర్ డి ఓ అధికారిని



**పెద్దపల్లి ప్రతినిధి సెప్టెంబర్ 22:** సోమవారం పెద్దపల్లి మండలం గౌరెడ్డి పేట గ్రామాన్ని డి ఆర్ డి ఓ అధికారి కాలిందిని సందర్శించారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా సఫాయ్ మిత్ర సురక్షా శిబిరంలో గ్రామ పంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తో కలిసి స్వచ్ఛతా హీ సేవ ర్యాలీ లో పాల్గొని , ఎస్ హెచ్ జి మహిళలకి, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ కి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి తిరుపతి, ఎన్ ఎస్ ఎస్ పి ఓ నరహరి ,పల్లె దావఖాన డా. సింధూష, మహిళా సంఘాల సి ఏలు , సభ్యులు ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్స్ పాల్గొనడం జరిగింది.

# శ్రీ పాతపాటేశ్వరి అమ్మవారి దేవాలయములో శ్రీదేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నవి





**గురజాల :** పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ పాతపాటేశ్వరి అమ్మవారి గుడిలో సోమవారం నుండి శ్రీదేవి శరన్నవరాత్రులు 11 రోజులు ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి ఇందులో భాగంగా మొదటి రోజు శ్రీ బాల త్రిపుర సుందరీ దేవి అలంకారం రెండవ రోజు శ్రీ విజయలక్ష్మి అలంకారం మూడోరోజు శ్రీ దాన్య లక్ష్మీదేవి అలంకారం నాలుగవ రోజు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారం ఐదవరోజు శ్రీ కాత్యాయని దేవి అలంకారం ఆరవ రోజు శ్రీ సంతాన లక్ష్మీదేవి అలంకారం ఏడవ రోజు శ్రీ ధనలక్ష్మి అలంకారం 8వ రోజు శ్రీ సరస్వతి దేవి అలంకారం 9వ రోజు శ్రీ దుర్గాదేవి అలంకారం పదవరోజు శ్రీ మహిషాసుర మర్ధనీ దేవి అలంకారం 11వ రోజు శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారం జరుగుతున్నవి అనంతరం నాలుగు 10 2025 శనివారం సాయంత్రం నాలుగు గంటల నుండి భారీ సెట్టింగ్లతో సంగీత వాయిద్యములతో వేషధారణలతో పట్టణ పురవీధుల గుండా అమ్మవారి ఊరేగింపు జరుగుతున్నది కావున గ్రామ ప్రజలందరూ భక్తులు పై కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదములు సేకరించి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని తెలియజేస్తున్నారు. ఇట్లు ఉత్సవ కమిటీ

# శ్రీ పాతపాటేశ్వరమ్మ వారి దేవస్థానమునకు కమిటీ సభ్యులు


**గురజాల :**గురజాల పట్టణంలోని వేంచేసి ఉన్నటువంటి శ్రీ పాతపాటేశ్వర అమ్మవారి దేవస్థానమునకు కమిటీ సభ్యుల్ని నియమించడం జరిగినది ఈ కమిటీ సభ్యులలో పెరుమాళ్ళ ప్రభాకర్ రావు చైర్మన్ జక్కా సత్యనారాయణ రెంటాల నాగేశ్వరరావు చింతకాయల శ్యామల కాకర్ల శ్రీదేవి బండి నాగేశ్వరరావు ఇంకొల్లు గాయత్రి కోతుల కృష్ణవేణి వుల్లి సంధ్య తదితరులు కమిటీ సభ్యులుగా నియమించడం జరిగినది ఆలయ అర్చకులు బ్రహ్మ శ్రీ పిన్నెల్లి వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి పిన్నెల్లి భార్గవ రామ్ ఈవో పూర్ణచంద్రావులు ఉన్నారు

# నవీన్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు




**జగ్గయ్యపేట 22.**పట్టణం నియోజవర్గ వైఎస్ఆర్ సీపీ కార్యాలయం నందు జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పి.ఎ మరియు పి.ఆర్.ఓ జగ్గయ్యపేట మండలం షేర్ మహమ్మద్ పేట గ్రామానికి చెందిన మోరే నవీన్ జన్మదిన సందర్భంగా వారి చేత కేక్ కట్ చేయించి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు, రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి పసుపులేటి సత్య శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, నియోజకవర్గ ఐటీ విభాగ అధ్యక్షులు బండి రంజిత్, పట్టణ యువజన విభాగ అధ్యక్షులు రామిని ఉపేందర్ రెడ్డి, తిరుమలగిరి గ్రామ పార్టీ అధ్యక్షులు కరిసే ఇజ్రాయిల్ , ఓర్సు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారుద

# సంగం డైరీ లో దసరా నవరాత్రులు



**గురజాల :**గురజాల పట్టణంలోని సంఘం డైరీ పాల కేంద్రంలో దసరా నవరాత్రులు సోమవారం నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు జరుగుతున్నవి దీనిలో భాగంగా మొదటి రోజుగా నల్లా శివరామకృష్ణ దంపతులు సోమ వారంమొదటి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు స్వామి వారి ప్రసాదములు అందజేశారు ఈ కార్యక్రమంలో సంఘం ఆధ్వర్యంలోని అందరి సహకారంతో దసరా నవరాత్రులు జరుపుకున్నట్లు వారు వివరించారు చివర రోజు స్వామి వారిని పురవీధుల గుండా విద్యుత్ కాంతులతో స్వామి విగ్రహానికి పూలమాలతో అలంకరించి ఊరేగింపుగా తీసుకొని వెళ్లి నిమజ్జనం చేస్తారని వారు తెలిపారు ఈ పూజా కార్యక్రమానికి మాధవయ్య పూజారి పాల్గొని విశేషంగా వేదోచ్చే మంత్రాలతో స్వామివారికి పూజా కార్యక్రమం చేశారు

# దోమల దండయాత్ర నుండి పట్టణ ప్రజలను కాపాడేది ఎవరు



**జగ్గయ్యపేట 22** పట్టణంలోని ఒకపక్క దోమల తో యుద్ధం చేయలే క ఓటమి పాలు అవుతున్న మున్సి పల్ అధికారులు మరొకపక్క ఆల్ అవుట్ అలసిపోతు న్నాయి స్లీప్ వెల్ కడ్డీలు దోమలతో తలపడ లేక తల దించుకుంటున్నాయి. అంటూవ్యాధులతో అల్లాడి పోతున్న పట్టణ ప్రజలు. దోమల దెబ్బకి రాత్రి అవుతుందంటే చాలు భయంతో బిక్కు బిక్కు మంటున్నా పట్టణ ప్రజలు. అన్ని ప్రాంతాల వారు మార్చి నెలలో శివరాత్రి సందర్భంగా జాగారం చేస్తారు. కానీ పేట ప్రజానీకం మాత్రం దోమల బెడద తో రోజు రాత్రి జాగారమే. పట్టణ ప్రజల రక్తాన్ని కూల్ డ్రింక్ లాగా తాగుతున్న దోమలు. మున్సి పల్ కమిషనర్ కాస్త దోమల వైపు ఓ లుక్ వెయ్యండి. దోమల కథ ఏమిటో తేల్చండి. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట లో దోమలు రోజురోజుకు ఎక్కు వైపోతున్నాయి...దోమల నివారణకు మున్సిపల్ శాఖ అధికారులు చర్యలు ఏమై పోయాయి అంటూ పట్టణ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇది వర్షాకాలం కావడంతో దోమలు మరి ఎక్కువైపోయాయి. గతంలో మున్సిపల్ అధికారులు దోమల లార్వాని చంపడానికి కాలవల్లో మందు పిచికారి చేపించేవారు.. ట్రాక్టర్ ద్వారా పొగ మందు కొట్టించేవారు. ఇప్పుడు వాటి

# మహిళా, ప్రజా భద్రత మా పోలీస్ బాధ్యత

**బతుకమ్మ, దుర్గామాత నవరాత్రి వేడుకలకు ముందస్తు భద్రతా ఏర్పాట్లు పూర్తి**
**పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**




**పెద్దపల్లి :** రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల్ జోన్ ల పరిధిలో రామగుండం పోలీస్ శాఖ మహిళలు బతుకమ్మ ఆడేటువంటి ప్రాంతాల్లో, దుర్గామాత అమ్మవారు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తూ, పెట్రోలింగ్, విషబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంది అని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. మహిళలపై వేధింపులు, ఈవ్‌టీజింగ్‌లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎలాంటి ఆటంకాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడటం మహిళ రక్షణ పోలీసుల బాధ్యత. పోలీసులు ప్రత్యేకంగా నిఘా, పర్యవేక్షణ నిర్వహించడంతో పాటు, ప్రజల భద్రతకు సంబంధించిన సమస్యలపై అవగాహన కల్పిస్తాం అన్నారు. ముఖ్యంగా సాయంత్రం పూట బతుకమ్మలు ఆడే సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు నిఘా పెట్టి, ప్రజలకు, ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలకు ఏవైనా అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు, పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తూ, విజిబుల్ గా ఉంటూ వెంటనే స్పందించి సహాయం అందిస్తారు. బతుకమ్మ పండుగ సంబరాల సమయం లో మహిళల, ప్రజల భద్రతను పర్యవేక్షించడం పోలీసుల ప్రధాన బాధ్యత, ప్రజలు సురక్షితంగా పండుగను ఆనందించేలా చూడటానికి పోలీస్ కృషి చేస్తుందని తెలిపారు. దుర్గామాత నవ రాత్రి వేడుకలను రామగుండం కమీషనరేట్ వ్యాప్తంగా శాంతి యుత వాతావరణంలో నిర్వహించడం కోసం అన్ని ముందస్తు భద్రతా ఏర్పాట్లు పూర్తి చేయబడ్డాయని సీపీ గారు అన్నారు. దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో నిర్వాహకులు తప్పనిసరిగా భద్రతా నిబంధనలు పాటించాలని పోలీస్ కమిషనర్ సూచించారు. వేడుకల సమయంలో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేస్తే, కఠినమైన చర్యలు తీసుకోవబడతాయని హెచ్చరించారు. ఏమైనా సమస్యలు గమనించిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లేదా డయాల్ 100 ద్వారా సమాచారం అందించాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తలు, వదంతులను నమ్మవద్దన్నారు. పండగ ఉత్సవాలను సురక్షితంగా జరుపుకోవడంలో పోలీస్ అధికారులకు సహకరించండి. ప్రజల సహకారంతో ఉత్సవాలను శాంతి యుతంగా నిర్వహించేందుకు పోలీస్ నిఘా కొనసాగుతుందని కమిషనర్ తెలిపారు. పండుగ సెలవులను పురస్కరించుకొని సొంత ప్రాంతాలకు, బంధువుల ఇండ్లకి, విహార యాత్రలకు వెళ్లే ఆయా గ్రామాల, కాలనీ ల ప్రజలు తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే తప్పనిసరి స్థానిక పోలీస్టేషన్ లో సమాచారం ఇవ్వండి. వారి వివరాలు నమోదు చేసుకొని వారి ఇళ్లపై నిఘా ఏర్పాటు చేస్తాం అన్నారు. అదేవిదంగా మీ గ్రామం, పట్టణం, కాలనీలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే స్థానిక పోలీసు స్టేషన్ కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వండి. డయల్ 100కు కాల్ చేసి సమాచారం అందించాలని సీపీ సూచించారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి

**అదనపు కలెక్టర్ డి.వేణు**



**పెద్దపల్లి :**అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. దుబ్బలపల్లి గ్రామ పంచాయతీ భవనాన్ని సర్వే నెంబర్ 8 గ్రామానికి దూరం కాకుండా సర్వే నెంబర్ 225 లో గ్రామ ప్రజలకు సౌకర్యవంతంగా నిర్మించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పంచాయతీ రాజ్ ఇంజనీర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామానికి చెందిన సంకేత్ కుమార్ తమకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి మండలం రాఘవపూర్ గ్రామానికి చెందిన బొబ్బిలి సత్యనారాయణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చుట్టూ పిచ్చి చెట్లను తొలగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపిడిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సుల్తానాబాద్ పట్టణం జవహర్ నగర్ కు చెందిన కీర్తి సరిత తనకు దివ్యాంగుల కోటా క్రింద అటెండర్ ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా వారధీ సొసైటీ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం లో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్.హెచ్. హైవే నిర్మాణానికి భూ సేకరణ పూర్తి చేయాలి

**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
**జాతీయ రహదారుల భూ సేకరణ పురోగతిపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రి**




**పెద్దపల్లి :**జాతీయ రహదారుల నిర్మాణానికి గడువు లోగా భూ సేకరణ పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం సోమవారం హైదరాబాద్ నుంచి సీఎం రేవంత్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర సిఎస్ కె.రామ కృష్ణ రావు లతో కలిసి జాతీయ రహదారుల నిర్మాణం పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ విజయవాడ ఎన్.హెచ్ 65 6 లైన్ల విస్తరణ, హైదరాబాద్ నుంచి అమరావతి, మచిలీపట్నం గ్రీన్ ఫీల్డ్ హైవే, హైదరాబాద్ డిండి ఎన్ హెచ్ 764 నాలుగు లైన్ల విస్తరణ, ఎన్.హెచ్ 163 మన్నెగూడ సెక్షన్ 4 లైన్ల విస్తరణ, హైదరాబాద్ మంచిర్యాల కారిడార్ 4 లైన్లో గ్రీన్ ఫీల్డ్ హైవే కారిడర్ పనుల అవసరమైన భూ సేకరణ ప్రక్రియ పురోగతిపై సంబంధిత జిల్లా కలెక్టర్‌లు, ఇతర ఉన్నతాధికారులతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఎన్.హెచ్ అధికారులు , రాష్ట్ర అధికారులు సమన్వయంతో పని చేస్తూ జాతీయ రహదారులకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని సీఎం సూచించారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన జాతీయ రహదారులకు మొదటి ప్రాధాన్యతగా భూ సేకరణ పూర్తి చేయాలని అన్నారు. ఎన్.హెచ్ 163జి పరిధిలో పెండింగ్ లో ఉన్న 130 హెక్టార్ల భూ బదలాయింపు ప్రక్రియ ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని, ఈ రొడ్డు పరిధిలో ఉన్న జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా ఈ ప్రక్రియను పర్యవేక్షిస్తూ భూ బదలాయింపు వేగవంతం చేయాలని, ఆర్డీవో స్థాయి అధికారులకు ప్రత్యేక బాధితులు అప్పగించాలని సీఎం సూచించారు. భూ సేకరణ ప్రక్రియలో కలెక్టర్ లు నేరుగా రైతులతో చర్చించాలని, వారికి జాతీయ రహదారుల అథారిటీ ద్వారా మెరుగైన పరిహారం అందించే దుకు కృషి చేస్తున్నామని భరోసా కల్పించాలని అన్నారు. జాతీయ రహదారులనిర్మాణంలో కోల్పోతున్న అటవీ శాఖ భూములకు ప్రత్యామ్నాయ భూములు గుర్తించి అడవుల పెంపకం పనులు ప్రారంభించాలని, అటవీ శాఖ ద్వారా అవస రమైన అనుమతులు త్వరగా సాధించేందుకు అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డి.ఎఫ్.ఓ. శివయ్య,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్.ఐ రాజశేఖర్




**రామకృష్ణాపూర్ :**రామకృష్ణాపూర్ లో ఒక మహిళ ఆన్‌లైన్ సైబర్ నేరగాళ్ల మోసానికి గురి అయ్యి తన ఖాతాలోని డబ్బు కోల్పోయిన సంఘటన వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే రామకృష్ణాపూర్ లోనీ గద్దెరగాడిలో గల అమ్మాగార్డెన్ లో నివాసం ఉంటున్న మహిళ తన మొబైల్ లో ఫేస్ బుక్ ఖాతాలో వర్క్ ఫ్రం హోం అనే పార్ట్ టైం జాబ్ ద్వారా డబ్బులు సంపాదించుకోవచ్చు అనే ఒక గుర్తుతెలియని లింక్ చూసి, అట్టి లింక్ ఓపెన్ చేసి అందులో హోటల్ కు సంబంధించిన రివ్యూస్ ఉంటాయని వాటిని చేస్తూ కొన్ని టాస్క్ లు చెయ్యాలని టాస్క్ లు పూర్తి కాగానే డబ్బులు వస్తాయని చెప్పగా, సదరు మహిళ సైబర్ నేరగాళ్ళు చెప్పిన విధ%శీ%గా చేస్తూ టాస్క్ లు పూర్తి చేసింది, ఆ తరువాత వాళ్ళు ఆన్లైన్ లో డబ్బులు పెట్టుబడి పెడితే అధికమొత్తంలో లాభాలు వస్తాయని చెప్పగా విడతలవారీగా డబ్బులు ఆన్లైన్ లో పంపించడం చేసింది, సుమారుగా 5,00,000/- లక్షల రూపాయలు వరకు పంపిన తర్వాత అ మహిళ తన డబ్బులు విత్ డ్రా కోసం సైబర్ నేరగాళ్ళను అడగగా, టెలిగ్రామ్ యాప్ లో తన క్రెడిట్ స్కోర్ పడిపోయినదని నీ డబ్బులు తిరిగి రావాలంటే మరొక 5 లక్షల రూపాయలు ఆన్లైన్ లో ఇన్వెస్ట్ చేయాలనీ చెప్పగా, సదరు మహిళ తను మోసపోయానని గ్రహించి మొదటగా సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 కు కాల్ చేసి మొబైల్ ద్వారా పిర్యాదు చేసి, అతర్వాత పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుగా ఎస్ ఐ రాజశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ సైబర్ నేరాల నుండి రక్షణ కోసం ప్రజలకు కొన్ని సూచనలను చేశారు. వ్యక్తిగత వివరాలైన ఆధార్, పాన్, బ్యాంక్ అకౌంట్ నంబర్, ఓటీపీ వంటి వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ గుర్తు తెలియని వ్యక్తులతో పంచుకోవద్దనీ అటువంటి వివరాలు ఏ బ్యాంక్ లు అడగవని తెలిపారు. అనుమానాస్పద ఎస్ఎంఎస్ లేదా ఇమెయిల్ లింక్‌లను క్లిక్ చేయవద్దనీ అన్నారు. లోన్, ఉద్యోగం, బహుమతి వంటి వాటి కోసం ఎవరైనా ముందస్తుగా డబ్బులు చెల్లించమని కోరితే, అది మోసమని అనుమానించండి. నిజమైన సంస్థలు ఎప్పుడూ ఇలాంటి వాటికి డబ్బులు అడగవనీ అన్నారు. ఏదైనా లోన్ లేదా ఆర్థిక లావాదేవీల కోసం అధికారిక, ప్రభుత్వ గుర్తింపు పొందిన వెబ్‌సైట్‌లను మాత్రమే ఉపయోగించండి. ఒకవేళ మీరు మోసపోయారని తెలిస్తే,వెంటనే ఆలస్యం చేయకుండా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు ఫోన్ చేయండి లేదా నేరుగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని అన్నారు. పట్టణ ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అనుమానం వస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని ఎస్ఐ కోరారు.

# సెప్టెంబర్ 27 లోపు క్రిస్టియన్ నిరుద్యోగ యువత ప్లంబర్ కోర్సు గడువు

**జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జె.రంగా రెడ్డి**



**పెద్దపల్లి :**సెప్టెంబర్ 27 లోపు క్రిస్టియన్ నిరుద్యోగ యువతకు ఉచితంగా ప్లంబర్ కోర్సు కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జె.రంగా రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సంక్షేమ శాఖ, హైదరాబాద్ ఆదేశాల మేరకు,నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్, ఎస్.సి.సి.ఎల్, స్కూల్ బిల్డింగ్ ,ఎన్టిపిసి గోదావరిఖని ద్వారా నిరుద్యోగ క్రిస్టియన్ మైనారిటీ యువతకు 90 రోజుల పాటు ప్లంబర్ కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వబడుతుందని అన్నారు. క్రిస్టియన్ / రోమన్ కాథలిక్ / ఆంగ్లో-ఇండియన్,సంబందిత తహసిల్దార్ గారి ద్వారా జారీ చేయబడిన బిసి-సి కుల ధృవీకరణ పత్రము తప్పనిసరిగా జత చేయాలని లేదా బాప్టిస్మ్ సర్టిఫికేట్ తో పాటు సెల్ఫ్ డిక్లరేషన్ రు.10/- ల బాండ్ పేపర్ తో తప్పనిసరిగా ఇవ్వాలని, అభ్యర్థుల వయసు 18 నుండి 45 లోపు ఉండాలని అన్నారు. దరఖాస్తుదారుల తల్లి తండ్రుల సంవత్సర అదాయం రూరల్ లో రూ.1,50,000/- లక్షలు, అర్బన్ లో 2 లక్షలకు మించ కూడదని, 7 వ తరగతి చదివి ఉండాలని, అధార్ కార్డు / వోటర్ ఐ.డి. కార్డు తప్పని సరిగా కలిగి ఉండాలని, ఏదైనా ప్రభుత్వ రంగ సంస్థలలో పైన తెలిపిన ప్లంబర్ కోర్సు లో ఇంతకుముందు శిక్షణ తీసుకొని ఉన్నవారు అర్హులు కారని , ఇతర వివరాలకు ఫోన్ నెంబర్లు 9963313318 లేదా 9000294176 నందు సంప్రదించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

9 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | మంగళవారం, సెప్టెంబర్ 23, 2025



# సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన పీసీసీ రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ గారు



**కరీంనగర్:**పలు ఆరోగ్య సమస్యల విషయమై చికిత్స చేయించుకుని ఆర్థిక సహాయార్థం సీఎం సహాయ నిధిని కొరకు మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని ఆశ్రయించగా వారికి సీఎం రేవంత్ రెడ్డి గారి నుండి మంజూరు కాగా, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గారి ఆదేశాల మేరకు పీసీసీ రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ గారు నేరుగా లబ్ధిదారులకు సి.ఎం.ఆర్. ఎఫ్ చెక్కులను అందజేయడం జరిగింది ఇటీ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు పొన్నం సత్యనారాయణ వెంకట రమణ బోనాల శ్రీనివాస్ ఇమ్రాన్ గారు పాలుగోన్నారు ఈ సందర్భంగాలబ్ధిదారులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారికి, మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి కృతజ్ఞతలు తెలియజేసినారు,

# సంఘవికాసంతోనే దేశాభివృద్ధి

**విశ్వ శాంతికి భారతీయ విలువలే ఆధారం**
**- ఆర్ ఎస్ ఎస్ విభాగ్ సహసంఘచాలక్ డాక్టర్ రమణాచారి.**








**కరీంనగర్:** సంఘవికాసంతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని ఆర్ఎస్ఎస్ విభాగ్ సహ సంఘచాలక్ డాక్టర్ చక్రవర్తుల రమణాచారి అన్నారు. కరీంనగర్లోని స్థానిక శిశు మందిర్ లో వారం రోజులపాటు జరుగుతున్న శిక్షావర్గ ప్రారంభ ఉపన్యాస కార్యక్రమంలో డాక్టర్ రమణాచారి మాట్లాడారు. దేశాన్ని మాతృభూమిగా ప్రేమించే స్వయంసేవకులలో అనుశాసనం, దేశభక్తి, సేవాభావం వంటి గుణాల నిర్మాణం ఆర్ఎస్ఎస్ శాఖలో నిర్మాణం జరుగుతుందని వివరించారు. 1925 నుండి సంఘ శాఖల ద్వారా వ్యక్తి నిర్మాణము జరుగుతుందని ఆయన తెలిపారు. శరీరంలోని ప్రతి కణం శరీర ధారుఢ్యానికి ఏ విధంగా పనిచేస్తాయో, దేశంలోని సామాన్య వ్యక్తులు కూడా దేశ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని అన్నారు. భారతదేశ పరమ వైభవం ద్వారానే విశ్వ కళ్యాణం, విశ్వశాంతి సాధ్యపడుతుందని చెప్పారు. శిక్షణకు వచ్చిన స్వయంసేవకులు గ్రామీణ క్షేత్రాలలో సంఘ శాఖల నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ సత్యనారాయణ ,మల్లోజుల కిషన్ రావు, శిక్షణకు వచ్చిన స్వయం సేవకులు, తదితరులు పాల్గొన్నారు

# గురవరాజు పల్లి సచివాలయంలో లో ఘనంగా ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసం



**రేణిగుంట, :**రేణిగుంట ఐసీడీఎస్ ప్రాజెక్టు గురవరాజు పల్లి సచివాలయంలో నందు పౌష్టిక ఆహార ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం 17 తేదీ సెప్టెంబర్ నుంచి అక్టోబర్ 16 తేదీ వరకు జరుగుతుంది. అందులో భాగంగా గురవరాజు పల్లి సచివాలయం నందు నందు పౌష్టికాహార ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేణిగుంట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ కె. కృష్ణవేణి మాట్లాడుతూ మనకు అందుబాటులో దొరికే ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలు,కోడిగుడ్లు, పాలు మహిళలు, కిశోర బాలికలు, గర్భవతులు, బాలింతలు బాగా తినడం వలన రక్తహీనత లేకుండా ఆరోగ్యంగా ఉంటారని దీనిని అందరూ పాటించాలని రక్తహీనతరహిత గ్రామాలుగా చేయాలని తెలియజేశారు అంగన్వాడి సూపర్వైజర్ హేమావతి మాట్లాడుతూ బరువు తక్కువ ఉన్న పిల్లలు అంగన్వాడి పరిధిలో గుర్తించి గృహ సందర్శన చేసి పౌష్టికాహారం గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తూ ఆ పిల్లలు వెయిట్ పెరిగే విధంగా చూడాలని మరియు బరువు పెరగని పిల్లలను తిరుపతిలో ఉన్న ఎన్ ఆర్ సి కి రెఫర్ చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ రేణిగుంట మండల కోఆర్డినేటర్ జయలక్ష్మి మాట్లాడుతూ లింగ వివక్షత చూపకూడదని అందరూ సమానమే అని మొక్కలు నాటించే కార్యక్రమం చేపడుతూ గర్భవతులు బాలింతలను ఉద్దేశించి మాట్లాడారు గ్రామ పెద్దలు,అంగన్వాడీ టీచర్స్ , ఈ కార్యక్రమంలో ప్రభావతి ధారిణి పవిత్ర మరియు ఆరోగ్య సిబ్బంది ప్రగతి సిబ్బంది సురేష్ పాల్గొన్నారు

# వ్యవసాయ యంత్ర పరికరాలు రైతులకు సబ్సిడీ ద్వారా పంపిణీ

**మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్.ఎండి షఫీ నాయక్**




**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 22:**సోమవారం లక్కిరెడ్డి పల్లె మండల అగ్రికల్చర్ ఆఫీసు నందు మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ ఎండి షేక్ షఫీ నాయక్ ఆధ్వర్యంలో వ్యవసాయ యంత్ర పరికరాలు బ్యాంకులకు 80% రాయితీపై కిసాన్ డ్రోన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ షఫీ నాయక్ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం సులువుగా ఉపయోగ కరమైన పరికరాలు , బ్యాంకులకు , సబ్సిడీ, ద్వారా పంపిణీకి , ఈ పథకం రైతులకు ఉపయోగపడుతుంది. మండలంలో అన్ని గ్రామాల్లో రైతులకు సువర్ణ అవకాశం కల్పించారని కోరారు. దృఢ సంకల్పంతో రైతు బిడ్డగా , రైతులు బాధల్లో తెలుసుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు, రాష్ట్ర రవాణా , క్రీడ , మంత్రి మండిపల్లి రామ ప్రసాద్ రెడ్డి ఈ పథకం రైతులకు ఎంతో ఉపయోగకరమని మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ ఎండి షేక్ షఫీ నాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు. రైతులకు పోలాలకు ,పండ్ల తోటలకు , వరి పొలాల్లో, కూరగాయల సాగు, కోసం మందులు కోరకు పిచికారి చేసుకోవడానికి సులువుగా ఉండడానికి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏవో రాజ కుమారి, మల్లికార్జున నాయుడు, రైతులు, టిడిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సంజ్ఞ భాషలతో అన్ని వర్గాల ప్రజల సమైక్యత సాధన

**(23 సెప్టెంబర్ "అంతర్జాతీయ సంజ్ఞ లేదా సంకేత భాషల దినోత్సవం" సందర్భంగా)**

సంజ్ఞ లేదా సంకేత భాష చెవిటి వారికి చదువు నేర్చుకోవడానికి, సమాచార వితరణకు, అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి, మన ప్రత్యేకతను చాటు కోవడానికి, సమ్మిళిత అభివృద్ధికి మహా వరంగా మారింది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 300 వరకు "సంజ్ఞ భాషలు" లేదా "సైన్ లాంగ్వేజెస్" ఉన్నాయి. సంజ్ఞ భాషలకు ప్రత్యేక పదకోశం, విలక్షణ వ్యాకరణం ఉంటాయి. సంజ్ఞ భాషలకు ప్రధాన ఉదాహరణలుగా భారతీయ, అమెరికన్, బ్రిటీష్ సంకేత భాషలు వస్తాయి. సంజ్ఞ భాష వ్యక్తీకరణకు ముఖ కవళికలు, బాడీ లాంగ్వేజ్‌లు ప్రధానమైనవిగా గుర్తించబడ్డాయి. సంజ్ఞ భాషను నేర్చుకోవడం ద్వారా వినికిడి లోపం కలిగిన అభాగ్య దివ్యాంగుల సమస్యలు అర్థం చేసుకోవడంతో పాటు వారి పట్ల సహానుభూతి పెరుగుతుంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు 72 మిలియన్ల చెవిటి దివ్యాంగులు ఉన్నారు. సహజ సిద్ధమైన సంజ్ఞ భాషల పట్ల సాధారణ ప్రజల్లో అవగాహన చాలా తక్కువగా కనిపిస్తుంది. చెవిటి వారు ప్రజలతో మమేకం కావడం, ప్రయాణాలు చేయడం, విద్యాభ్యాసం, కమ్యూనికేషన్ చేయడం, సమావేశాలకు హాజరు కావడం లాంటి సందర్భాలకు సంకేత భాష ప్రయోగించబడుతుంది.

**వినికిడిలోపం కలిగిన దివ్యాంగులకు వరంగా సంజ్ఞ భాష:**
చెవిటి తనకంతో బాధ పడుతున్న ప్రజలు ప్రజలతో మమేకం కావడానికి సంజ్ఞ భాష ఓ అద్భుత వరంగా మారింది. సంజ్ఞ భాష ప్రాధాన్యం గుర్తించిన ఐరాస 2017లో తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రతి ఏట 23 సెప్టెంబర్ రోజున "అంతర్జాతీయ సంజ్ఞ భాష దినం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ సైన్ లాంగ్వేజెస్)"ను పాటించడం జరుగుతున్నది. చెవిటి వ్యక్తులు, ముఖ్యంగా వినికిడిలోపం కలిగిన యువతకు సంజ్ఞ భాష ప్రాధాన్యం వివరిస్తూ, వారికి ఈ భాషను నేర్పడం విధిగా జరగాలి. స్థానిక స్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయి వరకు చెవిటి ప్రజల సమస్యలను చర్చిస్తున్న వేదికల సమన్వయంతో సంజ్ఞ భాషను ఉపయోగించడం, అభివృద్ధి చేయడం, ప్రచారం చేయడం కొనసాగుతున్నది. వినికిడిలోపం కలిగిన ప్రజలను సాధారణ జనజీవన స్రవంతిలో కలిసి పోవడానికి సంజ్ఞ భాష ఉపకరిస్తున్నది. అంతర్జాతీయ సంజ్ఞ భాషల దినం-2025 ఇతివృత్తంగా "ప్రజలకు ఐక్యం చేస్తున్న సంజ్ఞ భాష(సైన్ లాంగ్వేజ్ యునైట్స్ అజ్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ దినోత్సవ వేదికల్లో అవగాహన కలిపించడం, చెవిటి నిపుణుల ప్రసంగాలు ఏర్పాటు చేయడం, సంజ్ఞ భాష గూర్చి తెలుసుకోవడం, సైన్ లాంగ్వేజ్ క్లబ్బులు ఏర్పాటు చేయడం లాంటివి నిర్వహిస్తారు. సాధారణ పౌర సమాజంతో చెవిటి వారిని అనుసంధానించడానికి సంజ్ఞ భాషలు చక్కగా ఉపయోగపడుతున్నాయి. మాటల్లో చెప్పలేని అద్భుత భావాలను సంజ్ఞలతో వ్యక్తం చేయడం ఓ అపురూప సందర్భం. సంజ్ఞ భాష ఒక కమ్యూనికేషన్ సాధనమే కాదు, అది రెండు హృదయాల కలయిక అవి తెలుసుకోవాలి. అందరితో సమానంగా విద్యను అభ్యసించడానికి సంజ్ఞ భాష దోహదపడుతున్నది. వినికిడా లోప దివ్యాంగుల మానవ హక్కుల పరిరక్షణలో సంజ్ఞ భాషలు సదా ఉపయోగపడుతున్నాయి. అన్ని అవయవాలు చక్కగా ఉన్న ప్రజలు సంజ్ఞ భాషలోని మౌళిక అంశాలను చేర్చుతొని, ఆ వర్గం ప్రజలతో సరదాగా మాట్లాడుదాం, మేం ఉన్నామన్న ధైర్యాన్ని అందిద్దాం.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# జీఎస్టీ పన్ను తగ్గింపు నిర్ణయంతో పేద మధ్యతరగతి జీవితాల్లో మార్పు...

**దేశంలోకి చాలా విదేశీ వస్తువులు వచ్చాయి... విదేశీ వస్తువుల వినియోగం తగ్గించాలి...**
**ప్రజలు మేడిన్ ఇండియా ఉత్పత్తులే వాడాలి..**
**మోడీ ప్రభుత్వం ఆత్మ నిర్భర్ భారత్ దిశలో ప్రయాణిస్తుంది...**
**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి....**





**కరీంనగర్:**మోడీ ప్రభుత్వం నేటి నుంచి అమల్లోకి తీసుకువచ్చిన జీఎస్టీ పన్నుల భారం తగ్గింపుతో పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరిగే అవకాశం ఉందని, వారి జీవితాల్లో మార్పు రానుందని బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. జీఎస్టి పన్నుల తగ్గింపు నేటి నుంచి అమల్లోకి వచ్చిన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ హుజరాబాద్ పట్టణ శాఖ హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక బజాజ్ షోరూం సందర్శన కార్యక్రమం చేపట్టింది. ఇట్టి ప్రోగ్రాంకు బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చాక ప్రజలందరూ ఉపయోగించుకునే 80 శాతం వస్తువులపై టాక్స్ తగ్గింపు ఇదే మొదటిసారి అన్నారు. జీఎస్టీ విషయంలో ఐదు పన్ను స్లాబులను రద్దుచేసి ఒక సరళమైన మూడు అంచల విధానాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని తెలిపారు. ముఖ్యంగా నిత్యవసర వస్తువులకు 5 శాతం, సాధారణ వస్తువులకు 18 శాతం,విలాసవంతమైన,హానికరమైన వస్తువుల కు 40 శాతం తో జీఎస్టీ లో మార్పులు చేపట్టారని వివరించారు. జిఎస్టి సంస్కరణల కారణంగా నవరాత్రుల వేల నేటి నుంచి దేశంలో ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు, సంతోషాలు రానున్నాయన్నారు. ప్రజలకు అనునిత్యం అవసరమయ్యే 99 శాతం వస్తువులు ఐదు శాతం స్లాబ్ లోకి మార్చడం జరిగిందని ,దీంతో ప్రజలకు ఆర్థిక ప్రయోజనం కలగనుందన్నారు. దేశంలోకి చాలా విదేశీ వస్తువులు వచ్చాయని, విదేశీ వస్తువుల వినియోగం తగ్గించాలన్నారు.ప్రజలు మేడిన్ ఇండియా ఉత్పత్తులే వాడాలని, దేశంలో తయారయ్యే వస్తువులను కొనాలని, స్వదేశీ వస్తువుల ను ప్రోత్సహించాలని , అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు.మోదీ ప్రభుత్వం ఆత్మ నిర్భర్ భారత్ దిశలో ప్రయాణిస్తుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు ఈదులకంటి రవీందర్ రెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ మాజీ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు మాజీ ఫ్లోర్ లీడర్ పైళ్ల వెంకటరెడ్డి సీనియర్ నాయకులు తిప్ప బత్తిని రాజు యాంసాని శశిధర్ సబ్బని రమేష్ కొడిమ్యాల పవన్ మోతె తిరుపతి కొండల్ రెడ్డి నీలం రవీందర్ తాళ్లపెల్లి దేవేంద్ర ఆవుల సదయ్య పున్నం తాళ్లపల్లి హరీష్ గుర్రం సంతోష్ చల్లూరి శ్రీధర్ యాట రాజేష్ ఖన్నా రావుల పున్నమి చందర్ మర్రి రవీందర్ తాళ్లపల్లి దేవేంద్ర నరేడ్ల చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డిటి పరిరక్షణ కమిటి ఉద్యమ కార్యాచరణకు వైసీపీ మద్దతు!







**అనంతపురం :**ఆర్డిటి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిన్నటి దినం ప్రెస్ క్లబ్ లో జరిగిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రకటించిన ఉద్యమ కార్యాచరణకు వైసిపి పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని, ఇప్పటికే ఆర్డిటి పరిరక్షణ పోరాట కార్యక్రమాలను సొంతంగా నిర్వహించడంతో పాటు,అఖిలపక్ష కమిటీ పోరాటాలకు సంఘీభావం తెలియజేసిందని,ఈరోజు వైయస్సార్సీపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో తీర్మానించారు.గత 56 ఏళ్లుగా అనంతపురం కేంద్రంగా సేవలందిస్తున్న ఆర్ డి టి కి విదేశాల నుంచి వచ్చే విరాళాలను నిలిపివేయడం సరైనది కాదని,దీని వల్ల ఇటు ఆంధ్రప్రదేశ్,అటు తెలంగాణ రాష్ట్రాల పేదలు,అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోతారు,మరీ ముఖ్యంగా అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లా ప్రజలకు ఆర్డిటి అందించే విద్య,వైద్య సేవలకు వందల కోట్లు ఖర్చు చేస్తున్నదని,ప్రస్తుతం అవి మూతపడితాయి,వేల మంది ఉద్యోగులు బజారున పడతారు.ఇప్పటికే విద్యార్థులకు ఇస్తున్న స్కాలర్ షిప్ లు, మహిళలకు ఇస్తున్న స్వయం ఉపాధి రుణాలు,పేదలకు ఇస్తున్న వైద్య ఖర్చుల ఆర్థిక సహాయం పూర్తిగా నిలిచిపోయాయి. సత్య సాయి జిల్లాలో బత్తలపల్లి,అనంతపురం జిల్లాలో కళ్యాణదుర్గం,కనేకల్ లో సుమారు 600 పడకలతో ఆసుపత్రులు నిర్వహిస్తూ పేదలకు ఉచితంగా, మధ్యతరగతికి నామమాత్రపు ఫీజులతో ఖరీదైన శస్త్ర చికిత్సలు చేస్తున్నారు, అవికూడా మూతపడతాయి. బత్తలపల్లిలో శిక్షణ పొందుతున్న 50 మంది పీజీ వైద్య విద్యార్థులు,150 మంది నర్సింగ్ విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరం. జీతాలు ఇవ్వలేక ఇప్పటికే 50 శాతం మంది ఉద్యోగులను తొలగించారు.ఇంతటి ప్రాధాన్యతను కలిగిన ఆర్డిటి సంస్థను కాపాడుకోవడం రాజకీయ పార్టీల ప్రథమ కర్తవ్యంగా భావించి ఉద్యమ కార్యాచరణకు సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో పాటు ప్రత్యక్షంగా పాల్గొంటామని, అయితే అతి ముఖ్యమైన దసరా పండుగ ఉన్న కారణంగా ఉద్యమ కార్యాచరణలో కొన్ని మార్పులు చేసుకోవాలని, ఈనెల 29వ తేదీ కేంద్ర కార్యాలయాల ముట్టడి, పండుగ తరువాత జాతీయ రహదారుల దిగ్బంధం లాంటి కార్యక్రమాలు తీసుకుంటే బాగుంటుందని ఆర్డిటి పరిరక్షణ కమిటీకి సూచించింది.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి,కళ్యాణ్ దుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య, వైఎస్ఆర్సిపి నేతలు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయాలను డిజిటలైజేషన్ చేసే అవకాశం ప్రభుత్వానికి ఉందా గ్రంథాలయాల్లో ఖాళీగా ఉన్న పోస్టులను ఎప్పటిలోగా భర్తీ చేస్తారు

**అనంతపురం :**మేజర్ పంచాయతీల్లో మినీ గ్రంథాలయాలు ఏర్పాటు చేస్తే ప్రజలకు ఎంతో ఉపయోగకం ˇమని గ్రంథాలయాలు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించిన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి.గ్రంథాలయాలు దేవాలయాలు విద్యాలయాలు మానవ జీవిత మునుగడకు ప్రతిరూపాలని ఆనాటి ప్రముఖ కవి విద్య సంస్కర్త రచయిత చిలకమర్తి లక్ష్మీనరసింహం చెప్పిన ఒక మాటను ఉదాహరణంగా ప్రస్తావించారు. రాష్ట్రంలో గ్రంథాలయాల అభివృద్ధి వాటిలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలపై రాష్ట్ర అమరావతి రాజధానిలో ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ సమావేశాల్లో సోమవారం ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో గ్రంథాలయాల అభివృద్ధిపై ప్రత్యేకంగా మాట్లాడుతూ, గాలి నీరు లేక బ్రతకవచ్చునేమో గ్రాసమును లేక ఎట్లెట్లో గడపవచ్చునేమో. గడపవచ్చునే ఒక గడియ నైన గ్రంథము లేని గ్రామం నందు.అని ఆనాటి కవి చిలకమర్తి లక్ష్మీనరసింహం చెప్పిన మాటలను , గాలి నీరు ఆహారం లేకపోయినా ఎలాగో బతకవచ్చు గ్రంథాలయాలు లేని గ్రామాలలో బతకడం కష్టమని ప్రముఖ మహా కవి చెప్పిన మాటలను వివరిస్తూ ఈ సందర్భంగా అసెంబ్లీ లో ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రత్యేకంగా గ్రంథాలయాల సమస్యలపై ప్రధానంగా ప్రస్తావించారు.రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాల్లో పనిచేసే సిబ్బంది జీతాలకు తగినంత గ్రాంటు ఇవ్వకపోవడం వల్ల స్థానిక సంస్థల నుంచి వచ్చే గ్రంథాలయ సెస్ ఆదాయాన్ని గ్రంథాలయాల నిర్వహణ కోసం కేటాయించాల్సి ఉంది కానీ చాలా చోట్ల స్థానిక సంస్థలు ఈ నిధులను వేరే అవసరాలకు వాడుకుంటూ గ్రంథాలయాలకు చెల్లించకుండా బకాయిలు పెడుతున్నారు. దీనివల్ల గ్రంథాలయాల అభివృద్ధి ఆగిపోవడం, తత్ఫలితంగా కొత్త పుస్తకాల కొనుగోలు లెకపోవడం నూతన గ్రంథాలయాల నిర్మాణం చేసుకోవడం వాస్తవమేనా అని రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని కోరుతున్నాను. అన్ని జిల్లా కేంద్రాల్లో ఉన్న గ్రంథాలయాలను డిజిటలైజేషన్ చేసే అవకాశం ప్రభుత్వానికి ఏమైనా ఉందా అని అడిగారు. గ్రంథాలయాలను డిజిటలైజేషన్ చేయడం వల్ల ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉండి వారికి అన్ని విధాలుగా ఉపయోగపడే విధంగా పుస్తకాలు అందుబాటులో లభించే అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం వీటిని గ్రంథాలయాలను డిజిటలైజేషన్ చేస్తే అందులో ఉన్న విజ్ఞానాన్ని ప్రజలకు ఉపయోగపడే విధంగా వాటి లాగిన్ ,పాస్వర్డ్ లను లైబ్రరీలకు వచ్చే వారికి అందజేయడం వల్ల ఎంతో ఉపయోగకరంగా సౌకర్యంగా ఉంటుందని ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రస్తావించారు.అదేవిధంగా రాష్ట్రంలో ఈ గ్రంథాలయాల్లో రెండు వేల పైచిలుకు పైగా లైబ్రరియన్లు, వాచ్మెన్లు రికార్డు అసిస్టెంట్లు పోస్టు చాలా కాలంగా ఖాళీగా ఉన్నాయని వీటిని భర్తీ చేసే అవకాశం ప్రభుత్వానికి ఉందా ?అని సంబంధిత శాఖ మంత్రిని ఎమ్మెల్యే పల్లె సిందూర రెడ్డి కోరారు.




గ్రంథాలయాల్లో ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే డీఎస్సీ గ్రూప్ 1 గ్రూప్ 2, సివిల్ ,రైల్వే ,పోస్టల్ ఇతర పోస్టుల వంటి పోటీ పరీక్షలకే కాకుండా వివిధ బ్యాంకు కోచింగ్ వంటి వాటికి ప్రిపేర్ అయ్యే నిరుద్యోగులకు అవసర మయ్యే పుస్తకాలను ప్రభుత్వం ధర ఏర్పాటు చేసే అవకాశం ఉందా అని అడిగారు ఇప్పటికైనా జిల్లా గ్రంథాలయాల్లో ఎప్పటికప్పుడు మారుతున్న కాలానికి అనుగుణంగా పుస్తకాలను అందుబాటులోకి తీసుకొచ్చి వీటిని ఏర్పాటు చేస్తే బాగుంటుం దని ప్రభుత్వం ద్వారా ఎమ్మెల్యే సంబంధిత రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబునుప్రత్యేకంగా కోరారు. అంతేకాకుం డా నేటి యువతరంలో రోజురోజుకు తగ్గిపోతున్న నైతిక విలువలను పెంపొందించడానికి అన్ని గ్రంథాలయాల్లో రామాయణం, మహాభారతం ,భాగవతం, పంచతంత్రం,పెద్ద బాలశిక్ష , సుమతీ శతకాలు, వేమన పద్యాలు వంటి నీతి పుస్తకాలు ఏర్పాటు చేస్తే ఇప్పటి యువతరానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వానికి విన్నవించారు.అదేవిధంగా మేజర్ పంచాయతీల్లో బుక్ డిపాజిట్ సెంటర్ చేసే బదులుగా మినీ లైబ్రరీలు ఏర్పాటు చేసే అవకాశాలు ప్రభుత్వానికి ఏమైనా ఉన్నాయా అని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా కోరారు. పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా ఈ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులతో చర్చించి వీటిపై తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి సమాధానమిచ్చారు.

# సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు,ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కె. తిక్కన్నకు విప్లవ జోహార్లు

**కామ్రేడ్ తిక్కన్న మూడవ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన ప్రజాసంఘాల నాయకులు**
**సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె.నాగరాజు**





**ఆదోని :**విప్లవోద్యమ కార్మిక నేత, సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కె.తిక్కన్న మూడవ వర్ధంతి సభను ,సోమవారం నాడు స్థానిక ఆదోని పట్టణంలోని ఐ. ఎఫ్.టి.యు కార్యాలయం నందు విప్లవకారుల మధ్యన ఘనంగా నిర్వహించారు. కామ్రేడ్ తిక్కన్న వర్ధంతి కార్యక్రమానికి ఐ. ఎఫ్.టి.యు జిల్లా సహాయ కార్యదర్శి కె.చెన్నకేశవులు అధ్యక్షత వహించారు.ముందుగా ఆయన చిత్రపటానికి సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె.నాగరాజు, కామ్రేడ్ తిక్కన్న సహచరిణి సుశీలమ్మ, మరియు విప్లవ శ్రేణులు పూలమాల వేసి నివాళులర్పించారు .కామ్రేడ్ తిక్కన్న మూడవ వర్ధంతి సందర్భంగా సిపిఐ(ఎంఎల్ )న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్య దర్శి కె.నాగరాజు మాట్లాడుతూ కామ్రేడ్ తిక్కన్న జీవితం విప్లవోద్యమానికే అంకితమయ్యాడని ,తన చివరి శ్వాస వరకు విప్లవ పార్టీలో కొనసాగాడని అన్నారు .తన చిన్నతనం నుండే ఏటీర్ ఆయిల్ మిల్లులో తన కార్మిక పోరాటం మొదలు పెట్టాడని ,ఆదోనిలో అశేష కార్మిక వర్గాన్ని కూడగట్టుకొని కార్మికుల హక్కుల కోసం జరిగే పోరాటాల్లో క్రియాశీలక పాత్ర పోషించారని అన్నారు.కామ్రేడ్ తిక్కన్న 2022 సెప్టెంబర్ 22వ తేదీన అర్ధరాత్రి అనారోగ్యంతో ఆదోనిలో మరణించారని తెలిపారు. ఆయన మరణం కర్నూలు జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా విప్లవ పోరాటాలకు తీవ్రమైన నష్టం అని అన్నారు. కే .తిక్కన్న ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పని చేశారని తెలిపారు. ఆయన మరణం పీడిత ప్రజా ఉద్యమాలకు తీరని నష్టం అన్నారు .జిల్లాలో ప్రజల కోసం కార్మికుల కోసం రైతాంగ విద్యార్థి ఉద్యమాలకు ఆయన చేసిన సేవలను కొనియాడారు.పి.డి.ఎస్.యు రాష్ట్ర నాయకులు కె.సోమశేఖర్, సీపీఐ(ఎంఎల్)చంద్రపుల్లా రెడ్డి పార్టీ నాయకులు కె.నరసన్న మాట్లాడుతూ నేడు మోడీ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో 64 కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసిందన్నారు. ప్రభుత్వ ఆస్తులను విక్రయించగా లక్షల కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు చేరాయన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం విధానాలను ప్రతిఘటించాల్సిన రాష్ట్ర అధికార ప్రతిపక్ష పార్టీలు పోటీపడి ఆయనకు సాగిల పడుతున్నాయ న్నారు.రాష్ట్ర విభజన హామీలు అమలు జరగకపోయినా ఆంధ్రకు అన్ని విధాల అన్యాయం జరుగుతున్న వీరికి పట్టింపు లేదని తెలిపారు. మరోపక్క ప్రగతిశీల శక్తులను, మేధావులపై ,రచయి తలపై ఉపా, దేశద్రోహం లాంటి చట్టాలను అమలు చేస్తూ తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేసే క్రమంలో తిక్కన్న మరణం ప్రజానీకానికి తీవ్రమైన నష్టంగా వారు భావించారు. కార్మిక వర్గ విముక్తి కోసం పోరాడటమే కామ్రేడ్ తిక్కన్న కు మనం ఇచ్చే నిజమైన ఘన నివాళి అని తెలియజేశారు. అనంతరం పి.డి.ఎస్.ఓ రాష్ట్ర నాయకులు తిరుమలేష్ ,బి.డి.ఎస్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ రమేష్ మాట్లాడుతూ ఆదోని పట్టణంలో కామ్రేడ్ తిక్కన్న గారు ప్రజల దైనందిన సమస్యలపై చేసిన పోరాటాలను, కార్మిక వర్గానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉసేన్ భాష ,నరేంద్రబాబు, శివరాం,వీరలోకేశ్,నాగరాజు,సాయి,ఉదయ్,రంజిత్,మల్లప్ప,వీరేంద్ర మరియు ప్రజాసంఘాల కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రజా సమస్యలను వేగవంతంగా పరిష్కరించండి

**పి.జి.ఆర్.ఎస్ వచ్చిన అర్జీలను గడువు లోపు పరిష్కారం అయ్యేటట్టు చర్యలు తీసుకోండి.**
**అర్జీలను నాణ్యతగా పరిష్కరించండి.**
**ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్**






**ఆదోని :**పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం - పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఏ ఒక్క అధికారి నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి అర్జిదారులను సంతృప్తిపరిచేలా చూడాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గారు పేర్కొన్నారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం - పిజిఆర్ఎస్ లో సబ్ కలెక్టర్ పాల్గొని డివిజన్లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. .మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ గడువు లోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బియాండ్ ఎస్ ఎల్ ఏ లోకి వెళ్లకుండా చూడాలన్నారు.

1. ఆదోని మండలం నాగలాపురానికి చెందిన లక్ష్మికి సంబంధించి ఎమ్మిగనూరు మండలం కోటెకల్ గ్రామం నందు సర్వే నంబర్ 609 నందు 1.65 ఎకరాలు ఉండగా రీసర్వేనంతరం కేవలం 40 సెంట్ల భూమి మాత్రమే చూపిస్తున్నది. దయతో విచారణ చేసి నా యొక్క భూమిని ఆన్లైన్ నందు నమోదు చేయవలసినదిగా అర్జీ సమర్పించుకున్నారు.
2. మంత్రాలయం మండలం వగరూరు గ్రామానికి చెందిన షేక్ వాహబ్ సాబ్ కి సంబంధించి సర్వే నంబర్ 25/ఏ నందు 5.839 ఎకరాల భూమి కొనుగోలు ద్వారా సంక్రమించినది. ప్రస్తుతం సదర భూమి ఆన్లైన్ నందు వేరే వారి ఎల్పిఎం, సర్వే నంబర్ నమోదైనది. దయతో విచారణ చేసి నా యొక్క సర్వే నంబర్, ఎల్పిఎం నంబరు ను నమోదు చేయవలసినదిగా అర్జీ సమర్పించుకున్నారు.
3. కౌతాళం మండలం హల్వి గ్రామానికి చెందిన ఊచమ్మ సంబంధించి నా భర్త గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. ప్రస్తుతం నాకు వితంతువు పెన్షన్ మంజూరు చేయగలరని అర్జీ సమర్పించుకున్నారు.

ఈ కార్యక్రమంలో కార్యాలయపు పరిపాలన అధికారి వసుంధర, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య,డిఎల్పిఓ తిమ్మక్క, డి ఎల్ డి వో బాలకృష్ణారెడ్డి, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పద్మనాభ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి, ఆర్డీవో కార్యాలయపు పరిపాలన అధికారి రమాదేవి,ఉప తహశీల్దారు బాబు, తదితరులు పాల్గొన్నారు

# కూటమి ప్రభుత్వంలో జిల్లాకు అన్యాయం జరగనివ్వం

**ఆర్డీటీ సేవలు యధావిధిగా కొనసాగుతాయి.ఎమ్మెల్యే దగ్గుపాటి**



**అనంతపురం :**మంత్రి లోకేష్ చొరవపై ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటిఆర్డీటీ విషయంలో ఎలాంటి ఆందోళన వద్దన్న ఎమ్మెల్యేకూటమి ప్రభుత్వంలో అనంతపురం జిల్లాకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగదని అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు.ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ విషయంలో ఆందోళన నెలకొన్న నేపథ్యంలో.మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా చొరవ తీసుకుంటున్నట్టు తెలిపారు. ఆర్డీటీ సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు తెలుగు రాష్ట్రాల్లో అందిస్తున్న సేవలు అందరికీ తెలిసిందేనన్నారు. కొన్ని లక్షల కుటుంబాలు ఈ సంస్థపై ఆధారపడ్డాయన్నారు. ఈ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ చేయకపోవడం వలన విదేశాల నుంచి వచ్చే విరాళాలు ఆగిపోతున్న విషయంపై అంతటా ఆందోళన ఉందన్నారు.దీనిపై తాము ఇప్పటికే మన రాష్ట్ర ఎంపీల ద్వారా ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు హెూం మంత్రి అమిత్ షాను కలిసి ఆర్డిటీ విషయాన్ని వివరించామన్నారు. ఆయన కూడా సాను కూలంగా స్పందించారన్నారు. అయితే తాజాగా దీనిపై ప్రజల్లో ఆందోళన పెరిగిపోతున్న నేపథ్యంలో మంత్రి నారా లోకేష్ స్వయంగా కేంద్రంతో మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఆర్డీటీ సంస్థ నిర్వాహకులు మాంఛో ఫెర్రర్, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్తో సమావేశమయ్యా రన్నారు. ఈ సందర్భంలో మంత్రి లోకేష్ స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. ఆర్డీటీ సంస్థకు తాత్కాలిక పరిష్కారం కంటే శాశ్వత పరిష్కారం చూపే విధంగా కేంద్రంతో మాట్లాడుతున్నా రన్నారు. ఈ విషయంలో మంత్రి నారా లోకేష్ తీసుకుంటున్న చొరకు అనంతపురం నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే ఆర్డీటీ విషయంలో ?ఒక మంచి వార్త వింటారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆర్టీటీ సంస్థకు గాని, జిల్లా ప్రజలకు గాని ఇబ్బందికర పరిస్థితులు ఎప్పుడూ ఉండబోవని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ప్రజలు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

# డ్రైవర్లకు ఏటా 15000 ఇస్తామన్న హామీని ప్రభుత్వం నెరవేర్చాలని కలెక్టరేట్ వద్ద ధర్నా

**సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్**




**రాయచోటి :** ఎన్నికల ముందు ప్రతి డ్రైవర్ కు ఇచ్చిన హామీ ఏటా 15 వేల రూపాయలు తక్షణమే ఇవ్వాలని సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్ అన్నారు సోమవారం అన్నమయ్య జిల్లా కలెక్టరేట్ వద్ద సిపిఐ(ఎంఎల్ ) లిబరేషన్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రవాణా రంగం డ్రైవర్ సాధికార సంస్థ ఏర్పాటు చేసి అన్ని వర్గాల డ్రైవర్లకు ప్రమాద బీమా హెల్త్ ఇన్సూరెన్స్ విద్యా రుణాల వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేపట్టాలని ఆయన కోరారు డ్రైవర్లను ఓనర్ల చేసే లక్ష్యంతో వాహన కొనుగోళ్లకు నాలుగు లక్షల రూపాయల వరకు ఐదు శాతం పైబడిన వడ్డీ సబ్సిడీ కల్పించాలన్నారు బ్యాడ్జి కలిగిన ప్రతి ఆటో డ్రైవర్ కు అలాగే టాక్స్ డ్రైవర్ కు హెవీ లైసెన్స్ కలిగిన ప్రతి లారీ టిప్పర్ డ్రైవర్లకు ఏటా 15000 చొప్పున తక్షణమే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు డ్రైవర్లపై కూటమి ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఆయన కోరారు అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్ఓ మధుసూదన్ గారికి వినతి పత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్ )లిబరేషన్ ఏరియా నాయకులు రమణ టిప్పర్ల డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు వెంకటరమణ కార్యదర్శి వి మనోహర్ కమిటీ సభ్యులు ఓబులేసు రెడ్డప్ప రెడ్డి తదితర డ్రైవర్లు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణులను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన బాపట్ల ఎమ్మెల్యే మీద చర్యలు తీసుకోవాలి

**యాడికి :**యాడికి మండలం నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు సభ్యులు హెచ్చరించడం ఏమనగా శనివారం రోజున బాపట్ల ఎమ్మెల్యే రాజకీయ విమర్శలు నేపథ్యంలో పనిలేని మంగలోడు అది ఏదో బొచ్చు పీకినట్లు అని విమర్శించినారు మీకు ఇది తగదు మీకు ప్రజలు మంచి పరిపాలన అందించి రాష్ట్ర పరిపాలన చేయమని ప్రజలు ఎన్నుకోవడం జరిగింది కానీ మీరు కులాన్ని ప్రత్యేకంగా చిన్న చూపుతో మాట్లాడడం తగదు మీరు ఒక ప్రెస్ మీట్ పెట్టి ప్రెస్ మీట్ లో ఏం మాట్లాడుతున్నారో మీకే అవగాహన లేదు భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు చేయడం వలన రాష్ట్రంలో ఉన్న నాయి బ్రాహ్మణులు అందరూ నీకు తగిన గురపాటం చెప్పే రోజు వస్తుందని మీకు హెచ్చరిస్తున్నాము రాష్ట్రంలో ఉన్న నాయి బ్రాహ్మణులు అందరూ ఈ వ్యాఖ్యల పట్ల చాలా బాధపడుతూ మనోవేదనకు గురి అవుతున్నారు రాజకీయ నాయకులు, రాజకీయ విమర్శలు చేయలే తప్ప ప్రత్యేకంగా కులాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయం చేయడం తగదని కావున ఈరోజు యాడికి మండల నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు బాపట్ల ఎమ్మెల్యే వేగశన నరేంద్ర వర్మ కు హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు రామేశ్వరుడు, సంజీవ రాయుడు, రామసుబ్బయ్య, లక్ష్మీనారాయణ ఓబులేసు, వెంకట రంగనాయకులు, నారాయణస్వామి, అశోకు, నరేష్, లక్ష్మీనారాయణ, రామకృష్ణ, రామాంజనేయులు, బాలాంజనేయులు, కృష్ణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# రంపచోడవరం : గ్రీవెన్స్ లో 98 అర్జీలు



**అల్లూరి జిల్లా :**
రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్ లో 98 అర్జీలు వచ్చాయని అధికారులు తెలిపారు. పి ఓ స్మరణ రాజ్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కొన్నింటిని అక్కడే పరిష్కరించారు. మిగిలిన సంబంధిత అధికారులకు పరిష్కారం నిమిత్తం పంపించారని పేర్కొన్నారు. ప్రతి అర్జీని బాధ్యతాయుతంగా పరిష్కరించాలని, పిఓ ఆదేశించారు.


# వెలుగు వివో ఏ లా చేతివాటం డోలాయమానంలో డ్వాక్రా మహిళా సంఘాలు.





**ఏలూరు జిల్లా :**లింగపాలెం మండలం 2021 22 సంవత్సరంలో కరోనా సమయాలలో అరటి పండ్లు బత్తాయి కాయలు పంపిణీ కార్యక్రమంలో నిధుల దుర్వినియోగం మూడు అరటి పండ్లు 380 రూపాయలు ఖరీదుగా సోషల్ ఆడిట్లో సీఏలు నమోదు చేశారు గ్రూప్ మహిళా సభ్యులకు ఐడి కార్డుల విషయంలో ఎక్కువ మొత్తంలో సొమ్ములు వసూలు చేశారు ఏమైనాయో తెలియదు లంకపల్లి మండలంలో వివోఏలు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు. అధికారులు చోద్యం చూస్తున్నారు లింగపాలెం మండలంలో లింగపాలెం మండలం చంద్రన్నపాలెం వివో ఏ. మరియు దోపిడీకి పాలపడుతున్న ఇప్పటివరకు వారిపై చర్యలు లేవు డబ్బులు రికవరీ చేయాలి 4 9 2025న ములకలంపాడు గ్రామపంచాయతీలో వివో ఏమోసలపై తెలుగు కార్యాలయంలో ఏపిఎం / వారికి లిఖితపూర్వకంగా రాసి ఇవ్వటం జరిగింది లింగపాలెం మండలంలోని వివోఏలకు సెల్ఫ్ వీరి ద్వారా జీతభత్యాలు జనవరి 22 నుండి 2022 సంవత్సరం వరకు చెల్లింపులు జరిగాయట మిగతా 2003 నుండి 2021 వరకు వివో ఎలా జీతభత్యాలు లేకుండా ఉచిత సేవ చేశారు అనే అంశాలపై అధికారులకు సమాచార హక్కు చట్టంపై లికిత పూర్వకంగా సమాచార హక్కు చట్టం నెంబర్ మరియు అడ్వకేట్ సముద్రాల వెంకటేశ్వరరావు తెలిపారు

# ఆధార్ శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : ఎంపీడీవో



**అల్లూరి :** అడ్డతీగల మండలంలోని, అడ్డతీగల, డి రామవరం,డి భీమవరం,తుంగమడుగులు, గ్రామాలలో ప్రభుత్వం నిర్వహించనున్న ఆధార్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అడ్డతీగల ఎంపీడీవో ఏ వి.వి. కుమార్ అన్నారు. ఈ నెల 23 నుంచి 26 వరకు ఆయా సచివాలయంలో ఆధార్ శిబిరాల ఏర్పాటు చేయనున్నట్లు ఎంపీడీవో తెలిపారు. ఇప్పటికే సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**మండల ఇన్చార్జ్ యనమల మదనమోహన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్.ఎండి షేక్ షఫీ నాయక్**



**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 22:**ప్రభుత్వం కొత్త విధానంలో స్మార్ట్ రేషన్ కార్డు ప్రజలకు అందిస్తుందని లక్కిరెడ్డిపల్లి టిడిపి మండల ఇంచార్జి యనమల మదనమోహన్ పేర్కొన్నారు. సోమవారం10 చౌకదుకాణాల డీలర్ అన్వర్ సమక్షంలో స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని ప్రవేశపెట్టి వికలాంగులు దీర్ఘకాలిక వ్యాధితో బాధపడే వారికి వృద్ధులకు ఈనెల 26 నుంచి ఇంటి వద్దకు రేషన్ సరుకులు తీసుకుపోయి రేషన్ డీలర్లు పంపిణీ చేస్తారని ఆయన తెలియజేశారు. ఈ స్మార్ట్ కార్డు వల్ల ప్రతి లబ్ధిదారుడు ఒకటో తేదీ నుంచి నెల చివరి వరకు నిత్యవసర సరుకులు తీసుకెళ్లవచ్చు అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్ఎండి షఫీనాయక్, బిజెపి మండల అధ్యక్షుడు కొండూరు వెంకటరామరాజు, మండల రేషన్ షాపుల డీలర్ల సంఘం అధ్యక్షుడు మండ్ల రామాంజనేయులు, టిడిపి నాయకులు మసూద్, మల్లికార్జున ధన ఆంజనేయులు మండల టిడిపి యువజన నాయకుడు కొలిమి పకీరయ్య జెకె రెడ్డి అహ్మద్ ఆదిమూలం గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల రూటే సపరేట్ - బండి నీది కాకపోయున ఫైన్ కట్టాల్సిందే - చలానా నీ పేరు మీద వచ్చేసింది కట్టాల్సిందే - బండి నంబర్ చూసుకోరా

**చిత్తూరు పోలీసులు రూటే సపరేట్...... చిత్తూరు పోలీసులు**







**భాకరాపేట:**తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు మండలం జంగావాండ్లపల్లె పంచాయతీ కురవపల్లె గ్రామానికి చెందిన సింహాల మోహన ( చిన్నగొట్టిగల్లు మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు) ఎపీ 03 బియు 0430 డిస్కవరీ ద్విచక్ర వాహనం కలదు. అయితే 24-07-2025 నా 3.30 గంటల సమయంలో పోన్ మాట్లాడుతూ, హెల్మెట్ లేకుండా చిత్తూరు నగరంలో వెళుతుండగా చలానా (ఫైన్) వేసినట్లు మెసేజ్ వచ్చింది. దీనికి సంబంధించి చిత్తూరు ఎస్పీ గారి కార్యాలయం నుంచి రెండు సార్లు ఫోన్ కూడా చేశారు. ఈ విషయం గా సంబందిత అధికారులకు మీరు పైన్ వేసిన బండి పైన్ వాహనం అందులో నంబరు కూడ స్పష్టం గా కనబడుతోంది మీరు పరిశీలించాలని కోరారు .అయినా రిమైండర్ -3 మీకు వేసిన ఫైన్ చెల్లించాల్సిందే నని మెసేజ్ పంపించారు. నాది కాని బండికి నేను ఎందుకు కట్టాలి. పోలీసులు ఎందుకు ఎన్ని మార్లు చెబుతున్నా పట్టించుకోకుండా మెసేజ్ లు పంపుతున్నారు. ఈ విషయమై ఉన్నతాధికారులు స్పందించి నాకు న్యాయం చేయాలని బాధితుడు వాపోతున్నారు. ఇటువంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాడు. చలానా జెనరేట్ అయిన తరువాత చెల్లించాల్సిందే నని మెసేజ్ లు పంపడం జరుగుతుందన్నారు.

# టీ20ల్లో చరిత్ర సృష్టించిన అభిషేక్ శర్మ




ఆసియా కప్‌లో భారత్ జైత్రయాత్ర కొనసాగుతున్నది. సూపర్-4లో పాకిస్థాన్‌ను 6 వికెట్ల తేడాది మట్టికరిపించింది. దాయాది నిర్దేశించిన 172 పరుగుల లక్ష్యాన్ని మరో 7 బాల్స్ మిగిలి ఉండగానే ఛేదించింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ , శుభ్‌మన్ గిల్ టీమ్ఇండియాకు మంచి ఓపెనింగ్ ఇచ్చారు. అభిషేక్ శర్మ ఫోర్లు, సిక్సులతో పాక్ బౌలర్లను ఓ ఆటాడుకున్నాడు. ఈ క్రమంలో టీ20ల్లో తక్కువ బాల్స్‌లో 50 సిక్సులు కొట్టిన బ్యాటర్‌గా రికార్డుల్లోకెక్కాడు. కేవలం 331 బంతుల్లోనే 50 సిక్సులు బాదిన తొలి వ్యక్తిగా చరిత్ర సృష్టించాడు. ఇప్పటివరకు ఆ రికార్డు వెస్టిండీస్ ఆటగాడు ఈవిన్ లూయిస్ పేరుపై ఉన్నది. అతడు 366 బంతుల్లో ఈ ఫీట్ సాధించాడు. మూడో స్థానంలో అడ్రే రస్సెల్ ఉండగా, హజ్రతుల్లా జాజై (అఫ్ఘనిస్థాన్), టీమ్ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 350 బంతుల్లో 50 సిక్సులు కొట్టిన వారి జాబితాలో నాలుగు, ఐదో స్థానాల్లో ఉన్నారు.ఇక ఈ మ్యాచ్‌లో 39 బంతుల్లోనే 6 ఫోర్లు, 5 సిక్స్‌లతో 74 రన్స్ చేసిన అభిషేక్ మరో రికార్డును కూడా సొంతం చేసుకున్నాడు. ఇన్నింగ్స్ తొలి బంతికే సిక్సర్ బాదాడు. దీంతో అంతర్జాతీయ టీ20ల్లో రెండుసార్లు తొలి బంతికే క్స్‌లు బాదిన తొలి భారత క్రికెటర్‌గా నిలిచాడు.

## భారత్ - పాకిస్తాన్ మ్యాచ్‌లో అభిషేక్ , రౌఫ్ వాగ్వాదం



దుబాయ్‌లో ఆదివారం జరిగిన ఆసియా కప్ మ్యాచ్‌లో భారత్ మరోసారి పాకిస్తాన్‌పై ఘన విజయం నమోదు చేసింది. ఈ క్రమంలోనే భారత ఓపెనర్ అభిషేక్ శర్మ, పాకిస్తాన్ ఫాస్ట్ బౌలర్ హరీస్ రౌఫ్‌తోజరిగిన వాగ్వాదంపై మౌనం వీడాడు. అలాగే, ఈ మ్యాచ్‌లో భారతవైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కి కూడా సపోర్ట్ చేశాడు. ఈ ఉద్వేగభరిత మ్యాచ్‌లో భారత్ ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది. అసలు ఏం జరిగిందో ఓసారి చూద్దాం.కవ్వించే ప్రయత్నంభారత్ పాకిస్థాన్ మ్యాచ్‌లో ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. షహీన్ అఫ్రిదీ బౌలింగ్‌లో వరుసగా రెండు బౌండరీలు కొట్టిన శుభమన్ గిల్, అతని స్లెడ్జింగ్‌కు స్పందిస్తూ వెళ్లి బంతి తెచ్చుకో అంటూ వ్యంగ్యంగా చెప్పాడు. తర్వాత రౌఫ్ బౌలింగ్‌కు వచ్చినప్పుడు, తన బంతులతో భారత ఓపెనర్లను కవ్వించే ప్రయత్నం చేశాడు. ఓ దశలో అభిషేక్ శర్మ..హారిస్ రౌఫ్ ఒకరికొకరు వాగ్వాదం తీవ్రమవుతున్న సమయంలో అంపైర్లు వచ్చి పరిస్థితి నియంత్రణలోకి తెచ్చారు. ఈ ఉద్రిక్త పరిస్థితుల్లోనూ భారత ఆటగాళ్లు సంయమనం కోల్పోకుండా భాగస్వామ్యం భారత్‌కు శుభారంభాన్ని లక్ష్యాన్ని ఈజీగా పూర్తి చేశారు.అభిషేక్ శర్మ సంచలన ఇన్నింగ్అభిషేక్ శర్మ తన బ్యాట్‌తో పాకిస్తాన్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. కేవలం 39 బంతుల్లో 74 పరుగులు చేసి, ఐదు సిక్సర్లు, ఆరు ఫోర్లతో మైదానాన్ని హోరెత్తించాడు. అతని విధ్వంసక ఇన్నింగ్స్ భారత్‌కు లక్ష్యాన్ని సులభంగా ఛేధించేందుకు దోహదపడింది. అభిషేక్‌తో పాటు శుభ్‌మన్ గిల్ కూడా ఓపెనింగ్‌లో అద్భుతంగా ఆడాడు. వీరిద్దరి భాగస్వామ్యం భారత్‌కు శుభారంభాన్ని అందించింది. ఈ ప్రదర్శనతో అభిషేక్ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును సొంతం చేసుకున్నాడ .అభిషేక్ శర్మ స్పందనపాకిస్తాన్ ఆటగాళ్ల వైఖరి తనను మరింత పట్టుదలతో ఆడేలా ప్రేరేపించిందని మ్యాచ్ అనంతరం అభిషేక్ శర్మ తెలిపాడు. పాక్ ఆటగాళ్లు అనవసరంగా మాతో వాగ్వాదం చేశారని, అది తనకు అస్సలు నచ్చలేదన్నాడు. అందుకే మా జట్టును గెలిపించాలని మరింత కసితో ఆడినట్లు చెప్పాడు. తాను, శుభ్‌మన్ గిల్ స్కూల్ రోజుల నుంచి కలిసి ఆడుతున్నాం. మేము ఒకరికొకరు అనుబంధంతో బ్యాటింగ్ చేస్తాం. ఈ రోజు మా రోజు. గిల్ కూడా పాకిస్తాన్ ఆటగాళ్ల మాటలకు తన బ్యాట్‌తో సమాధానం ఇచ్చాడని, అది చాలా నచ్చిందని పేర్కొన్నాడు.

## వరల్డ్ కప్ ఆరంభ వేడుకల్లో అస్సాం సింగర్‌కు నివాళి





స్వదేశంలో మరో 9 రోజుల్లో మహిళల వన్డే ప్రపంచ కప్ మొదల్వనుంది. సెప్టెంబర్ 30న ఆరంభ వేడుకల అనంతరం మెగా టోర్నీ షురూ కానుంది. ఈ సందర్భంగా దివంగత సింగర్ జుబిన్ గార్గ్)కు నివాళులు అర్పించనుంది బీసీసీఐ. ఈ విషయాన్ని ఆదివారం సెక్రటరీ దేవజిత్ సైకియా వెల్లడించాడు. ఇటీవలే సింగపూర్‌లో స్కూబా డైవింగ్ ప్రమాదంలో జుబీన్ మరణించిన విషయం తెలిసిందే'అస్సాం గాయకుడు జుబిన్ గార్గ్ అకాల మరణంతో ఆ రాష్ట్ర ప్రజలు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. ఈశాన్య ప్రాంతంలో ప్రముఖ వ్యక్తుల్లో ఒకరైన జుబిన్‌ను గౌరవించాలనుకుంటున్నాం. అందుకే.. మహిళల వన్డే వరల్డ్ కప్ ఆరంభ వేడుకల సందర్భంగా ఆయనకు నివాళులు అర్పించాలనుకుంటున్నాం. ఈ మేరకు అస్సాం క్రికెట్ సంఘం, భారత క్రికెట్ నియంత్రణ మండలి మధ్య అవగాహన కుదిరింది. తద్వారా జుబిన్‌ను గౌరవించడమే కాకుండా ఆయనకు నివాళులు అర్పిస్తాం' అని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ పేర్కొన్నాడు.వరల్డ్ కప్ ఆరంభ పోరులో ఆతిథ్య జట్లు భారత్, శ్రీలంక తలపడనున్నాయి. ఈ మ్యాచ్‌కు ముందు 40 నిమిషాల పాటు జుబిన్ స్మారక కార్యక్రమం జరుగనుంది. అలానే బాలీవుడ్ సింగర్ శ్రేయా ఘోషల్ తన మధురమైన గాత్రంతో అభిమానులను రంజింపజేయనుంది.

## బీసీసీఐ అధ్యక్షుడిగా మిథున్ మన్హాస్

- ముగిసిన నామినేషన్ల గడువు
- బరిలో ఢిల్లీ మాజీ క్రికెటర్ ఒక్కడే
- ఏజీఎంలో అధికారిక ప్రకటన



**ముంబై:** బీసీసీఐ తదుపరి అధ్యక్షుడెవరన్న ఉత్కంఠకు తెరపడింది. ఢిల్లీ జట్టు మాజీ కెప్టెన్ మిథున్ మన్హాస్ ప్రపంచ అత్యధిక ధనిక క్రికెట్ బోర్డు చీఫ్ కానున్నాడు. బీసీసీఐ అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలుకు ఆదివారం మధ్యాహ్నంతో గడువు ముగిసింది. అయితే మన్హాస్ ఒక్కడే నామినేషన్ వేయడంతో అతడి ఎన్నిక ఏకగ్రీవం కానుంది. న్యూఢిల్లీలో శనివారం బీసీసీఐ పెద్దల సమావేశం జరిగింది. ఐసీసీ చీఫ్ జైషా, బీసీసీ కార్యదర్శి దేవ్‌జీత్ సైకియా, ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా, ఢిల్లీ క్రికెట్ సంఘం అధ్యక్షుడు రోహన్ జైట్లీ తదితరులు ఈ భేటీకి హాజరయ్యారు. ఈ సమావేశంలో మిథున్ పేరును ఖరారుచేసినట్లు సమాచారం. ఆ మేరకు అతడు నామినేషన్ దాఖలు చేశాడు.. ఇక..వచ్చే ఆదివారం ముంబైలో జరిగే బీసీసీఐ ఐసీసీ చీఫ్ జైషా, బీసీసీ కార్యదర్శి దేవ్‌జీత్ సైకియా, ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా, ఢిల్లీ క్రికెట్ సంఘం అధ్యక్షుడు రోహన్ జైట్లీ తదితరులు వార్షిక సాధారణ సమావేశం సందర్భంగా బోర్డులో మిగిలిన మరికొన్ని కీలక పదవులను కూడా భర్తీ చేస్తారట. భారత మాజీ ఆటగాడు, కర్ణాటక క్రికెట్ సంఘం అధ్యక్షుడు రఘురామ్ భట్ బోర్డు చీఫ్ పదవికి చివరి నిమిషం వరకూ పోటీపడ్డాడు. కానీ బోర్డు పెద్దలు నచ్చజెప్పడ ంతో అతడు రేస్‌నుంచి వైదొలగినట్టు సమా చారం. దాంతో రఘురామ్ భట్ బీసీసీఐ కోశా?ధికారి పదవికి నామినేషన్ దేవజీత్‌సైకియాకార్యదర్శిగా కొనసాగనున్నాడు.

# మార్కెట్‌కు హెచ్-1బీ సెగ ఐటీ, స్థిరాస్తి రంగాల్లో అమ్మకాల ఒత్తిడి




ఈ వారం దేశీయ స్టాక్ మార్కెట్లను హెచ్-1బీ వీసాల ఫీజు పెంపు నిర్ణయం గట్టిగానే ప్రభావితం చేయవచ్చనిపిస్తున్నది. ముఖ్యంగా భారతీయ ఐటీ రంగ సంస్థల షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కోవచ్చని మెజారిటీ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. దీంతో లాభాల స్వీకరణకు ఆస్కారం ఉందనే చెప్పవచ్చు. నిజానికి సూచీల అప్‌ట్రెండ్‌కు గతవారం చివరి రోజునే బ్రేకులుపడ్డాయి. మదుపరులు అమ్మకాలకే పెద్దపీట వేశారు. అయినప్పటికీ అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారంలోనూ సూచీలు పుంజుకున్నాయి.ఈ క్రమంలోనే బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 721.53 పాయింట్లు పెరిగి 82,626.23 వద్ద ముగిసింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ సైతం 213.05 పాయింట్లు కోలుకుని 25,327.05 దగ్గర నిలిచింది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వీసాల నిర్ణయంతో ఈ వారం మార్కెట్లపై సెల్లింగ్ ప్రెషర్ ఉండవచ్చన్న అంచనాలైతే వినిపిస్తున్నాయి. ఇక ఎప్పట్లాగే గ్లోబల్ స్టాక్ మార్కెట్ల తీరుతెన్నులు, విదేశీ మదుపరుల పెట్టుబడులు, ముడి చమురు ధరలు, అంతర్జాతీయ పరిణామాలు ముఖ్యమే. కాగా, అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 25,000 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 24,800 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 25,600-25,800 స్థాయికి వెళ్లవచ్చని కూడా ఎఫ్ఎంసీజీ, క్యాపిటల్ గూడ్స్, ఆటో రంగ షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించవచ్చు. గమనిక: స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.

# ఓ మదుపరి మేలుకో.. పరిస్థితులకు తగ్గట్టు మారకపోతే ఉనికే ప్రశ్నార్థకం




మన దేశంలో మధ్యతరగతి ప్రజానీకమే ఎక్కువ. ప్రతీ విషయంలో సర్దుకుపోయే వైఖరి.. అరకొర సదుపాయాలతో సహజీవనం కోరికల్ని చంపుకుంటూ ఆశల పల్లకిలో విహరించే మనస్తత్వం.. ఇవీ ఓ భారతీయ సగటు మధ్యతరగతి మనిషి గురించి చెప్పాలంటే గుర్తుకొచ్చే మాటలు. అయితే మారుతున్న పరిస్థితులకు తగ్గట్టు మనమూ మారకపోతే మన ఉనికే ప్రశ్నార్థకమయ్యే ప్రమాదమున్నది. అందుకే మిడిల్ క్లాస్ ఇన్వెస్టర్లు మేల్కోవాల్సిన సమయం ఆసన్నమైం దని అంటున్నారు ఆర్థిక నిపుణులు. సేఫ్ గేమ్ వద్దు. మధ్యతరగతి మదుపరులు ఎప్పుడూ సేఫ్ గేమ్‌కే మొగ్గుచూపుతారు. అయితే దీనివల్ల రాబడులకున్న మార్గాలు పరిమితమవుతాయని ఎక్స్‌పర్ట్స్ హెచ్చరిస్తున్నారు. రక్షణాత్మక పెట్టుబడులు, వృద్ధిలేని ఆస్తులతో ఒరిగేదేమీ లేదని హెడ్జ్ ఫండ్ మేనేజర్, ఫిన్‌ఫ్లుయెన్సర్ అక్షత్ శ్రీవాత్సవ మాట. ఈ రకమైన ధోరణితో సంపద నెమ్మదిగా, మనకు తెలియకుండానే కరిగిపోతుందని చెప్తున్నారు. నిజానికి చాలామంది తమ ఆదాయం పెరగగానే సురక్షిత పెట్టుబడి సాధనాలను ఎంచుకుని బ్యాడ్ ఇన్వెస్టింగ్‌కు బీజం వేస్తున్నారన్నది శ్రీవాత్సవ అభిప్రాయం. ఈక్విటీల్లోకి రావాలిస్టాక్ మార్కెట్ పెట్టుబడులు తీవ్ర ఆటుపోట్లకు లోబడి ఉన్నప్పటికీ.. దీర్ఘకాలంలో మెరుగైన రాబడులనే అందిస్తాయని మెజారిటీ మార్కెట్ విశ్లేషకులు చెప్తున్నారు. కాబట్టి ఇన్వెస్టర్లు తమ పెట్టుబడుల్లో అత్యధిక భాగం పీఎఫ్‌లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఒకటికి మించి ఇండ్ల కొనుగోళ్ల ఇతరత్రా సంప్రదాయ మదుపు మార్గాలకే కేటాయించవద్దని సూచిస్తున్నారు. మార్కెట్‌లో ఇప్పుడున్న పరిస్థితులనుబట్టి 80 శాతందాకా స్మార్ట్, రిస్క్ ఆధారిత పెట్టుబడులకు ధైర్యం చేయవచ్చని అంటున్నారు. అయితే అందుకు తగ్గట్టుగా కట్టుదిట్టమైన ప్రణాళికలు కావాలి. ఉదాహరణకు సంపన్నులు ట్యాక్స్‌లను ఏ మార్చుకుంటున్నారో పరిశీలించవచ్చు. ఆయా పెట్టుబడులతో పన్ను చెల్లింపులను బాగా తగ్గించేసుకుంటారు. కానీ మధ్యతరగతి వర్గాలు పొదుపును, పెట్టుబడిని విస్మరించి గుడ్డిగా ప్రణాళికలుంటే ట్యాక్స్‌లనూ ఇన్వెస్ట్‌మెంట్స్ వైపునకు మళ్లించుకోవచ్చన్నది నిపుణుల సలహా. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తే విజ యం ఖాయమే. ఇందుకు వెల్త్ మేనేజ్‌మెంట్, ట్రేడ్ ఎక్స్‌పర్ట్స్‌ను సంప్రదించడం తెలివైన పని. అనుభవం లేకుండా ముందుకెళ్తే నష్టాలు ఎదురుకావచ్చు మరి.గుర్తుంచుకోండి.. పిల్లల చదువు, పెండ్లిళ్లు, జీవిత-ఆరోగ్య బీమా, ఆరోగ్య సమస్యలు, రిటైర్మెంట్ అనంతర జీవితం అన్నింటినీ దృష్టిలో పెట్టుకొని చక్కని రోడ్‌మ్యాప్‌ను చిన్న వయసులోనే వేసుకుంటే సత్ఫలితాలుంటాయి. ఉద్యోగ జీవితం ప్రారంభమైన దగ్గర్నుంచే పెట్టుబడులకు పెద్దపీట వేయాలి. ఎంత తక్కువ వయసులో బీమాను తీసుకుంటే అంత ఎక్కువ లాభం ఉంటుంది.

## అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పిన పతంజలి ఫుడ్స్




పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ తన ఉత్పత్తుల ధరలను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం ఇటీవల కొన్ని వస్తువులపై ని తగ్గించిందని, ఇప్పుడు వినియోగదారులు పూర్తి ప్రయోజనాన్ని పొందుతారని కంపెనీ పేర్కొంది. కొత్త ధరలు సెప్టెంబర్ 22 నుండి అమల్లోకి వస్తాయి. ఆహారం, పానీయాల నుండి మందులు, సబ్బులు, నూనెలు, సౌందర్య ఉత్పత్తుల వరకు ప్రతిదీ ఇందులో ఉన్నాయి. దీంతో పతంజలి ఉత్పత్తులు ఇప్పుడు మరింత చౌకగా మారనున్నాయి.ఆహార పదార్థాలు అందుబాటు ధరల్లోకి.మీరు పతంజలి సోయా ఉత్పత్తులను ఉపయోగిస్తే, ఇప్పుడు మీకు అవి తక్కువ ధరకే దొరుకుతాయి. న్యూట్రెలా, సోయుమ్ బ్రాండ్ల 1 కిలో ప్యాక్‌ల ధర 10 నుండి 20 రూపాయలు తగ్గింది. బిస్కెట్లు కూడా చౌకగా మారాయి. మిల్క్ బిస్కెట్లు, మేరీ బిస్కెట్లు, కొబ్బరి కుకీలు, చాక్లెట్ క్రీమ్ బిస్కెట్లు అన్నీ 50 పైసలు తగ్గి 3 రూపాయలకు చేరుకున్నాయి. పిల్లలు ఇష్టపడే ట్విస్టీ టేస్టీ నూడుల్స్, అట్టా నూడుల్స్ ధరలు కూడా తగ్గాయి. ఇప్పుడు ఇవి కూడా 1 రూపాయి వరకు తక్కువ ధరకు లభిస్తాయి.పతంజలి దంత్ కాంతి టూత్‌పేస్ట్ ఇప్పుడు 14 రూపాయలు తక్కువకు లభించనుంది. గతంలో 120 రూపాయలుగా ఉన్న దీని ధర ఇప్పుడు 106 రూపాయలకు తగ్గించారు. అడ్వాన్స్‌డ్, ఓరల్ జెల్ వంటి ఇతర దంత్ కాంతి రకాలు కూడా తక్కువ ధరకే అందుబాటులో ఉన్నాయి. కేశ్ కాంతి షాంపూ, ఆమ్లా హెయిర్ ఆయిల్ కూడా తగ్గించబడ్డాయి. షాంపూ ధర 11 నుండి 14 రూపాయలు తగ్గింది, నూనె దాదాపు 6 రూపాయలు తగ్గింది.ఆయుర్వేద ఉత్పత్తులపై..పతంజలి ఆయుర్వేద, ఆరోగ్య ఉత్పత్తులైన ఆమ్లా జ్యూస్, గిలోయ్ జ్యూస్, కాకరకాయ-జామున్ జ్యూస్, బాదం పాక్ ధరలను కూడా తగ్గించారు. 1 కిలోల చ్యవన్‌ప్రాష్ ప్యాక్ ఇప్పుడు రూ.337లకే అందుబాటులో ఉంటుంది. నెయ్యి ధర కూడా గణనీయంగా తగ్గించారు. గతంలో రూ.780 ఖరీదు చేసే 900 మి.లీ ఆవు నెయ్యి ప్యాక్ 450 మి.లీ ప్యాక్ కూడా సుమారు రూ.27లకు లభించనుంది. పతంజలి వేప, కలబంద సబ్బుల ధరలు కూడా 1 నుంచి 3 రూపాయల వరకు తగ్గించారు. గతంలో 25 రూపాయలు ఖరీదు చేసే సబ్బులు ఇప్పుడు 22 రూపాయలకు అందుబాటులో ఉన్నాయి. చిన్న ప్యాక్‌లు కూడా ఇప్పుడు కేవలం 9 రూపాయలకే అందుబాటులో ఉన్నాయి.సరైన ధరకు మంచి ఉత్పత్తులు..ప్రభుత్వం పన్నులను తగ్గించడంతో వాటి పూర్తి ప్రయోజనాన్ని తమ కస్టమర్లు పొందేలా చూసుకోవడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు పతంజలి ఫుడ్స్ తెలిపింది. సరసమైన, స్వచ్ఛమైన ఉత్పత్తులను అందిస్తామనే తన వాగ్దానాన్ని కొనసాగిస్తామని కంపెనీ హామీ ఇచ్చింది.


## 'ఓజీ' ఈవెంట్‌లో కత్తితో సందడి చేసిన పవన్ కళ్యాణ్

### కాస్త అయి ఉంటే సెక్యూరిటీకి తగిలేదిగా



హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ నటించిన మోస్ట్ అవైటెడ్ ఫిల్మ్ 'ఓజీ' ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. వర్షం కురిసినా అభిమానుల తాకిడి ఏమాత్రం తగ్గలేదు. వేలాది మందితో స్టేడియాం కిక్కిరిసిపోయింది. పవన్ కల్యాణ్ స్టేజీపైకి కత్తిని చేతిలో పట్టుకుని మెగా స్టైల్లో వేదికపైకి ఎంట్రీ ఇవ్వడం అభిమానులకి మాంచి కిక్ ఇచ్చింది. ఫ్యాన్స్ పవన్ ఎంట్రీపై పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు. పవనన్నా ఎలివేషన్ ఓ రేంజ్‌లో ఉందని కామెంట్ చేస్తున్నారు.. ఈ ఎంట్రీకి సంబంధించిన వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే ఓ వీడియోలో పవన్ కత్తిని తిప్పినప్పుడు వెనక ఉన్న సెక్యూరిటీ పర్సన్‌కి ఇంచెలో మిస్ అయింది.అది తగిలి ఉంటే కనుక పెద్ద ప్రమాదం జరిగి ఉండేదని, కత్తులు పట్టుకొని రావడం ఏంటని ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నారు. మరోవైపు పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్, జనసైనికులు మాత్రం చాలా రోజుల తర్వాత పవన్ కళ్యాణ్‌ని మళ్లీ సినిమాటిక్ లుక్‌లో చూశామని, అదిరిపోయిందంతే అని కామెంట్ చేస్తున్నారు. ఇక ఈ వేడుకలో పవన్ కళ్యాణ్ చేసిన కామెంట్స్ నెట్టింట హాల్‌చల్ చేస్తున్నాయి. సుజీత్ నాకు పెద్ద అభిమాని. కథను ముక్కలు ముక్కలుగా చెప్పినా, డైరెక్షన్‌లో మాత్రం అదరగొట్టాడు. థమన్ ఈ సినిమాకు ఇంకో హీరో లాంటివాడు. ఈ సినిమాలో నేను బాగా ఇన్వాల్వ్ అయ్యాను డిప్యూటీ సీఎం అన్న విషయమే మర్చిపోయాను," అని మాట్లాడి అభిమానులను ఆకట్టుకున్నారు పవన్ కళ్యాణ్"ఖుషి సినిమా తరువాత నా ఫ్యాన్స్ ఎంతో ఆతృతగా ఒక సినిమా కోసం ఎదురుచూస్తున్నారని తెలిసింది. ఇప్పుడు అదే సినిమా ' అని చెప్పారు. ఇక సుజిత్ టీమ్ చాలా బాగుంది. ఇలాంటి టీమ్ నా మొదట్నుంచి ఉంటే నేను రాజకీయాల్లోకి వచ్చేవాడినే కాదు," అంటూ పవన్ స్పెషల్‌గా సుజీత్ టీమ్‌ను పొగడ్తలతో ముంచెత్తారు. పవన్ కల్యాణ్ గత కొన్ని సినిమాల్లో కనిపించిన పవర్‌ఫుల్ మ్యానరిజమ్స్ %ూ+% గ్లింప్స్‌లలో కనిపించడంతో, ఫ్యాన్స్ ఈ సినిమాపై భారీగా ఆశలు పెట్టుకున్నారు. డైరెక్టర్ సుజీత్ తన స్టైల్‌కి తగ్గట్లు విజువల్స్ ప్లాన్ చేయడం, థమన్ సంగీతం మాస్ ఆడియెన్స్‌ను రీచ్ కావడం౨ స్పెషల్ హైప్ తీసుకువచ్చాయి.

## మెగాస్టార్ చిరంజీవి 47 ఏళ్ల సినీ ప్రస్థానం



మెగాస్టార్ చిరంజీవి పేరు తెలుగు సినీ ఇండస్ట్రీలో చిరస్మరణీయంగా మారింది. ఆయన తన సినీ ప్రయాణాన్ని 1978లో ప్రారంభించి, 47 ఏళ్లుగా ప్రేక్షక హృదయాల్లో నిలిచిపోయారు. తన తొలి చిత్రం "ప్రాణం ఖరీదు" విడుదలై నేటికి సరిగ్గా 47 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా చిరంజీవి ఒక భావోద్వేగ ట్వీట్ చేశారు. "22 సెప్టెంబర్ 1978 కొణిదెల శివ శంకర వరప్రసాద్ అనే నేను 'చిరంజీవిగా' తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యాను. అప్పటి నుంచి నన్ను అన్నయ్యగా, కొడుకుగా, కుటుంబ సభ్యుడిగా ఆదరించిన మీ అందరికీ నేను ఎప్పటికీ కృతజ్ఞుడిని. ఈ ప్రేమే నన్ను 155 సినిమాలపాటు నడిపించింది. మీ ప్రేమానురాగం ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నా." అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా చిరంజీవి సినీ ప్రస్థానాన్ని సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు ఘనంగా గుర్తు చేసుకుంటున్నారు. చిరంజీవి ఎలాంటి సపోర్ట్ లేకుండా పరిశ్రమలోకి ప్రవేశించి, స్టార్ హీరోగా, మెగాస్టార్‌గా, తర్వాత ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారు. 70 ఏళ్ల వయసులోనూ యువ హీరోలకు సమానంగా పోటీ ఇస్తూ వరుస సినిమాలు చేస్తున్నారు.ఈ 47 ఏళ్లలో చిరంజీవి ఎన్నో అవార్డులు, గౌరవాలు, అభిమానాన్ని సంపాదించారు. కానీ ఆ ప్రతిష్ఠలు తనకే కాదు, ప్రేక్షకుల ప్రేమకు ఫలంగా భావిస్తూ "అవి మీ అందరివే" అని చెప్పిన మెగాస్టార్ వినమ్రత అందరిని హత్తుకుంది.ఇక ఈ విశిష్ట ఘట్టాన్ని పురస్కరించుకుని అనే హ్యాష్‌ట్యాగ్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. అభిమానులు చిరంజీవి సినీ కెరీర్‌లోని గుర్తుండిపోయే సన్నివేశాలను, పాటలను, డైలాగ్‌లను షేర్ చేస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. చిరంజీవి కెరీర్ ఇప్పటికీ నిలకడగా కొనసాగుతోంది. ఆయన సినీ ప్రయాణం సినీ ప్రేమికులకు ఒక గర్వకారణం. అభిమానులు కోరేది ఒక్కటే మెగాస్టార్ చిరంజీవి ఎప్పటికీ అదే ఉత్సాహంతో, అదే ఎనర్జీతో అందరినీ అలరిస్తూ కొనసాగాలి అని. ప్రస్తుతం చిరంజీవి మన శంకర్ వరప్రసాద్ గారు అనే సినిమాతో బిజీగా ఉన్నారు. ఈ సినిమాని వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేయబోతున్నారు. మరోవైపు విశ్వంభర చిత్రంతో పలకరించనున్నారు.

## బికినీలో తళుక్కుమన్న సాయి పల్లవి



సాధారణంగా హీరోయిన్స్ బికినీ వేయడం అనేది కామన్. ఈ రోజుల్లో చాలా మంది హీరోయిన్స్ విదేశాలకి వెళ్లినప్పుడు, బీచ్ ప్రాంతాలలో ఎంజాయ్ చేయడానికి వెళ్లినప్పుడు బికినీ వేసి సందడి చేస్తుండడం మనం చూస్తూనే ఉన్నాం. అయితే వెండితెరపై పద్ధతిగా కనిపించే భామలు ఒక్కసారి బికినీలో కనిపిస్తే ప్రేక్షకులతో పాటు వారి అభిమానులు షాక్ అవ్వడం గ్యారెంటీ. తాజాగా మలయాళ ముద్దుగుమ్మ సాయి పల్లవి బికినీలో కనిపించి పెద్ద షాక్ ఇచ్చింది. సాయి పల్లవి సినిమాల్లో ఎప్పుడూ సింపుల్‌గా, గ్లామర్‌కి దూరంగా కనిపించే హీరోయిన్‌గా పేరు సంపాదించారు. మంచి నటన, సున్నితమైన పాత్రలతో ప్రేక్షకులను మెప్పించిన ఆమెను అభిమానులు 'నేచురల్ బ్యూటీ'గా అభిమానిస్తారు.లాంటి సాయి పల్లవి తాజాగా బికినీలో కనిపించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోలు ఆమె తన చెల్లెలు పూజా కన్నన్‌తో కలిసి విదేశాల్లో వెకేషన్ ఎంజాయ్ చేస్తున్నప్పుడు తీసినవని తెలుస్తోంది. బీచ్‌లో జలక్రీడల్లో పాల్గొన్న సాయిపల్లవి బికినీలో కనిపించడం నెటిజన్లను ఆశ్చర్యానికి గురిచేసింది. ఎప్పుడూ సంప్రదాయ లుక్‌లో కనిపించే సాయిపల్లవి ఇలా బోల్డ్‌గా కనిపించడం కొంతమందిని షాక్‌కు గురిచేసింది. "సాయి పల్లవి బికినీలోనా? నమ్మలేక పోతున్నాం!", "ఇదేంటి.. ఇంతవరకు పద్ధతిగా కనిపించిన పల్లవి ఇలా మారిపోతుందని ఊహించలేదు" అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. అయితే మరోవైపు కొంతమంది మాత్రం సాయి పల్లవికి మద్దతుగా నిలుస్తున్నారు.ఇది ఆమె వ్యక్తిగత జీవితం. వెకేషన్‌లో తనకు నచ్చినట్లు డ్రెస్ వేసుకోవడం తప్పేమీ కాదు అంటూ సపోర్ట్ చేస్తున్నారు. సాయి పల్లవి బాలీవుడ్‌లో భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న 'రామాయణ' సినిమాలో సీత పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాలో రాముడిగా రణ్‌బీర్ కపూర్ నటిస్తున్నారు. ఈ చిత్రం దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కుతోంది. అయితే తాజాగా ఈ అమ్మడి బికినీ ఫోటోలు వైరల్ కావడం ద్వారా సాయి పల్లవి పర్సనల్ లైఫ్ విషయంలో పెద్ద చర్చ మొదలైంది. ఆమె ఎప్పుడూ పాత్రలకే ప్రాముఖ్యత ఇచ్చిన మంచి నటి. కానీ వెకేషన్‌లో బికినీ వేసుకోవడాన్ని బూతద్దంలో చూడటం అవసరమా? అని కొందరు ప్రశ్నిస్తున్నారు.

## ఎడారిలో మౌనిరాయ్

### అందాల సెగలు



అందాల ముద్దుగుమ్మ మౌనిరాయ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈ అమ్మడు తన అంద చందాలతో ఎంతో మంది మదిని దోచుకుంది. తాజాగా ఈ బ్యూటీ స్కై బ్లూ కలర్ డ్రెస్‌లో ఎడారిలోతన హాట్ అంట్ క్యూట్ లుక్స్‌తో ఉన్న ఫొటోస్ షేర్ చేసింది. ఆ ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.నాగినీ సీరియల్‌తో మంచి ఫేమ్ తెచ్చుకున్న ముద్దుమ్మ మౌనీ రాయ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అంతలా తన అందం, అభినయంతో అందరినీ కట్టిపడేసింది ఈ చిన్నది. దీంతో ఈ బ్యూటీ విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగింది.నాగినీ సీరియల్‌తో మంచి ఫేమ్ తెచ్చుకున్న ముద్దుమ్మ మౌనీ రాయ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు అందానికి ఎవ్వరైనా ఫిదా అవ్వాల్సిందే. అంతలా తన అందం, అభినయంతో అందరినీ కట్టిపడేసింది ఈ చిన్నది. దీంతో ఈ బ్యూటీ విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగింది.బుల్లితెపై తెచ్చుకున్న క్రేజ్‌తో వెండితెరపైకి అడుగు పెట్టి అక్కడ కూడా తన నటనతో సత్తా చాటింది. మౌనీ రాయ్ బ్రహ్మాస్త్రం మూవీలో కీలక పాత్రలో నటించడమే కాకుండా కేజీఎఫ్‌లో స్పెషల్ సాంగ్ చేసి అలరించిన విషయం తెలిసిందే.బుల్లితెపై తెచ్చుకున్న క్రేజ్‌తో వెండితెరపైకి అడుగు పెట్టి అక్కడ కూడా తన నటనతో సత్తా చాటింది. మౌనీ రాయ్ బ్రహ్మాస్త్రం మూవీలో కీలక పాత్రలో నటించడమే కాకుండా కేజీఎఫ్‌లో స్పెషల్ సాంగ్ చేసి అలరించిన విషయం తెలిసిందే.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా ఏడారిలో ఎంజాయ్ చేస్తున్న ఫొటోస్ షేర్ చేసింది. ఈ బ్యూటీ దుబాయ్ వ్యాపార వేత్తను ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే.ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది తాజాగా ఏడారిలో ఎంజాయ్ చేస్తున్న ఫొటోస్ షేర్ చేసింది. ఈ బ్యూటీ దుబాయ్ వ్యాపార వేత్తను ప్రేమించి పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే.అయితే ఈ మధ్య ఈ అమ్మడు తన భర్తతో మనస్పర్థలు వచ్చాయంటూ అనేక వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో ఈ చిన్నది దుబాయ్ లో కనిపించడం అందిరికి షాకింగ్ న్యూస్ అనే చెప్పాలి.అయితే ఈ మధ్య ఈ అమ్మడు తన భర్తతో మనస్పర్థలు వచ్చాయంటూ అనేక వార్తలు వచ్చాయి. ఈ క్రమంలో ఈ చిన్నది దుబాయ్ లో కనిపించడం అందిరికి షాకింగ్ న్యూస్ అనే చెప్పాలి.తాజాగా మౌనీరాయ్ షేర్ చేసిన ఫొటోల్లో, ఈ బ్యూటీ బ్లూకలర్ డ్రెస్‌లో అదరిపోయే లుక్‌లో దర్శనం ఇచ్చింది. ఈ ఫొటోస్ షేర్ చేస్తూ..లోకేషన్ టూ డే అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట వైరల్ అవుతున్నాయితాజాగా మౌనీరాయ్ షేర్ చేసిన ఫొటోల్లో, ఈ బ్యూటీ బ్లూకలర్ డ్రెస్‌లో అదరిపోయే లుక్‌లో దర్శనం ఇచ్చింది. ఈ ఫొటోస్ షేర్ చేస్తూ..లోకేషన్ టూ డే అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట వైరల్ అవుతున్నాయి

## ఒక్కో సినిమాకు రూ.25 కోట్లు




మలయాళీ సూపర్ స్టార్ మోహన్ లాల్ ఇప్పుడు ఫుల్ జోష్ మీదున్నారు. బ్యాక్ టూ బ్యాక్ హిట్స్ అందుకుంటూ కుర్ర హీరోలకు గట్టిపోటినిస్తున్నారు. తాజాగా ఆయనకు కేంద్ర ప్రభుత్వం దాదా సాహెబ్ ఫాల్కే అవార్డును ప్రకటించింది. సెప్టెంబర్ 23న న్యూఢిల్లీలో జరిగే 71వ జాతీయ చలనచిత్ర అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో ఈ అవార్డును ప్రదానం చేయను న్నట్లు సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సెప్టెంబర్ 20న ప్రకటించింది. భారతీయ సినిమాకు మోహన్ లాల్ చేసిన అసమాన కృషికి, అలాగే దశాబ్దాలుగా సినిమా ప్రపంచంలో ఆయన చేసిన సేవలకుగానూ ఈ అవార్డు ప్రకటించారు. దీంతో ఆయనకు సినీ, రాజకీయ ప్రముఖులు అభినందనలు తెలుపుతున్నారు.యూత్?కు తెగ నచ్చేస్తో న్న బిగ్?బాస్ కంటెస్టెంట్. .తాజాగా మోహన్ లాల్ పర్సనల్ లైఫ్ గురించి తెలుసుకోవడానికి జనాలు తెగ ఆసక్తి చూపిస్తున్నారు. ప్రస్తుతం మోహన్ లాల్ ఒక్కో సినిమాకు రూ.25 కోట్లు పారితోషికం తీసుకుంటున్నారు. అలాగే నివేదికల ప్రకారం ఆయన ఆస్తులు రూ.427.5 కోట్ల వరకు ఉంటుంది. అలాగే ఆయన రెస్టారెంట్ బిజినెస్ లో రాణిస్తున్నారు. చెన్నై, కొచ్చిలోని ఓ ఆసుపత్రి, సినిమా థియేటర్ వంటి అనేక వాటిలో పెట్టుబడులు పెట్టారు. కొచ్చిలో 9,000 చదరపు అడుగుల విలాసవంతమైన డ్యూప్లెక్స్ అపార్ట్‌మెంట్ కలిగి ఉన్నారు. మోహన్ లాల్ వద్ద రాయిన్ ఫాంటమ్, మెర్సిడెస్ బెంజ్ , పోర్ష్ కయెన్, వంటి లగ్జరీ కార్లు ఉన్నాయి.1960 మే 21న జన్మించిన మోహన్ లాల్ 1978లో 'తిరనోత్తం' చిత్రంతో తన కెరీర్‌ను ప్రారంభించారు. 360కి పైగా చిత్రాలతో, ఆయన 'కిరీడం', 'భారతం', 'వానప్రస్థం', 'పులిమురుగన్', 'దృశ్యం' సిరీస్ వంటి క్లాసిక్‌లను అందించారు. ఆయన ఐదు జాతీయ ప్రదానం చేయను న్నట్లు సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ సెప్టెంబర్ 20న ప్రకటించింది. భారతీయ సినిమాకు మోహన్ లాల్ చేసిన అసమాన కృషికి, అలాగే దశాబ్దాలుగా సినిమా ప్రపంచంలో ఆయన ప్రకటించారు.ప్రదానం చేయను న్నట్లు ల సెప్టెంబర్ 20న ప్రకటించింది. భారతీయ సినిమాకు మోహన్ లాల్ చేసిన అసమాన కృషికి, అలాగే దశాబ్దాలుగా సినిమా ప్రపంచంలో ఆయన ప్రకటించారు.చలనచిత్ర అవార్డులు, పద్మశ్రీ, పద్మభూషణ్‌లను అందుకు న్నారు.మలయాళ అగ్ర కథానాయకుడు మోహన్‌లాల్‌ను కేంద్ర ప్రభుత్వం దాదాసాహేబ్ ఫాల్కే అవార్డు కు ఎంపిక చేయడం పట్ల చిత్రపరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో టాలీవుడ్ నుంచి ప్రథమంగా మెగాస్టార్ చిరంజీవి మోహన్‌లాల్‌ను సోషల్ మీడియా ద్వారా అభినందించారు.'డియర్ లాలెట్టన్. ప్రతిష్ఠాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు లభించినందుకు హృదయపూర్వక అభినం దనలు. మీ అద్భుతమైన ప్రయాణం, ఐకానిక్ పెర్ఫార్మెన్స్, భారతీయ సినిమాను సుసంపన్నం చేశాయి. నిజంగా ఇది మీ ప్రతిభకు తగిన గుర్తింపు' అని చిరంజీవి పేర్కొన్నారు.ఆపై జూనియర్ ఎన్టీఆర్ సైతం స్పందిస్తూ.. లెజెండరీ నటుడు మోహన్లాల్ గారికి ప్రతిష్టా త్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు లభించిన సందర్భంగా హృదయపూర్వక అభినందనలు. భారతీయ సినీ ప్రపంచానికి నిజమైన ఐకాన్ అయిన ఆయన ఈ గౌరవానికి పూర్తి స్థాయిలో అర్హులు అంటూ శుభాకాంక్షలు తెలిపారు.

## మనీశ్ ఎలిమినేషన్‌కు కారణాలివే




బిగ్‌బాస్ తెలుగు సీజన్ 9 రసవత్తరంగా సాగుతోంది. సెప్టెంబర్ 07న ప్రారంభమైన ఈ రియాలిటీ షో అప్పుడే రెండు వారాలు పూర్తి చేసుకుంది. అప్పుడే ఇద్దర కంటెస్టెంట్స్ ఎలిమినేట్ అయ్యి బయటకు వెళ్లిపోయారు. మొదటి వారంలో శ్రేష్టి వర్మ ఎలిమినేట్ కాగా, రెండో వారంలో కామనర్ మర్యాద మనీశ్ హౌస్ నుంచి బయటకు వచ్చాడు. సామాన్యుడిగా హౌస్‌లోకి అడుగుపెట్టిన మనీష్ మొదటి వారంలో బాగానే ఆడాడు. అయితే హౌజ్‌లో ప్రతి దానిపై ఓవర్‌గా థింక్ చేయడం మనీశ్ కు మైనస్ అయ్యింది. చిన్న విషయమైన వంద కోణాల్లో చూడటం మనీశ్ కు బాగా నెగెటివ్ స్టెంట్ గా ఉన్న భరణితో మనీశ్ వ్యవహరించిన తీరు ఆడియెన్స్ కు ఏ మాత్రం నచ్చలేదు. పైగా నామినేషన్స్ లో పని గట్టుకుని మరీ టెనెంట్స్ ను నామినేట్ చేశాడు. ఈ కారణాలే మనీష్ మర్యాద ఎలిమినేషన్‌కు దారి తీసిందని పలువురు రివ్యూవర్స్ భావిస్తున్నారు . రెండో వారం నామినేషన్స్‌లో మర్యాద మనీష్‌తో పాటు, సుమన్‌శెట్టి, ప్రియ, డిమోన్ పవన్, హరిత హరీశ్, ఫ్లోరా షైనీ, భరణిలు ఉన్నారు. చివరికి ఫ్లోరా, మనీష్‌ల మధ్య గట్టి పోటీ నెలకొంది. చివరకు ప్రేక్షకులను నుంచి అత్యధిక ఓట్లు పొందిన ఫ్లోరా సేఫ్ అయింది. మనీశ్ బయటకు వచ్చేశాడు.బిగ్ బాస్ సీజన్ ప్రారంభంలో తాను స్టార్టప్ ఫౌండర్ అని చెప్పాడు మర్యాద మనీశ్. అంటే తనకు భారీగానే జీతం వస్తుందన్నమాట. మరి లక్షల సంపాదన ఉన్న మనీష్ మర్యాద బిగ్ బాస్ తెలుగు 9 సీజన్ ద్వారా ఎంత సంపాదిం చాడనేది ఆసక్తికరంగా మారింది. అగ్ని పరీక్ష కాంటెస్ట్ ను విజయవంతంగా అధిగమించి బిగ్ బాస్ కు వచ్చిన మనీశ్ వారానికి రూ. 60 నుంచి 70 వేల వరకు రెమ్యునరేషన్ అందుకున్నట్లు సమాచారం. అంటే, ఈ లెక్కన రెండు వారాలు ఉన్న మనీష్ మర్యాద బిగ్ బాస్ 9 తెలుగు ద్వారా రూ. లక్షా 40 నుంచి లక్షా 50 వేల వరకు సంపాదించడని తెలుస్తోంది. కాగా గతం లో ఎన్టీఆర్ హోస్ట్ గా వ్యవహరించిన 'ఎవరు మీలో కోటీశ్వరుడు' షో లో కూడా ఒక కంటెస్టెంట్ గా పాల్గొన్నాడు మనీశ్. ఇప్పుడు బిగ్ బాస్ షోలోనూ సందడి చేసి బయటకు వచ్చాడు.

## గౌరవం కోసం పోరాటం



తమిళ అగ్ర నటుడు ధనుష్ స్వీయ దర్శకత్వంలో హీరోగా నటించిన విభిన్న కథాచిత్రం 'ఇడ్లీ కడై'. ఈ సినిమా 'ఇడ్లీ కొట్టు' పేరుతో అక్టోబర్ 1న తెలుగులో విడుదల కానుంది. నిత్యామీనన్ కథానాయిక. డాన్ పిక్చర్స్, వండర్‌బార్ ఫిల్మ్స్ పతాకాలపై ఆకాశ్ భాస్కరన్ ఈ చిత్రాన్ని అందిస్తున్నారు. ప్రమోషన్‌లో భాగంగా ఈ సినిమా ట్రైలర్‌ని మేకర్స్ విడుదల చేశారు.'గ్రైండర్ ఆసక్తికరంగా ట్రైలర్ సాగింది. సంప్రదాయ ఇడ్లీకొట్టు నేపథ్యంలో ఈ కథ నడుస్తుందని ట్రైలర్ చెబుతున్నది. బడా వ్యాపారస్థుల కారణంగా తన ఇడ్లీకొట్టు మనుగడకే ముప్పు వాటిల్లినప్పుడు ఆ సవాళ్లను హీరో ఎలా ఎదుర్కొన్నాడు? తన గౌరవాన్ని నిలబెట్టుకునేందుకు హీరో చేసే పోరాటమేంటి? అనే ప్రశ్నలకు సమాధానమే ఈ సినిమా కథ అని తెలుస్తున్నది.ట్రైలర్‌లో ధనుష్, రాజ్‌కిరణ్ తండ్రీకొడుకులుగా కనిపించారు. అరుళ్‌విజయ్ ప్రతినాయకుడిగా అలరించారు. నిత్యామీనన్ పాత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ధనుష్, నిత్యాల కెమిస్ట్రీ కూడా బావుంది.కీలక పాత్రలు పోషించిన ఈ చిత్రానికి కెమెరా: కిరణ్ కౌశిక్, సంగీతం: జి.వి.ప్రకాశ్‌కుమార్.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,

Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com